
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
శనివారం 5 ఆగస్టు 2017 | 16



శ్రావణలక్ష్మి వైభవం





విశాఖలోని శ్రీకనకమహాలక్ష్మి ఆలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని బంగారు కిరీటం, కవచంతోపాటు వివిధ ఆభరణాలతో అలంకరించారు. అలాగే వన్‌టౌన్‌లోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారిని బంగారు చీర, బంగారు ఆభరణాలతో అలంకరించారు. సామూహిక వ్రతాలు చేశారు.

- వన్‌టౌన్ (విశాఖపట్నం)


స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-2లో పేలుడు



- ఉద్యోగికి గాయాలు
- ఆందోళన చేపట్టిన కార్మికులు

6

9న సీఎం రాక?



అరకులోయలో ఆదివాసీ దినోత్సవానికి హాజరు

14

సిట్ కొరడా



స్వాధీనం చేసుకున్న భూమి


హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

- మధురవాడలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమి స్వాధీనానికి ఆదేశం
- కబ్జాదారుల చెరలో రూ.30 కోట్ల భూమి
- దర్జాగా లీజుకు ఇచ్చుకున్న వైనం
- క్షేత్రస్థాయి దర్యాప్తుతో అధికారుల నిర్ధారణ
- బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు
- స్థానికుల హర్షం

విశాఖపట్నం, ఆగస్టు 4 :

రికార్డుల ట్యాంపరింగ్‌పై దర్యాప్తులోనే కాదు..కబ్జాదారుల్లో చేతుల్లో చిక్కుకున్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విషయంలో కూడా సిట్ దూసుకుపోతోంది. తనకు అందిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపి మధురవాడలో సుమారు రూ.30 కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమైందని గుర్తించింది. తక్షణం స్వాధీనం చేసుకోవాల్సిందిగా

... మిగతా 14వ పేజీలో



ఫైల్ ఫొటో

పోతిన వెంకట్రావుపై రౌడీషీట్

2011లో ప్రారంభించిన పోలీసులు

14

ఎన్ఓసీలపై శోధన

- ప్రభుత్వ సిఫారసులపై ప్రత్యేక విచారణ
- కేబినెట్ నిర్ణయమా? వ్యక్తిగతమా?
- అక్రమాలు వెలుగుచూసే అవకాశం వుందంటున్న అధికారులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నంలో ప్రభుత్వ భూముల రికార్డుల ట్యాంపరింగ్‌పై ఏర్పాటైన 'ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)' మాజీ సైనికులు, రాజకీయ నాయకులకు ఇచ్చిన భూములపై లోతుగా విచారణ చేస్తోంది. ఇప్పటివరకు ప్రభుత్వం భూములు అమ్ముకోవడానికి 69 మందికి 'నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు' (ఎన్ఓసీలు) జారీచేసిన సంగతి తెలిసిందే. వీటిలో కొన్నింటికి జిల్లా కలెక్టర్ ఇవ్వగా, మరికొన్నింటికి

... మిగతా 14వ పేజీలో



వినీత్ బ్రిజ్‌లాల్, సిట్ అధికారి

విశాఖ టూ నేపాల్



- 90 కంటెయినర్లతో బయలుదేరివెళ్లిన రైలు ... మెయిన్ 9లో
- రెండో గేట్‌వేగా గుర్తింపు
- భారీగా పెరగనున్న కార్గో

పండిట్ల బదిలీలు రద్దు

- పీఈటీలవి కూడా...
- పదోన్నతుల తరువాతే మరోసారి కౌన్సెలింగ్

3

కుదరదండి.. అలా చేయలేం



- నగరాభివృద్ధి సంస్థ వాణిజ్య సముదాయాల్లో దుకాణాలు తీసుకున్నవారు ఆరు నెలలు అద్దె సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సిందే

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) అక్రమాలకు పెట్టింది పేరు. ఏ పని పూర్తి కావాలన్నా పైకం పెట్టాల్సిందే. లేదంటే ఫైలే మాయమైపోతుంది. లేఅవుట్‌కు అనుమతి కావాలంటే...విస్తీర్ణాన్ని బట్టి లక్షలు సమర్పించుకోవాలనే విషయం అందరికీ తెలిసిందే. అలాంటి సంస్థలో ఇటీవల కొత్త ఉపాధ్యక్షులు వచ్చిన తరువాత కఠిన నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. ఏ

... మిగతా 11వ పేజీలో

- ముక్కుసూటిగా వ్యవహరిస్తున్న వుడా
- వడ్డీ మాఫీ చేయాలన్న మాజీ ఐఏఎస్ అభ్యర్థనకు నో
- పెట్రో వర్సిటీకి నిధులు ఇవ్వలేమన్న బోర్డు
- అప్రెడా ప్రతిపాదనలకు తిరస్కృతి



వుడా వీసీ బసంత్‌కుమార్



కార్యక్రమంలో రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు

డయల్ యువర్ ఏయూకు విశేష స్పందన

ఎంవీపీ కాలనీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఏయూ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పలువురు ఫోన్ ద్వారా అడిగిన సందేహాలకు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో దూర విద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఎగ్జామినేషన్స్ డీన్ ఆచార్య పుల్లారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఐటీఐ దరఖాస్తుల విక్రయం

కంచరపాలెం: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో మొదటి విడత కౌన్సెలింగ్‌లో మిగిలిన సీట్ల భర్తీకి శనివారం నుంచి దరఖాస్తులు విక్రయించనున్నట్టు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఆర్‌వీ రమణ తెలిపారు. అభ్యర్థులు అన్ని ప్రభుత్వ ఐటీఐల నుంచి రూ.పది చెల్లించి దరఖాస్తు పొందవచ్చన్నారు. దరఖాస్తులు ఈనెల ఐదు నుంచి పదిహేనో తేదీ వరకు అన్ని పనిదినాల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రభుత్వ ఐటీఐల్లో విక్రయిస్తామన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పాస్‌పోర్ట్ ఫొటోలను తప్పనిసరిగా జతచేయాలన్నారు. పూరించిన దరఖాస్తులను ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా ఏ ఐటీఐలో సీటు పొందాలనుకుంటే ఆ ఐటీఐలో సమర్పించాలని రమణ సూచించారు. ఈ నెల 17న జిల్లాలలోని అన్ని ప్రభుత్వం ఐటీఐల్లో ఖాళీలకు, 18న ప్రైవేటు ఐటీఐల్లో ఖాళీలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

10న విద్యా సంస్థల బంద్

అక్కయ్యపాలెం: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల పదో తేదీన విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్ నగర అధ్యక్షుడు ఎల్‌జే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని, మాతృభాషలో విద్యాబోధన కొనసాగించేలా జీఓ నంబర్ 14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్స్ ఇండిపెండెంట్ యాక్ట్ 2017ను రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటీ పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూ.మూడువేలుకు పెంచాలన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తులకు రిజిస్ట్రేషన్ గడువు 30

అక్కయ్యపాలెం: 2016-17 సంవత్సరానికి పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తుల రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు విద్యార్థులకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించామని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 15వ తేదీ తర్వాత కౌన్సెలింగ్ ద్వారా చేరిన విద్యార్థులు ఆధార్ నంబర్, ఎస్ఎస్‌సీ హాల్ టిక్కెట్ నంబర్, సెట్ వివరాలతో జన్మభూమి పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.







పర్‌ఫెక్ట్ ఫొటోల కోసం

టెక్ ఫర్ యూ

స్మార్ట్‌ఫోన్‌తో సెల్ఫీలు దిగడం, ఫొటోలకు ఫోజివ్వడం ప్రస్తుతం ఫ్యాషన్‌గా మారింది. హై రిజల్యూషన్, నాణ్యత కలిగిన కెమెరా ఫోన్లు తక్కువ ధరకు వస్తుండడంతో ఎక్కువమంది ఈ ఫోన్లకే మొగ్గు చూపిస్తున్నారు. మనం ఎంతో ముచ్చటపడి తీసుకున్న ఈ ఫొటోలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవడానికి అనేక యాప్స్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని మన ఫొటోలకు, వీడియోలకు మరింత వన్నె తీసుకురావచ్చు. అటువంటి బెస్ట్ ఎడిటింగ్ యాప్స్‌లో కొన్నింటి గురించి తెలుసుకుందాం.


(ఎండాడ)

గ్యాలరీ పిక్స్‌తోపాటు రియల్‌టైమ్ క్యాప్చర్ సౌలభ్యం

బెస్ట్ యాప్స్

క్యాండీ కెమెరా యాప్

సెలబ్రిటీలతో సెల్ఫీలు దిగేందుకు ఇటీవల కాలంలో ఎక్కువ మంది మొగ్గు చూపిస్తున్నారు. ఇటువంటి వారికి క్యాండీ కెమెరా యాప్ సౌకర్యవంతంగా ఉంటుంది. సెల్ఫీలు తీసుకునే సమయంలో దానికి రియల్ టైమ్ ఎఫెక్ట్‌లు, ఫిల్టర్లను అప్లై చేసుకునేందుకు వీలుంది. సెల్ఫీ తీసుకున్న సమయంలో మేకప్ లేకపోయినా, ముఖం జిడ్డుగా ఉన్నా దాన్ని ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. దీంతోపాటు కెమెరా క్లిక్‌మనిపించేటప్పుడు వచ్చే షట్టర్ సౌండ్‌ను తగ్గిస్తూ, సైలెంట్ కెమోరా మోడ్‌లో ఫొటోలు తీసుకునేందుకు వీలవుతుంది. అంతే కాకుండా బ్యూటీ ఫంక్షన్, కొల్లేజ్ మోడ్ వంటి ఫీచర్లు ఇందులో అదనంగా పొందుపర్చారు. ఐవోఎస్, ఆండ్రాయిడ్ యూజర్లకు పై యాప్‌లు లభ్యమవుతాయి.



ఫేస్ యాప్

పాతికేళ్ల తర్వాత మనం ఎలా ఉంటామో తెలుసుకోవాలన్నా.. పదిహేనేళ్ల వయసప్పుడు మనం ఎలా ఉండేవాళ్లమో చూసుకోవాలన్నా ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిందే. గ్యాలరీలో ఉండే ఫొటోలే కాకుండా రియల్ టైమ్‌లో కూడా ఈ యాప్ ద్వారా ఎడిటింగ్ చేసుకోవచ్చు. మనకు నచ్చిన ఫొటోలను ఎడిటింగ్ చేశాక వాటన్నింటినీ కొలేజ్‌లా కూడా రూపొందించవచ్చు. డివైస్‌లోని బ్యాక్ లేదా ఫ్రంట్ కెమోరాతో ఈ యాప్‌ను ఉపయోగించే వీలుంది. ఐవోఎస్, ఆండ్రాయిడ్ యూజర్లు దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



వింటేజ్ యాప్

మీరు స్మార్ట్ ఫోన్లలో తీసుకున్న ఫొటోలు, వీడియోలకు వింటేజ్ లుక్ ఇవ్వాలంటే వింటేజ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందే. రియల్ టైమ్‌లో తీసుకునే ఫొటోలు, వీడియోలకు ఈ యాప్ ద్వారా ఎఫెక్ట్స్ అప్లయ్ చేయవచ్చు. కాంట్రాస్ట్, సాట్యూరేషన్, వైబ్రేన్స్, టెంపరేచర్, ఎక్స్‌పోజర్ వంటి పలు సెట్టింగ్స్‌ను అప్లయ్ చేసుకునే అవకాశం ఉంది. సుమారు 100కు పైగా ఎఫెక్ట్స్ ఫిల్టర్స్ ఇందులో లభ్యమవుతున్నాయి. ఫ్రేమ్స్, ఫ్లేర్ ఎఫెక్ట్స్ ఈ యాప్‌లో స్పెషల్ అట్రాక్షన్. ఐఓఎస్, ఆండ్రాయిడ్ యూజర్లు ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

హారిజాన్ కెమెరా యాప్

స్మార్ట్‌ఫోన్‌ను వినియోగించుకుని ఏ యాంగిల్‌లో ఫోటో లేదా వీడియో షూట్ చేస్తే అదే యాంగిల్‌లో వస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే. కానీ అందుకు విరుద్ధంగా హారిజాన్ కెమెరా యాప్‌ను వినియోగించుకునే అవకాశం ఉంది. డివైస్‌ను ఏ విధంగా పట్టుకుని షూట్ చేసినా ఫైనల్ అవుట్‌పుట్ మాత్రం హారిజంటల్‌గా (అడ్డంగా) వస్తుంది. 4కే అల్ట్రా హెచ్‌డీ వీడియో రికార్డింగ్‌ను కూడా హారిజాన్ కెమెరా యాప్ సపోర్ట్ చేస్తుంది. దీంతో స్లో మోషన్‌లో వీడియోలను తీసుకునేందుకు ఈ యాప్ ఉపయోగకరంగా వుంటుంది.



నాటకంలోని ఓ దృశ్యం

సందేశాత్మకం.. సత్యహరిశ్చంద్ర నాటకం

విశాఖ కల్చరల్: కష్టనష్టాలు ఎన్ని ఎదురైనా సత్యాన్ని వీడకుంటే చివరకు అదే మంచి ఫలితాన్ని ఇస్తుందన్న సందేశంతో కూడిన హరిశ్చంద్ర నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రీ సాయి కళానికేతన్ వెల్ఫేర్ సొసైటీ నెలవారీ పద్య నాటకాల్లో భాగంగా కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం 'సత్య హరిశ్చంద్ర' పద్యనాటకాన్ని ప్రదర్శించారు. హరిశ్చంద్రుడిగా బగాది విజయ సారథి, చంద్రమతిగా కొత్తకోట నాగావళి, విశ్వామిత్రుడిగా బగాది రామచంద్రనాయుడు, నక్షత్రకుడిగా జీఎల్ నాయుడు, సత్యకీర్తిగా టి.దాలినాయుడు, మాతంగ కన్యగా ఎం.శివజ్యోతి, లోహితాశ్యుడిగా ప్రసాద్ అభినయించారు.

కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత నటుడు వర్రి అప్పలనాయుడును ముఖ్యఅతిథులు బీవీ బంగారాజు, పైలా రామలింగేశ్వరరావు, గంటా అప్పల నాయుడు సత్కరించారు. చౌదరి అప్పారావు, బీవీఏ నాయుడు, కేశవరాజు, కురిటి సత్యం నాయుడు, మారుతి ప్రసాద్, మళ్ల రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వర్రి అప్పలనాయుడును సత్కరిస్తున్న దృశ్యం

వుడా సీయూపీగా భవానీశంకర్



భవానీశంకర్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) చీఫ్ అర్బన్ ప్లానర్‌గా వి.భవానీ శంకర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) ఇస్తూ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. భవానీశంకర్ గత 20 ఏళ్లుగా వుడా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. కొద్దికాలంగా ఆయన విశాఖపట్నం-కాకినాడ పెట్రో పెట్టుబడుల ప్రాంతం జాయింట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇంజనీరింగ్‌లో అనుభవం, ప్లానింగ్‌లో విద్యార్హతలు వున్న ఆయన తనను సీయూపీగా నియమించాలని గతంలోను ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రసుత్తం ఆ పోస్టు ఖాళీగా వుండడంతో అవకాశం కల్పిస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు ఇచ్చారు. భవానీ శంకర్ ప్రస్తుతం టీయూ-142 పనులు పర్యవేక్షిస్తున్నారు. వుడా సిటీ సెంట్రల్ పార్కు పనుల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు.

7న అప్పన్నకు కరాళ చందన సమర్పణ

సింహాచలం : శ్రావణ పూర్ణిమను పురస్కరించకుని ఈ నెల 7వ తేదీన వరాహలక్ష్మీనృసింహస్వామిపై కరాళ చందనం సమర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడాది పొడవునా స్వామివారిపై పన్నెండు మణుగుల (500కిలోల) చందనాన్ని నాలుగు విడతలుగా సమర్పించే కార్యక్రమం ఆషాఢ పూర్ణిమతో ముగిసింది. అయితే శ్రావణపౌర్ణమి రోజున మరో ఐదు కిలోల చందనాన్ని తిరుమణిముద్దతో కలిపి సుప్రభాతసేవ తర్వాత స్వామిపై పూతగా వేస్తారు. ఇందుకోసం ఆలయ సిబ్బంది శుక్రవారం చందన అరగదీత నిర్వహించారు.

ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు

ఆశీల్‌మెట్ట : నగర పరిధిలోని అన్ని ప్రధాన కూడళ్లలో పోలీసులు శుక్రవారం నాకాబంది పేరుతో వాహనాల తనిఖీలు చేశారు. శ్రావణమాసం కావడంతో మహిళలు ఆభరణాలు ధరించి ఆలయాలకు వెళ్లి వస్తున్నారని, ఈ క్రమంలో చైన్‌స్నాచింగ్‌లు జరగకుండా ఈ చర్యలు తీసుకున్నారు.

పండిట్ల బదిలీలు రద్దు

పీఈటీలవి కూడా...

పదోన్నతుల తరువాతే మరోసారి కౌన్సెలింగ్

తాత్కాలిక సీనియారిటీ జాబితా విడుదల

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం : ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ మరోసారి అభాసుపాలైంది. అన్ని కేటగిరీల్లో బదిలీలు పూర్తిచేసి ఉత్తర్వులు కూడా అందజేసిన తరువాత తెలుగు, హిందీ గ్రేడ్-2 పండిట్లు, పీఈటీల బదిలీలను రద్దు చేసింది. ఈ మూడు కేటగిరీల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన తరువాత బదిలీలు చేపడతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో గత వారం నిర్వహించిన కౌన్సెలింగ్ ద్వారా బదిలీలైన ఉపాధ్యాయులు ఎవరూ రిలీవ్ కావొద్దని పేర్కొంది.

జిల్లాలో గ్రేడ్-2 తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులకు సంబంధించి ఖాళీలు తక్కువగా వున్నాయి. గతంలో ఈ కేడర్‌ను అప్‌గ్రేడ్ చేయడం, యూపీ పాఠశాలల్లో పోస్టులు ఎత్తివేయడమే ఇందుకు కారణం. పోస్టులు రద్దు కావడంతో ఈ కేటగిరీ టీచర్లను డీఈవో పూల్‌లోకి తీసుకువచ్చారు. దీనిపై పండిట్లు అభ్యంతరం చెబుతూ ఆందోళన చేశారు. ఈ సమస్య విశాఖ జిల్లాలోనే కాకుండా అన్నిచోట్ల ఉత్పన్నమైంది. దీంతో పాఠశాల విద్యాశాఖ తప్పును గుర్తించి ఇప్పటికే చేపట్టిన బదిలీలను రద్దు చేయాలని నిర్ణయించింది. ఖాళీల మేరకు ముందు పదోన్నతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించింది. ఇందుకు సంబంధించి విశాఖ జిల్లాలో మూడు కేటగిరీల తాత్కాలిక సీనియారిటీ జాబితాను శుక్రవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. దీనిపై అభ్యంతరాలు తీసుకున్న తరువాత తుది జాబితా రూపొందిస్తారు. కాగా రెండు, మూడు రోజుల్లో పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయనున్నారు.

గత వారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో గ్రేడ్-2 తెలుగు పండిట్లు 124 మంది, హిందీ 64 మంది, పీఈటీలు 62 మందిని బదిలీ చేశారు. అయితే పోస్టులు లేకపోవడంతో వీరిలో ఎక్కువ మంది డీఈవో పూల్‌లో వున్నారు. ఈ బదిలీలను ఇప్పుడు రద్దు చేశారు. గ్రేడ్-1లో తెలుగు, హిందీ పండిట్లు, పీఈటీలకు పదోన్నతులకు సంబంధించి ఖాళీలను ఇప్పటికే గుర్తించారు. గ్రేడ్-1 తెలుగులో 64, హిందీలో 33, పీడీ 78 వరకు ఖాళీలున్నాయి. సీనియారిటీ జాబితా మేరకు వీటిని తొలుత భర్తీచేస్తారు. మిగిలిన వారికి తరువాత పోస్టింగ్ ఇస్తారు. దీంతో ప్రస్తుతం 200మందికి పైగా డీఈవో పూల్‌లో వున్న టీచర్ల సంఖ్య తగ్గే అవకాశం వుంది. గత నెల 31తో ముగిసిన టీచర్ల కౌన్సెలింగ్‌లో జిల్లాలో అన్ని కేటగిరీలు కలిపి 4500 మందిని బదిలీ చేశారు. వీరిలో గ్రేడ్-2 తెలుగు, హిందీ పండిట్లు, పీఈటీలు 250 మంది వరకూ వున్నారు. ఇప్పుడు వారు మినహా మిగిలిన 4250 మంది టీచర్లు కొత్తపాఠశాలల్లోకి వెళ్లిపోయారు. జిల్లాల్లో బదిలీలు పరిశీలిస్తే...గ్రేడ్-2 హెచ్‌ఎంలు 94, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ తెలుగులో 106, హిందీలో 58, ఇంగ్లీష్‌లో 460, గణితంలో 437, ఫిజిక్స్‌లో 410, బయాలజీలో 342, సోషల్ స్టడీస్‌లో 286 మంది, పీడీలు 36 మంది వున్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు 87, ఎస్జీటీలు (తెలుగు) 1874, ఎస్జీటీ (ఉర్దూ) తొమ్మిది మంది వున్నారు. బదిలీలైన టీచర్లకు దాదాపు ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవంగా వీరంతా ఆగస్టు ఒకటిన కొత్త పాఠశాలలో చేరాల్సి వుంది. అయితే ఉత్తర్వులు వెలువడంలో జాప్యంతో రెండుమూడు రోజుల్లో చేరాలని విద్యాశాఖ ఆదేశించింది. కాగా చాలాకాలం తరువాత భారీఎత్తున టీచర్ల బదిలీలు జరిగాయని ఉపాధ్యాయ సంఘనేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎనిమిదేళ్లుగా కేటగిరీ-1లో వున్న టీచర్లు తాజా బదిలీలతో జిల్లాలో మారుమూల ప్రాంతాలకు వెళ్లిపోవాల్సి వచ్చిందన్నారు.

7న అప్పన్న దర్శనం ఒంటి గంట వరకే

సింహాచలం : శ్రావణ పూర్ణిమ అనగా ఈనెల 7వ తేదీన కేతుగ్రస్త చంద్రగ్రహణం సంభవిస్తుంది. ఈ కారణంగా ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే భక్తులకు వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ శుక్రవారం తెలిపారు. స్వామివారికి రోజు నిర్వహించే ప్రభాత, సుప్రభాత సేవలు ఏడో తేదీన కూడా యధావిధిగా జరుగుతాయని, ఒంటి వరకు భక్తులను అనుమతిస్తామన్నారు. చంద్రగ్రహణ నేపథ్యంలో ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల లోపు రాత్రి ఆరాధనం, పవళింపు సేవలను పూర్తి చేసి కవాట బంధనం చేస్తామన్నారు. 8వ తేదీ ఉదయం గ్రహణ సంప్రోక్షణం అనంతరం భక్తులకు యధావిధిగా స్వామివారి దర్శనాలు లభిస్తాయని చెప్పారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

జీవో 279 రద్దుకు సీఐటీయూ డిమాండ్



నినాదాలు చేస్తున్న కార్మికులు

ఆశీల్‌మెట్ట : కార్మికుల కడుపులు కొట్టే 279 జీవోను రద్దు చేయాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని కార్మికులు శుక్రవారం నిరసన తెలియజేశారు. 279 జీవో వద్దంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లు లూటీ చేస్తుంటే, ఆ భారాన్ని యూజర్ చార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్నారన్నారు. ఏడాదిన్నర జీవో రద్దు కోసం పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, ఎం.ఈశ్వరరావు, ముడే నాగేశ్వరరావు, జేఆర్ నాయుడు, పి.అప్పలరాజు, రత్నం, విజయతో పాటు పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నర్సింగ్ కోర్సు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

విశాఖపట్నం : జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫ్ కోర్సులకు డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2017-18 ఏడాదికిగాను ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. సెప్టెంబర్ ఒకటో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ స్కూల్స్‌కు సంబంధించి విద్యార్థులు ఎంపిక ప్రక్రియ సెప్టెంబర్ 15న, 30న ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థుల ఎంపిక ప్రక్రియ పూర్తికానుంది. ఈ ప్రక్రియను వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించనున్నారు. అనంతరం అక్టోబర్ మూడు నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

విమానం ఆలస్యం

ఎన్ఏడీ జంక్షన్ ; సాంకేతిక లోపం కారణంగా ముంబై నుంచి విశాఖ రావాల్సిన జెట్ ఎయిర్‌వేస్ విమానం శుక్రవారం ఆలస్యంగా వచ్చింది. ఈ విమానం ముంబై నుంచి మధ్యాహ్నం 1.05 గంటలకు విశాఖ వచ్చి 1.35 గంటలకు తిరుగు ప్రయాణమవ్వాల్సి ఉంది. అయితే శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు విశాఖ వచ్చి 4.50 గంటలకు తిరుగు ప్రయాణమయ్యింది.

ఆంధ్రజ్యోతి 4

భీమునిపట్నం

విశాఖ సిటీ । శనివారం 5 ఆగస్టు 2017

భీమునిపట్నం । ఆనందపురం । మధురవాడ । పద్మనాభం । తగరపువలస

సాగర్‌నగర్ । సింహాచలం । పీఎం పాలెం

పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి

తగరపువలస వీధిరోడ్లలో చిల్లర దొంగతనాలు ఎక్కువ అయ్యాయి. పరిసర ప్రాంతాలకు చెందిన ఆకతాయిలు ఇటువంటి చోరీలకు పాల్పడుతున్నారు. ఇంటి ముందు పార్క్ చేసిన బైకులనుంచి పెట్రోలు, ఆటోల నుంచి డీజిల్, స్పేర్ పార్టులు వంటివి రాత్రి వేళల్లో చోరీ చేస్తున్నారు. ఇంటిముందు ఉంచిన గృహోపకరణాలు, డాబాల మీద ఉంచిన వస్తువులు అపహరిస్తున్నారు. వీటిని అరికట్టేందుకు ఈ ప్రాంతంలో రాత్రివేళల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాం

ఎన్.సుందరరావు, తగరపువలస

వైభవంగా శ్రావణ వరలక్ష్మి పూజలు

ఆలయాల్లో విశేష అర్చనలు, అభిషేకాలు

ధనలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం

భీమునిపట్నం: పట్టణంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భీమిలి కృష్ణాకాలనీ వెంకటగిరిపై పద్మావతి, గోదా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ద్వాదశి వరలక్ష్మి వ్రతం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు గుదిమెళ్ల వెంకట అప్పలాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని ధనలక్ష్మి అవతారంలో అలంకరించి సహస్రకుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు గాడు అప్పలనాయుడు, రేలంగి వెంకట అప్పలనరసయ్య, ఆదిమూలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ధనలక్ష్మి అవతారంలో దర్శనం ఇస్తున్న అమ్మవారు

కుంతీమాధవస్వామి ఆలయంలో...

పద్మనాభం: మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా శ్రావణ వరలక్ష్మి వ్రతం, పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇళ్లవద్ద ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో అమ్మవారిని నిలిపి, వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పద్మనాభంలోని కుంతీమాధవస్వామి ఆలయంలోను, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలోను లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాగర్‌నగర్, గుడ్లవానిపాలెంలలో...

సాగర్‌నగర్: తీరప్రాంతగ్రామాలైన సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, రుషికొండ తదితర ప్రాంతాల్లో ఇంటింటా వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలను ఇంటికి ఆహ్వానించి వ్రతాన్ని ఆచరించారు. గృహాలను మామిడి తోరణాలతో అలంకరించి పిండివంటలు చేసి పూజాకార్యక్రమాలు చేశారు. సాగర్‌నగర్‌లోని సాగరేశ్వరాలయం, రుషికొండ సప్తరుషీశ్వరాలయం, వివిధ దేవాలయాల్లో వరలక్ష్మివ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

ఎండాడలో శ్రావణ లక్ష్మి పూజలు

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని ఎండాడలో దుర్గాలమ్మ, పోలమాంబతోపాటు పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేకంగా అలకరించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల మహిళలు భక్తి శ్రద్ధలతో తమ ఇళ్లలో శ్రావణ లక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు.

మధురవాడలో....

మధురవాడ: వరలక్ష్మి వ్రతం సందర్భంగా మధురవాడ పరిసరాల్లోని ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. చంద్రంపాలెం జాతర గట్టుపై ఉన్న దుర్గాలమ్మ వారి ఆలయంలో మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. మిథిలాపురి వుడాకాలనీ, నగరంపాలెం, మల్లయ్యపాలెం తదితర ఆలయాల్లో పెద్దసంఖ్యలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ: పోతినమల్లయ్యపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో జంగిల్ క్లియరెన్స్ పనుల కారణంగా శనివారం కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు జోన్‌త్రీ డీఈఈ మూర్తి, పీఎం పాలెం విద్యుత్ సహాయ ఇంజనీరు తెలిపారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వెనుక ఉన్న హౌసింగ్‌బోర్డు గృహాలకు, కారుషెడ్, మిథిలాపురి వుడాకాలనీ రోడ్, పిల్లకోమటివాని పాలెం తదితర ప్రాంతాలకు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వివరించారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించి సహకరించాలని కోరారు.



దగ్ధమైన దుకాణాలు

సింహగిరిపై దుకాణాలు దగ్ధం

రూ.6లక్షల ఆస్తి నష్టం

సింహాచలం: సింహగిరిపై కేశఖండనశాల వద్ద ఉన్న దుకాణాల సముదాయంలో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వివరాలి లా ఉన్నాయి. గంగధారకు వెళ్లే మార్గంలో కేశఖండనశాలకు సమీపంలో ఆరుదుకాణాల సముదాయం ఉంది. వాటిలోపలి నుంచి శుక్రవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో పొగలు రావడాన్ని అటుగా వెళుతున్న భక్తులు గమనించి కేశఖండనశాలలోని సిబ్బందికి, క్షురకులకు తెలియజేశారు. కొంతమంది దుకాణాల వద్దకు చేరుకుని నీటితో మంటలను అదుపు చేసే యత్నం చేశారు. మరికొందరు మూసిఉన్న దుకాణాల షట్టర్లను తెరిచారు. విద్యుత్ విభాగానికి చెందిన బోర శివారెడ్డి మరికొందరు కలిసి దేవస్థానం పైపులైన్ నుంచి నీటిని షాపు పైభాగం నుంచి చిమ్మడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఇక్కడి దుకాణాల్లో ప్రధానంగా టోపీల వ్యాపారం కావడంతో దుకాణాల్లోని టోపీలు దగ్ధమై సుమారు రూ.6లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు బాధిత వ్యాపారులు తెలిపారు.



తగరపువలసలో బాధితునికి ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

తెలగ సంక్షేమ సంఘం ఆర్థిక సాయం

తగరపువలస: తగరపువలస వెలమపేటలో నివాసముంటున్న అల్లు రాజేష్ కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ఈ ప్రాంతానికి చెందిన తెలగ సంక్షేమ సంఘం సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్‌కు చికిత్స చేయించుకోనే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఈ సాయాన్ని అందించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈ సంఘానికి చెందిన కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

చెత్తసేకరణకు జీవీఎంసీ బుట్టలు



తగరపువలస: తగరపువలస, చిట్టివలసల పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి చెత్తను సేకరించడానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈప్రాంతం రద్దీగా ఉండడం వల్ల చెత్త ఎక్కువగా ఉంటుందని భీమిలి జోనల్ పరిధిలో ముందుగా తగరపువలస, చిట్టివలస ప్రాంతాలను గుర్తించారు. ఎంపిక చేసిన దుకాణాల నుంచి చెత్తను సేకరించడానికి ప్రత్యేక వాహనాన్ని ముగ్గురు సిబ్బందిని నియమించారు. చెత్తవేయడానికి వీలుగా విద్యుత్ స్తంభాలకు చెత్త బుట్టలను తగిలించారు. దుకాణదారులు, గృహస్తులు వీటిలో చెత్తను వేస్తే చెత్త సేకరించే వాహనాలు చెత్తను సేకరించడానికి సులభంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ విధానం వల్ల మంచి ఫలితాలు వస్తాయని, అన్ని ప్రాంతాల్తో ఈ విధానంలో చెత్తను సేకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

భూ కుంభకోణాల్లో టీడీపీ, వైసీపీల పాత్ర

కాంగ్రెస్‌పార్టీ భీమిలి ఇన్‌చార్జి లక్ష్మణకుమార్

తగరపువలస: విశాఖ భూ కుంభకోణాల్లో టీడీపీ, వైసీపీ నాయకులందరికి హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ లక్ష్మణకుమార్ ఆరోపించారు. శుక్రవారం చిల్లపేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూకబ్జాలపై ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని, దీనివల్ల ఈ రెండుపార్టీల నాయకులకు హస్తం ఉన్న విషయం స్పష్టం అయిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్‌పార్టీ పని అయిపోయిందని అందరూ విమర్శించారని, అయితే కాంగ్రెస్ మహాసముద్రమని, పడిలేచే కడలి తరంగమని చెప్పారు. రానున్న కాలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. తగరపువలసలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సమావేశానికి పార్టీ పట్టణ అధ్యక్షుడు చిల్ల ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కదిరి జగన్నాథం, పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లపు సత్యారావు, ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, కూరాకుల శంకరరావు, దల్లిఅప్పలరెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు లక్ష్మణకుమార్‌ని శాలువాతో సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణకుమార్

వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలంటూ జడ్పీ చైర్‌పర్సన్‌కు వినతి

విశాఖపట్నం: ఆర్థికంగా, విద్యాపరంగా, ఉపాధిపరంగా వెనుకబడిన వెలమలకు ఆదుకునేలా ప్రత్యేకంగా వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయలని కోరుతూ శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీని కలిసి ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు అధ్యక్షతన సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో లాలం భాస్కర్‌రావు, కృష్ణమోహన్, గొర్ల చందు, నరవ విజయ్‌కుమార్, నాయుడు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



తల్లిపాల ప్రాముఖ్యంపై అవగాహన


తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమునిపట్నం: చిన్నారులకు బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రాముఖ్యతపై విద్యార్థినులకు సంగివలస ఎన్‌ఆర్ఐ ఆస్పత్రి వైద్యాధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్-1, 2 విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభావతి, అసోషియేట్ ప్రొఫెసర్ కరుణ మాట్లాడుతూ తల్లిపాల వల్ల బిడ్డకు, తల్లికి ఎంతో ఉపయోగకరమని వివరించారు. కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి.వేణుగోపాల్, కె.ప్రసాదరావు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో మధురవాడ క్రీడాకారులకు పతకాలు


విజేతలను అభినందిస్తున్న టీఎస్ఆర్ ప్రసాద్

మధురవాడ: ఉక్కు స్పోర్ట్సు స్టేడియంలో గత నెల 28, 29 తేదీల్లో జరిగిన 3వ కేడెట్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మధురవాడ ఆనంద్ తైక్వాండో క్లబ్‌కు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో కొల్లి వెంకటలక్ష్మి బంగారు పతకం సాధించగా నాగేశ్వరి, రేవతి వెండి, కాంస్య పతకాలను సాధించినట్టు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.ఆనంద్ తెలిపారు. బాలుర విభాగంలో ఎం.వెంకట్‌కార్తీక్ కాంస్య పతకం గెలుపొందాడు. విజేతలను జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టీఎస్సాఆర్ ప్రసాద్, రాష్ట్ర తైక్వాండో సంఘం కన్వీనర్ పి.అచ్యుతరెడ్డి తదితరులు అభినందించారు.

నేడు అంగన్‌వాడీ ప్రీస్కూల్ భవనం ప్రారంభం



భీమునిపట్నం: భీమిలి మండలం నిడిగట్టులో ఎన్ఆర్ఐ, తానా స్పెషల్ రిప్రజెంటెటివ్ ఫర్ నార్త్ అమెరికా కోమటి జయరాం నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ ప్రీస్కూల్ భవనాన్ని, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఈనెల 5న రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించనున్నారని మండల పరిషత్ అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి తెలిపారు. ప్రత్యేక అతిథిగా కోమటి జయరాం కూడా విచ్చేస్తున్నారని చెప్పారు. కె.నగరపాలెం పంచాయతీకి పారిశుధ్య మెరుగుకు తడి,పొడి చెత్తను సేకరించడానికి 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.54 లక్షలతో కొనుగోలు చేసిన వాహనాన్ని కూడా ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

రైతు సంఘాలకు గోదాములు

రూ.1.30 కోట్ల నిధులు విడుదల
మొదటి విడతగా ఏనిమిది ప్రాంతాల్లో నిర్మాణం
కేంద్ర సహకార బ్యాంకు ప్రతిపాదనకు ఉన్నతాధికారుల ఆమోదం


గోదాములు లేక పొలంలోనే ఉన్న సరుకు

భీమునిపట్నం-(రూరల్): జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సహకారంతో వివిధ ప్రాంతాలలో గోదాములు నిర్మించడానికి అధికారులు ఆమోదం తెలిపారు. భీమిలి నియోజకవర్గంతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 13 గోదాములు నిర్మించడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. జాతీయ సహకార గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దీనికోసం రూ.1.30కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఈనిధులతో మొదటివిడత ఎనిమిది ప్రాంతాల్లో గోదాములు నిర్మిస్తారు. తర్వాత మిగిలిన ప్రాంతాల్లో కూడా వీటిని నిర్మిస్తారు. వ్యవసాయమార్కెట్ కమిటీలు కేంద్రసహకార బ్యాంకులు ఉన్న ప్రాంతాలను ఈ నిర్మాణాల కోసం గుర్తిస్తున్నారు. భీమిలి పరిధిలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో మినీ గోదాములు ఉన్నా అవి రైతులకు ఉపయోగపడడం లేదు. అందువల్ల ఈ నిధులతో భారీ గోదాములను నిర్మించి అక్కడ సరుకులను దాచుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర లభించేంతవరకు నిల్వ చేసుకోవడానికి అవకాశం ఉండడం లేదు. దీంతో ఎంతో కొంత మొత్తానికి వాటిని విక్రయిస్తున్నారు. ఈ గోదాములను నిర్మించినట్లయితే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్ర సహకారబ్యాంకు ఈ ప్రతిపాదన చేయగా ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు. జిల్లాలో 98 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా భీమిలిలో రెండు ఆనందపురంలో మూడు, పద్మనాభంలో అయిదు సంఘాలు ఉన్నాయి. వీటి అవసరాల మేరకు కేంద్రసహకారబ్యాంకు శాఖ కూడా ఉంది. అందువల్ల భీమిలి పరిధిలో గోదాము నిర్మించడానికి అధికారులు నిర్ణయించారు. ఎక్కడ నిర్మించాలన్న విషయాన్ని పరిశీలన చేస్తున్నారు.

వైఎస్ జగన్‌వి మతిస్థిమితం లేని మాటలు

టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు నూకరాజు


మాట్లాడుతున్న గంటా నూకరాజు

భీమునిపట్నం: సమర్థవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిలా వున్నాయని టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. శుక్రవారం మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన సీఎంపై విరుచుకుపడుతున్న జగన్‌ని చూస్తుంటే అధికారంలేక పిచ్చెక్కిపోయినట్టు కనిపిస్తోందన్నారు. అధికారదాహంతో స్థాయికి మించి దిగజారి మాట్లాడడం సమంజసం కాదన్నారు. 2019 ఎన్నికల్లో తిరిగి చంద్రబాబే సీఎం అవుతారని, చంపేస్తాం, నరికేస్తామని మాట్లాడే నాయకుడికి, పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు అప్పికొండ అప్పలనాయుడు, పెంటపల్లి యోగేశ్వరరావు, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు, సంజీవికుమార్, జి.పోలిరాజు, కాసరపు నాగరాజు, అల్లిపిల్లి కోదండరావు, భాగం గోపాలరావు, దాసరి వుంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణలో భజనలు కీలకం

అప్పన్న దేవస్థానం ఈవో రామచంద్రమోహన్


ధ్రువపత్రాలు అందజేస్తున్న ఈవో రామచంద్రమోహన్

సింహాచలం: హైందవ ధర్మ పరిరక్షణలో భజనలు ప్రధాన భూమిక వహిస్తాయని సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ అన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ నేతృత్వంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్, సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింహగిరి నృసింహ మండపంలో పదిహేను రోజులపాటు జరిగిన భజన గురువుల శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ పొందిన గురువులు తమ గ్రామాల్లో 25మంది సభ్యులతో కూడిన భజన బృందాలను తయారు చేసి వివరాలను అందజేయాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారందరికి ధ్రువపత్రాలను, పారితోషికాలను ఈవో అందజేశారు. శిక్షణా కాలంలో భజన గురువులకు భోజనం, వసతి సౌకర్యాలను అప్పన్న ఆలయ ఏఈవో ఆర్వీవీఎస్ ప్రసాద్ సమకూర్చారు. కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ ప్రతినిధి నరసింహాచారి, శిక్షకులు మారుతి, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం: విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాలి. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది సహాయకుని ఏర్పాటు చేస్తారు. అతనిసేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం రామ్మోహనరావు తెలిపారు. వీల్ చైర్ కోసం ముందస్తుగా తెలియజేయాలనుకునే వారు ఫోన్:0891-2883555లో సంప్రదించాలన్నారు.

రాజు-వెంకటపతిరాజు చెరువు అభివృద్ధికి

ప్రపంచబ్యాంకు నిధులు


ప్రపంచ బ్యాంకు నిధులతో అభివృద్ధి చేయనున్న చెరువు

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామంలోని రాజు-వెంకటపతి రాజు చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రపంచబ్యాంకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈచెరువుతో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందనుండడంతో దీనిని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు విడుదల చేస్తారు. ఆయకట్టుదారుల భాగస్వామ్యంతో చెరువులో పూడిక తొలగించడడంతోపాటు, దీనికి అనుబంధంగా ఉన్న కాలువల్లో పూడిక తీయడం, మదుములను నిర్మించడం వంటి పనులు చేపట్టి పూర్తి సాగునీటి యోగ్యంగా మార్చడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తారు. ఇప్పటికే ఈచెరువును పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు నివేదికను సమర్పించగా, వారు త్వరలోనే ఈచెరువును పరిశీలించడానికి రానున్నారు. ప్రపంచబ్యాంకు నిధులతో ఈచెరువును అభివృద్ధి చేస్తే ఈచెరువుకు మహర్దశ పడుతుందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం: భీమిలి టౌన్ ఫీడర్‌లో మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్న కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఏఈ రుషికేష్ తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకూ చిన్నబజార్, గొల్లలపాలెం, కుమ్మరిపాలెం, మామిడిపాలెం, డెక్కతిపాలెం, బ్యాంకు కాలనీ రాయిపాలెం ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

తగరపువలసలో...

తగరపువలస: చిట్టివలస విద్యుత్తు సబ్ స్టేషను పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ కోతను విధిస్తున్నట్టు ట్రాన్స్‌కో సహాయ ఇంజనీరు ఎస్‌వీఎస్ రామ్మూర్తి తెలిపారు. చిట్టివలస, తగరపువలస సంగివలస, ఊళ్లపేట, చిల్లపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ వైర్ల మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా కోత విధిస్తున్నామని వినియోగదారులు గమనించాలని కోరారు.

స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ సతీమణి మృతి


శ్రీలత (ఫైల్‌ఫొటో)

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్ ప్లాంట్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ సతీమణి శ్రీలత(50) శుక్రవారం ఉదయం 8.30 గంటలకు మృతిచెందారు. శ్రావణ శుక్రవారం పూజ కోసం శనివాడలో నివాసం ఉంటున్న శ్రీలత అక్క సుధారాణి ఇంటికి రెండు రోజుల కిందట టౌన్‌షిప్ నుంచి వెళ్లారు. ఉదయం పూజకు సమాయత్తమవుతుండగా ఆరోగ్య విషయంలో నలతగా ఉందని చెప్పడంతో ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. శనివారం ఉదయం 10గంటలకు స్టీల్‌ప్లాంట్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మధురవాడ: జాతీయరహదారిపై మారికివలస వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందాడు. పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయనగరం జిల్లా సాలూరు మండలం మిర్తివలసకు చెందిన మువ్వల భాస్కరరావు (26) ఎక్స్‌కవేటర్ డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఇతను మధురవాడ టైలర్స్‌కాలనీలో నివాసం ఉంటున్న సోదరుని ఇంటికి ఈనెల 2న వచ్చాడు. శుక్రవారం మారికివలసలో ఉంటున్న స్నేహితుడి వద్దకు వెళ్లి మధురవాడ వస్తుండగా అదేదారిలో వెళుతున్న లారీ ఇతని మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ప్రమాదంలో భాస్కరరావు మృతి చెందాడు.

తల్లి సంవత్సరికానికి వెళ్లి వస్తూ.. రోడ్డు ప్రమాదంలో కుమారుడి మృతి

అన్న పరిస్థితి విషమం..


రామచంద్రరావు(ఫైల్ ఫొటో)

భోగాపురం: విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని అక్కివరం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం స్కూటీని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నం విశాలక్షినగర్‌కు చెందిన అన్నదమ్ములు కిల్లంశెట్టి రామచంద్రరావు(35), కిల్లంశెట్టి జనార్ధనరావు కలసి తల్లి సంవత్సరికం చేసేందుకు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మాం వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని స్కూటీపై విశాఖ వస్తున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం అక్కివరం జంక్షన్ సమీపానికి వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ వీరిని ఢీకొంది. ప్రమాదంలో తమ్ముడు రామచంద్రరావు అక్కడకక్కడే మృతి చెందాడు. జనార్ధనరావు తీవ్రంగా గాయపడడంతో చికిత్స కోసం సుందరపేట సీహెచ్‌కి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో విజయనగరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రామచంద్రరావుకు వివాహం కాలేదు. భోగాపురం ఎస్ఐ తారకేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్టీల్‌ప్లాంట్ ఎస్ఎంఎస్-2లో పేలుడు

ఉద్యోగికి గాయాలు

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 4: విశాఖ ఉక్కు కర్మాగారంలోని స్టీల్ మెల్ట్‌షాప్ (ఎస్ఎంఎస్)-2లో శుక్రవారం తెల్లవారుజామున పేలుడు సంభవించింది. ప్రమాదంలో గొందేశి సత్తిబాబు అనే క్రేన్ ఆపరేటర్ గాయపడ్డాడు. వివరాలిలా వున్నాయి. లిక్విడ్ స్టీల్ స్లాగ్ (ఇనుము మరిగిన తరువాత పైన వుండే పొడి)ను డంప్ చేసేందుకు తెల్లవారుజామున 4.30 గంటలకు యార్డ్‌కు తీసుకువెళ్లారు. అయితే అత్యంత వేడిగా వుండే స్లాగ్ కింద వున్న నీటిపై పడడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో స్లాగ్ యార్డ్ ధ్వంసమైంది. యార్డ్ పైకప్పు, యంత్రసామగ్రి, రెస్ట్‌రూమ్ అద్దాలు ధ్వంసమయ్యాయి. గాయపడిన సత్తిబాబును ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఆందోళన చేపట్టిన ఉద్యోగులు

ఈ ప్రమాదం జరగడంతో విభాగంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల స్టీల్‌ప్లాంట్‌లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వీరికి మద్దతుగా కార్మిక సంఘ నాయకులు గంధం వెంకటరావు, పి.వి.రమణమూర్తి ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం విభాగం జనరల్ మేనేజర్‌తో సమావేశమయ్యారు. పూర్తి భద్రత కల్పిస్తామని, మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్మికులు ఆందోళన చేయడంతో కొంత సమయం ఉత్పత్తికి ఆటంకం కలిగింది.



యుద్ధ ప్రాతిపదికన చర్యలు

ప్రమాద వార్త తెలుసుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు 7 నుంచి 9 నెలల శిక్షణ

విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి, ఆగస్టు 4: ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ సివిల్, ఏఆర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 7 నుంచి 9 నెలల పాటు శిక్షణ ఉంటుందని నగర పోలీసు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈనెల 5న సాయంత్రం నాలుగు గంటలకు నగరంలోని పోలీస్ బేరాక్స్ వద్దనున్న ప్రధాన కార్యాలయానికి హాజరు కావాలని తెలిపారు. ఎంపిక ఉత్తర్వులను అందుకున్న అభ్యర్థులు ఈనెల 6న తమ జాయినింగ్ రిపోర్టును వారికి కేటాయించిన పీటీసీలో అందజేయాలని సూచించారు. కాగా అభ్యర్థులు రిపోర్టు చేసే సమయంలో రూ.4వేలు డిపాజిట్ చేయాలని సూచించారు.

రాష్ట్రపతికి ఏయూ జ్ఞాపిక బహూకరణ



రాష్ట్రపతి కోవింద్‌కు జ్ఞాపికను అందిస్తున్న వీసీ

ఎంవీపీకాలనీ: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను గురువారం సాయంత్రం ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. రాష్ట్రపతిగా నియమితులు కావడంపై అభినందనలు తెలియజేశారు. ఏయూ విశిష్టతను వివరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. వర్సిటీ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ గతంలో తాను ఒక పర్యాయం ఏయూను సందర్శించానని తెలిపారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో ఆచార్య బి.మోహనవెంకట్రామ్, కుమార్‌రాజా, ఉజ్వల్‌కుమార్‌ఘటక్ తదితరులు ఉన్నారు.

చిరస్మరణీయుడు బ్రౌన్ దొర

మహారాణిపేట: తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి బహుముఖ సేవలందించిన ఆనాటి బ్రిటీష్ అధికారి సీపీ బ్రౌన్ దొర చిరస్మరణీయులను ప్రముఖ సాహితీ ప్రముఖుడు డీవీ సూర్యారావు అన్నారు. బ్రౌన్ దొర ఈ గడ్డపై అడుగుపెట్టి 200 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం రామ్‌నగర్ లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్‌లో తెలుగు సూర్యుడు పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు, ఆంగ్ల భాషల మధ్య వారధిలాంటి నిఘంటువును సొంత ఖర్చులతో ముద్రించిన మహనీయుడని కొని యాడారు. బ్రౌన్ దొరను తెలుగు వారు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ జయదేవ్ విజయకుమార్, ఎన్‌కే మిశ్రా, సుబ్బారావు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి బ్యాంకులో అదనపు లాకర్లు



లాకర్లను ప్రారంభిస్తున్న బ్యాంకు చైర్మన్ రఘునాథరావు

విశాఖపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి) : ఖాతాదారుల సౌకర్యార్థం అక్కయ్యపాలెంలోని కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ప్రధాన లాకర్లు ఏర్పాటు చేశామని బ్యాంకు చైర్మన్ పి.రఘునాథరావు తెలిపారు. శుక్రవారం బ్యాంకు లాకర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారుల ఆదరాభిమానాలతో స్థాపించిన 18 ఏళ్లలో పలు జిల్లాల్లో 22 శాఖలను ఏర్పాటు చేసి మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ. 477 కోట్లు డిపాజిట్లుగాను, రూ.327 కోట్లు రుణాల మంజూరుతో మొత్తం రూ.804 కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రానున్న కాలంలో మరిన్ని శాఖలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు అదనపు సౌకర్యాలను కల్పించాలన్న ఉద్దేశంతోనే ప్రస్తుతం ఉన్న లాకర్లతోపాటు అదనంగా లాకర్లును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్ కిషోర్, చీఫ్ మేనేజర్లు వైబీటీ సుందరరావు, పి.వీరభద్రరావు, వీఆర్వో జీవీఎస్ శివప్రకాష్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ అధినేత జగన్‌పై ఫిర్యాదుల వెల్లువ



ఏసీపీ రామ్మోహన్‌రావుకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

గాజువాకటౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిపై గాజువాక టీడీపీ నాయకులు కాకి గోవిందరెడ్డి, వెన్నెల ఈశ్వరరావులు సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న ముఖ్యమంత్రిని కాల్చిచంపాలని ప్రేరేపించడం చట్టరీత్యా నేరమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో నాయకులు చట్టి గోపి తదితరులు ఉన్నారు.


న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో..

పెదగంట్యాడ: వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకోవాలంటూ టీడీపీ నేతలు శుక్రవారం న్యూపోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నంద్యాలలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి హింసను ప్రేరేపించేటట్లు వ్యవహరించిన జగన్‌మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలంటూ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసినవారిలో ప్రసాదుల శ్రీనివాసరావు, పులి వెంకటరమణారెడ్డి, విద్యప్పు కొండబాబు, పప్పు రాజారావు, అనంత్, రామునాయుడు, రమేష్, విశ్వనాథరాజు, పెరుమాళ్ల తదితరులు ఉన్నారు.

వ్యంగ్యం... సందేశం

- సామాజిక సమస్యలపై గీతలతో వాత
- కార్టూనిస్ట్ పి.వి.రామశర్మ ప్రత్యేకత ఇది
- వృత్తి బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి... ప్రవృత్తి ఆర్ట్
- మూడున్నర దశాబ్దాలుగా వందల కార్టూన్లు
- అవార్డులు, రివార్డులు ఆయన ప్రతిభకు కొలమానాలు

వందమాటల్లో చెప్పగలిగే వ్యంగ్యోక్తిని ఒక్క కార్టూన్‌తో వెల్లడించి కడుపుబ్బా నవ్వించవచ్చు. కార్టూన్ అంటేనే హాస్యం, వ్యంగ్యం. కార్టూనిస్టుల్లో చాలామంది హాస్యపూరిత కార్టూన్లకే ప్రాధాన్యం ఇస్తుంటారు. నగరానికి చెందిన పి.వి.రామశర్మది మాత్రం భిన్నమైన శైలి. ప్రొఫెషనల్ కార్టూనిస్ట్‌గా హాస్యం, వ్యంగ్యానికి ప్రాధాన్యం ఇస్తూనే సామాజిక కోణాన్ని స్పృశించి సమాజానికి ఓ సందేశాన్ని పంపే ప్రయత్నం చేయడం ఆయన ప్రత్యేకత.





కార్టూనిస్ట్ పి.వి.రామశర్మ

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

నవ్విస్తూ ఆలోచింపజేసే విమర్శ నాత్మక సందేశం అందించడం పి.వి. రామశర్మ కార్టూన్‌ల ప్రత్యేకత. 37 ఏళ్ల క్రితం ఆసక్తిగా ప్రారంభించిన ప్రవృత్తిని అభిరుచిగా మార్చుకుని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు ఈ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు అందుకున్న పలు అవార్డులు, రివార్డులు ఆయన ప్రతిభకు సాక్ష్యాలు. ఏ సంస్థ పోటీపెట్టినా ముందుండే రామశర్మ భవిష్యత్తులో ఏదైనా పత్రిక, మేగజైన్‌కు రెగ్యులర్ కార్టూనిస్ట్ కావాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నారు. కార్టూనిస్ట్‌గా ఆయన జీవన ప్రస్థానాన్ని ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

సరదాగా మొదలై...

బాల్యం నుంచి కార్టూన్‌లు వేయడం ఇష్టం. డిగ్రీలో ఉండగా మరింత ఆసక్తి పెరిగింది. బయాలజీ, జువాలజీ రికార్డుల్లో బొమ్మలు వేసినప్పుడు టీచర్లతోపాటు సహచరులు కూడా ఎంతగానో మెచ్చుకునే వారు. దీంతో కార్టూన్లు వేయాలన్న ఆలోచన వచ్చింది. అయితే కుటుంబ అవసరాలు, అప్పటి పరిస్థితులు ఉద్యోగంవైపు అడుగులు వేసేలా చేశాయి. కానీ మనసు కార్టూన్లపైనే ఉండేది. 1975లో బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగంలో చేరినప్పటికీ ఖాళీ దొరికితే పెన్ను, పేపర్ పట్టుకుని బొమ్మలు గీస్తుండేవాడిని. 1980 నుంచి కార్టూన్లు వేసేందుకు కొంత సమయాన్ని కేటాయించడం మొదలుపెట్టాను. బీఎస్ఎన్ఎల్ వాణిజ్య విభాగానికి ఏడేళ్లపాటు కార్టూన్లు వేశాను.



వ్యంగ్యంతోపాటు సామాజిక కోణం

కార్టూన్ అంటేనే వ్యంగ్యోక్తితో కూడిన హాస్యం. అతి కొద్దిమంది మాత్రమే సామాజిక అంశాలపై సందేశాన్ని ఇచ్చేలా కార్టూన్లు వేస్తుంటారు. నా కార్టూన్లు అటువంటి కోవకు చెందినవే. ప్రస్తుత సామాజిక అంశాల ప్రాతిపదికనే నా కార్టూన్లు ఉంటాయి. ప్రధానంగా సమాజంలో వచ్చిన మార్పులు, జీవన విధానం, కుటుంబ వ్యవస్థ, దురలవాట్లు, వ్యవస్థీకృత మార్పులతో వస్తున్న సమస్యలు, టెక్నాలజీ అతి వినియోగం వల్ల కలుగుతున్న ఇబ్బందులు, ఐటీ ఉద్యోగుల కష్టాల వంటి సామాజిక సమస్యలను ప్రస్తావిస్తుంటాను. సబ్జెక్టు, సమాజంపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఒక్కో కార్టూన్ వేసేందుకు అర గంట నుంచి రెండు గంటల సమయం పడుతుంది. పేపర్, టీవీల్లో వచ్చినవి, ఇతరులతో మాట్లాడినప్పుడు భిన్నంగా ఉంటే నోట్ చేసుకుంటాను. అందులో నుంచే కార్టూన్లను గీస్తాను. ఇప్పటి వరకు వందలాది కార్టూన్లు వేయడంతోపాటు 30 వరకు కథలు రాశాను.



విశాఖలో అవార్డు అందుకుంటూ...





ఎన్నో అవార్డులు

రాష్ట్ర స్థాయి కార్టూన్ల పోటీల్లో ఇప్పటి వరకు ఎన్నో అవార్డులు అందుకున్నాను. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో పనిచేసిన ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ కంబాల జ్ఞాపకార్థం నిర్వహించిన కార్టూన్స్ పోటీల్లో 2017 ఏడాదికిగాను పదివేల నగదు బహుమతి, హాస్యానందం సంస్థ ఏటా అందించే తలిశెట్టి రామారావు కార్టూన్స్ అవార్డు పోటీల్లో విశిష్ట బహుమతితో పాటు ఇదే సంస్థ అందించిన మరో నాలుగు అవార్డులు అందుకున్నాను. ఇప్పటి వరకు పలు పత్రికల్లో అడపాదడపా కార్టూన్లు ముద్రితమవుతున్నప్పటికీ ప్రతిరోజూ ఓ కార్టూన్ ముద్రితమయ్యే స్థాయికి వెళ్లాలన్నది నా కోరిక. ప్రధాన పత్రిక, లేదా మ్యాగజైన్‌కు కార్టూన్లు వేయాలనే ప్రయత్నంలో ఉన్నాను. సామాజిక సమస్యలపై సీరియల్‌గా స్టోరీ రాయాలని అనుకుంటున్నాను. బాపూ, జయదేవ్ కార్టూన్స్ అంటే చాలా ఇష్టం. విమర్శ కంటే వ్యవస్థీకృత లోపాలపైనే ఎక్కువ దృష్టిసారిస్తుంటాను.



తనికెళ్ల భరణి, గుండు హనుమంతరావు చేతుల మీదుగా 'హాస్యానందం' అవార్డు

ఎన్నో పత్రికల్లో ప్రచురితం

ఇప్పటి వరకు మన రాష్ట్రంలోని పలుపత్రికల్లో కార్టూన్లు ముద్రించారు. ప్రధానంగా ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్ర ప్రభ, నవ్య, స్వాతి, యువ, విజయ వంటి మాసపత్రికల్లో నా కార్టూన్లు ముద్రితమయ్యాయి. పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ కార్టూనిస్ట్‌గా అవార్డులు, రివార్డులు అందుకున్నాను. హాస్యానందం మ్యాగజైన్, గో తెలుగు.కామ్‌లో నేను రాసిన కథలు, కార్టూన్లు తరచూ ప్రచురితమవుతుంటాయి.

బతుకు 'బండి'



వెతల జీవితంలో బతుకు బండిపై ప్రయాణం
ఆకలి దప్పులు తీరాలంటే తప్పదు జీవన సమరం
విధాత రాసిన మా జీవిత చక్రం
కాకూడదు మా బిడ్డలకు శాపం

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

విస్తరణ దిశగా విమానాశ్రయం



పెరుగుతున్న సర్వీసులు, ప్రయాణికులు

- రెండేళ్లలో రెట్టింపైన రాకపోకలు
- కార్గో హ్యాండింగ్‌లోనూ గత కొన్నేళ్లుగా గణనీయమైన వృద్ధి
- అంతర్జాతీయ సర్వీసుల ప్రారంభంతో మరింత డిమాండ్
- జాతీయ స్థాయిలోనూ ప్రధాన కేంద్రాలకు సర్వీసులు
- అందుకు అనుగుణంగా సదుపాయాలు
- రన్‌వే స్టాండ్‌లతోపాటు టెర్మినల్ విస్తరణ పనులు



నవ్యాంధ్రలో ఇప్పుడు ప్రధాన నగరం విశాఖ. స్మార్ట్ సిటీగా ఎంపికయ్యాక జాతీయ స్థాయిలో నగరం ప్రత్యేక తను సొంతం చేసుకుంది. పారిశ్రామిక నగరంగా ఇప్పటికే పేరు సొంతం చేసుకోవడం, తాజాగా పర్యాటక స్వర్గధామంగా అలరారుతుండడంతో వివిధ అవసరాల నిమిత్తం నగరాన్ని సందర్శించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వీరిలో విమానాల్లో రాకపోకలు జరిపే వారి సంఖ్య అధికంగా ఉండడంతో విమానాశ్రయానికి తాకిడి ఎక్కువైంది. పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా ఎయిర్‌పోర్టు అథారిటీ (విమానయాన సంస్థ) సదుపాయాల కల్పన దిశగా అడుగులు వేస్తోంది. ఓ వైపు పెరుగుతున్న విమానాల సంఖ్యకు అనుగుణంగా రన్‌వే స్టాండ్‌లు పెంచడంతోపాటు టెర్మినల్ భవనంలోనూ సదుపాయాల పెంపుపై దృష్టిసారించింది.

ఎన్ఏడీ జంక్షన్ : అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ విమానాశ్రయం మరోసారి విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఒకసారి విస్తరణ పనులు చేపట్టగా మరోసారి విస్తరించే ప్రయత్నం జరుగుతోంది. స్మార్ట్ సిటీగా అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో వివిధ అవసరాల నిమిత్తం నగరానికి వచ్చే వారి సంఖ్య క్రమేపీ పెరుగుతూ వస్తోంది. పర్యాటక కేంద్రంగానూ పేరు సొంతం చేసుకోవడంతో సందర్శకుల సంఖ్య ఎక్కువయ్యింది. ప్రయాణికుల అవసరాల మేరకు ఆయా విమానయాన సంస్థలు సర్వీసులను పెంపుదల చేస్తుండడంతో అందుకు అనుగుణంగా విమానాశ్రయంలో సదుపాయాలు పెంచే లక్ష్యంతో వైమానిక శాఖ అడుగులు వేస్తోంది. విమాన ప్రయాణ చార్జీలు గణనీయంగా తగ్గడంతో మధ్యతరగతి ప్రజలు కూడా విమాన సర్వీసులు ఉపయోగించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో సహజంగానే ప్రయాణికుల సంఖ్య పెరిగి తదనుగుణంగా సర్వీసుల సంఖ్య పెరుగుతోంది. దీంతో విమానాశ్రయ విస్తరణ పనులు అవశ్యంగా మారాయి. విమానయాన సంస్థ ఆ దిశగా అడుగులు వేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేసి కొంత మేర పనులు కూడా చేపట్టింది. ప్రస్తుతం విమానాశ్రయంలో సదుపాయాలు, ప్రయాణికుల సంఖ్య, విస్తరణ ఆలోచనలపై అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.



అంకెల్లో ఇలా..


నగరం నడిబొడ్డున అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో ఉన్న విశాఖ విమానాశ్రయం 350 ఎకరాల్లో విస్తరించి ఉంది. గతంలో ఉన్న పాత టెర్మినల్ భవనాన్ని నేవీకి అప్పగించి నూతన టెర్మినల్ భవనాన్ని నిర్మించి 2009లో ప్రారంభించారు. ప్రస్తుతం ఈ టెర్మినల్ భవనం ప్రాంగణంలో మూడు పార్కింగ్ బేలు ఏర్పాటు చేయగా ఒకటి కార్ల కోసం కేటాయించారు. ఇందులో 290 కార్లు ఒకేసారి నిలుపుకొనే సదుపాయం ఉంది. మరొకటి వీవీఐపీ, వీఐపీల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించారు. ఇక్కడ 34 వాహనాలు నిలుపుకొనే సదుపాయం ఉంది. మరొక బేను ద్విచక్ర వాహనాలు పార్క్ చేసుకునేందుకు కేటాయించారు.

నూతన టెర్మినల్ భవనంలో ఉన్న సౌకర్యాలు

ఇరవై చెక్ ఇన్ కౌంటర్లు

- ఒక సెల్ఫ్ చెక్ ఇన్ కౌంటర్
- పదకొండు ఇమ్మిగ్రేషన్ కౌంటర్లు. ఇందులో ఐదు వచ్చేవారికి (అరైవల్), ఆరు వెళ్లే వారికి (డిపార్చర్).
- తొమ్మిది కస్టమ్స్ కౌంటర్లుండగా ఎనిమిది అరైవల్, ఒకటి డిపార్చర్ కౌంటర్ ఉంది.
- ఏడు సెక్యూరిటీ కౌంటర్లుండగా నాలుగు జాతీయ, అంతర్జాతీయ సర్వీసుల కోసం ఉపయోగిస్తున్నారు.
- రెండు ఎక్స్‌రే స్కానర్లు ఉన్నాయి.
- నాలుగు ఏరో బ్రిడ్జిలు ఉండగా మూడు అందుబాటులో ఉన్నాయి. ఒకటి నిర్మాణ దశలో ఉంది.
- ఎనిమిది విమానాలు నిలుపుకొనే స్టాండ్‌లు, మూడు రిమోట్ బేలు అందుబాటులో ఉన్నాయి.
- వీటికి అదనంగా దుకాణాలు, రెస్టారెంట్లు, చైల్డ్‌కేర్ సెంటర్ వంటివి అందుబాటులో ఉన్నాయి.





విస్తరణ ప్రతిపాదనలూ ఉన్నాయి

దేశీయంగా, అంతర్జాతీయంగా విమానరాకపోకల సంఖ్య పెరగడం, ప్రయాణికుల స్పందన బాగుండడంతో అవసరం మేరకు సదుపాయాలు కల్పించే లక్ష్యంతో విమానాశ్రయాన్ని విస్తరించాలన్న ప్రతిపాదన కూడా ఉంది. అవసరాలను ప్రతిపదికగా తీసుకుని ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సదుపాయాలకు అదనంగా మరో పదివేల చదరపు మీటర్ల మేర విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే బేస్ నిర్మాణం పనులు దాదాపు పూర్తయ్యాయి ఏప్రాన్ విస్తరణ, అదనపు బేల నిర్మాణం పూర్తయింది. ఆగస్టు నెలాఖరు నుంచి వీటి వినియోగం అందరికీ అందుబాటులోకి రానుంది. విమానాలను రాత్రి వేళల్లో నిలుపుకొనే సౌకర్యం కూడా అందుబాటులోకి వచ్చింది.



దేశీయంగా సర్వీసులు

దేశంలోని ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, అహ్మదాబాద్, కోయింబత్తూర్, చెన్నై, రాయపూర్, హైదరాబాద్, బెంగళూరు, పోర్టుబ్లెయిర్, భువనేశ్వర్, విజయవాడ, తిరుపతి, కొచ్చి, వడోదర, రాయిపూర్ ప్రాంతాలకు విశాఖ నుంచి పలు సంస్థలు విమానాలు నడుపుతున్నాయి. త్వరలో మరిన్ని నగరాలు, పట్టణాలకు సర్వీసులు నడిపేందుకు కొన్ని సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.

త్వరలోనే విస్తరణ పనులు



విమానాశ్రయం విస్తరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. దశల వారీగా పనులను చేపడుతున్నాం. బేస్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మిగిలిన వాటికి టెండర్ల ప్రక్రియ నడుస్తోంది. త్వరలో ఈ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభం కానున్నాయి. విస్తరణ పనులు పూర్తయితే మరిన్ని సౌకర్యాలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయి.

- ప్రకాష్‌రెడ్డి, ఎయిర్ పోర్టు డైరెక్టర్

అంతర్జాతీయ సర్వీసులు

అంతర్జాతీయ స్థాయిలో దుబాయ్, సింగపూర్, మలేషియా, శ్రీలంక ప్రాంతాలకు విశాఖ నుంచి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా జెడ్డా, బ్యాంకాక్, చికాగో తదితర ప్రాంతాలకు విమానాలు నడిపేందుకు పలు సంస్థలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాయి.

కార్గో హ్యాండ్లింగ్ ఇలా

సంవత్సరం	కార్గో(టన్నులు)	పెరుగుదల%
2010-11	1107	+18
2011-12	1046	-5.5
2012-13	1644	+57.2
2013-14	1823	+10.9
2014-15	2812	+54.3
2015-16	2960	+5.2
2016-17	4708	+5.9

పెరుగుతున్న ప్రయాణికులు

సర్వీసులు, సదుపాయాలు పెరగడంతో విశాఖ విమానాశ్రయం నుంచి రాకపోకలు జరిపే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2014-15తో పోల్చితే 2015-16లో ప్రయాణికుల సంఖ్య పెరుగుదల 64 శాతం వరకు ఉందంటే స్పందన అర్థం చేసుకోవచ్చు. విమాన సర్వీసుల సంఖ్య కూడా 46.3 శాతం పెరుగుదల ఉంది. కార్గో హ్యాండింగ్ కూడా సంతృప్తికరంగా సాగుతోంది.

ప్రయాణికుల సంఖ్య ఇలా

సంవత్సరం	సంఖ్య	పెరుగుదల శాతం
2010-11	7,11,566	+ 12.8
2011-12	9,58,160	+ 34.7
2012-13	10,37,608	+ 8.3
2013-14	10,12,522	- 2.4
2014-15	10,99,480	+ 8.6
2015-16	18,04,634	+ 64.1
2016-17	23,58,029	+ 30.7



టెర్మినల్ విస్తరణ కూడా

టెర్మినల్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ప్రణాళిక రూపొందించి టెండర్లను ఆహ్వానించారు. చెక్‌ఇన్ కౌంటర్లు ప్రస్తుతం 20 ఉండగా మరో ఆరు నూతనంగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అదేవిధంగా అరైవల్, డిపార్చర్ కౌంటర్లు, ఎస్కలేటర్లు, సెక్యూరిటీ చెకింగ్ కౌంటర్లు దాదాపు 50 శాతం వరకు పెరగనున్నాయి.

విమాన రాకపోకల సంఖ్య

సంవత్సరం	సర్వీసులు	పెరుగుదల%
2010-11	11,785	+2.4
2011-12	15,488	+31.4
2012-13	15,129	-2.3
2013-14	11,008	-27.5
2014-15	11,445	+4.0
2015-16	16,739	+46.3
2016-17	19,550	+16.8

సినిమా గైడ్



- **నక్షత్రం :** శ్రీ వెంకటేశ్వర, విమ్యాక్స్-1, సంగం, శ్రీరామా, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **దర్శకుడు :** శ్రీకన్య, విమ్యాక్స్-2, కామేశ్వరి, సత్యం (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)
- **వాసుకి :** పరమేశ్వరి (కంచరపాలెం),
- **గ్రీన్‌కార్డ్ :** గోకుల్ (మ్యాట్నీ, సెకెండ్‌షో)
- **వశం :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు


ధరలు	(కిలో/ రూ.ల్లో)		
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	34
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటాల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	24
బరబాటి	24	ఉల్లిపాయలు (దేశీవాళి)	20
బీన్స్	50	టమాటా	46
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	42
వంకాయలు (తెలుపు)	28	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	30	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	18	దేవుడు చిక్కుడు	80
క్యాబేజీ	13	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	14	వెల్లుల్లి	55
కాప్సికమ్	46	కాలీఫ్లవర్	30
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	42
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	40
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	75.00	75.00
విత్ స్కిన్	105.00	120.00
స్కిన్ లెస్	124.00	130.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	320
విజయనగరం	324
శ్రీకాకుళం	324

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

రావలమ్మపాలెంలో హత్య


- చెత్త విషయంలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ
- మృతుడిది అచ్యుతాపురం మండలం జంగులూరు

సబ్బవరం రూరల్, ఆగస్టు 4 : మండలంలోని రావలమ్మపాలెంలో ఇరు కుటుంబాల మధ్య తలెత్తిన వివాదం గురువారం అర్ధరాత్రి ఒక వ్యక్తి హత్యకు దారితీసింది. తన కుమార్తెను ఎందుకు దూషించారని అడిగినందుకు పక్కనే వుంటున్న మరో కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అతనిపై దాడి చేసి హతమార్చారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి.

విజయనగరం జిల్లా వేపాడ మండలం బల్లంకి గ్రామానికి చెందిన లంక అప్పలనాయుడు (60), అతడి భార్య వరలక్ష్మి, కుమారుడు అప్పారావు (40), కోడలు చిన్నమ్మలు (35) రావలమ్మపాలెం గ్రామంలో వుంటున్నారు. వీరు అదే గ్రామంలో జక్కాన సూర్యనారాయణ వద్ద కొంతకాలంగా నౌకరీ పని చేస్తున్నారు. సూర్యనారాయణకు చెందిన ఇంట్లో ఒక పోర్షన్‌లో ఈ కుటుంబం నివాసం వుంటోంది. అదే ఇంట్లో మరో పోర్షన్‌లో అచ్యుతాపురం మండలం జంగులూరు గ్రామానికి చెందిన లాలం శ్రీనివాసరావు (40), భార్య సత్యవతి, కుమార్తె మౌనిక (16), కుమారుడు (14) మూడేళ్లుగా అద్దెకు వుంటున్నారు. శ్రీనివాసరావు ఎక్స్‌కవేటర్ ఆపరేటర్‌గా, సత్యవతి అచ్యుతాపురంలోని బ్రాండెక్స్ కంపెనీలో పనిచేస్తున్నారు. వీరి కుమార్తె ఇంటర్ ద్వితీయ సంవత్సరం, కుమారుడు అచ్యుతాపురంలోని వసతిగృహంలో వుంటూ తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఈ ఇరు కుటుంబాల మధ్య కొన్ని రోజులుగా చెత్తా చెదారం, మురుగు నీరు తదితర విషయాల్లో స్పర్ధలు ఏర్పడి తరచూ మాటల యుద్ధం జరిగేది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి శ్రీనివాసరావు కుమార్తె మౌనిక మాత్రమే వారి ఇంట్లో వున్న సమయంలో అప్పలనాయుడు, భార్య వరలక్ష్మి, కోడలు చిన్నమ్మలు ఆమెను ఉద్దేశించి దుర్భాషలాడారు. ఈ విషయాన్ని కొంతసేపటి తర్వాత ఇంటికి వచ్చిన తండ్రి శ్రీనివాసరావుకు మౌనిక వివరించింది. దీంతో అప్పల నాయుడు, వరలక్ష్మి, చిన్నమ్మలను శ్రీనివాసరావు నిలదీశాడు. దీనిపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కొంతసేపటి తర్వాత..స్నానానికి ఉపక్రమిస్తున్న శ్రీనివాసరావు పైకి అప్పలనాయుడు కుటుంబ సభ్యులు రాయి విసిరారు. తలకు తగిలి గాయమై శ్రీనివాసరావు కింద పడిపోగా అప్పల నాయుడు, వరలక్ష్మి, అప్పారావు, చిన్నమ్మలు అతడిపై దాడి చేసి కొట్టారు. అక్కడే ఉన్న మౌనిక భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీసి తన తండ్రిని చంపి వేస్తున్నారంటూ ఇరుగుపొరుగు వారిని తీసుకొచ్చింది. కొన ఊపిరితో వున్న శ్రీనివాసరావును స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. గురువారం రాత్రి విధుల నుంచి వచ్చిన మృతుడి భార్య సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు నలుగురిని అనకాపల్లి సీఐ జి.రామచంద్రరావు, ఎస్ఐ టి.మల్లేశ్వరరావు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం సీఐ, ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంటికి పెద్ద దిక్కు మృతిచెందడంతో శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల తమకు దిక్కెవరంటూ రోదిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీనివాసరావు మృతదేహం





హత్యకు ఉపయోగించిన రాయి, రోదిస్తున్న శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు

చోరీ కేసులో నిందితురాలి అరెస్టు

- మూడు తులాల నల్లపూసల హారం, బంగారు కాసు స్వాధీనం



.విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ అర్జున్, (వెనుక) నిందితురాలు నాగమణి

తాటిచెట్లపాలెం : ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ వద్ద మూడు తులాల బంగారు నల్లపూసల హారం, వరలక్ష్మీ బంగారు కాసు చోరీ చేసిన మహిళ ను అరెస్టు చేసినట్టు వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ లంకా అర్జున్ తెలిపారు. శుక్రవారం కంచరపాలెం ఆయన విలేఖరులకు కేసు వివరాలను తెలిపారు. కురుపాం మార్కెట్‌లో బంగారం కొనుగోలు చేసి ఆటోలో వెళుతున్న ఎన్.కృష్ణవేణి మర్రిపాలెం 104 ఏరియా వద్ద దిగారు. ఇంటికి వెళ్లి చూసేసరికి తన బ్యాగ్ కింద బాగం బ్లేడుతో కోసి వుంది. అందులో ఉన్న మూడు తులాల నల్లపూసల హారం, బంగారు కాసు కనిపించలేదు. దీంతో ఆమె ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పాత నేరస్థురాలైన నాగలూరి నాగమణిని విచారించగా తానే చోరీ చేసినట్టు అంగీకరించింది.

విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన నాగమణి గతంతో ఆటోలో ప్రయాణిస్తూ మహిళల బ్యాగులో నుంచి నగదు, బంగారం చోరీ చేసిన సంఘటనలు వున్నాయని టూ టౌన్, కొత్తవలస పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉన్నాయని ఏసీపీ తెలిపారు. నిందితురాలి నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. విలేఖరుల సమావేశంలో క్రైం సీఐ పి.సూర్యనారాయణ, ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్, ఎస్.ఐ.రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నగర వాసి మృతి

శ్రీకాకుళం జల్లా నందింగాం వద్ద దుర్ఘటన

నందిగాం : శ్రీకాకుళం జిల్లాలోని నందిగాం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం కల్వర్టును కారు ఢీకొన్న ప్రమాదంలో నగరానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి.

విశాఖపట్నంలోని సుజాతనగర్ పాపయ్యరాజుపాలేనికి చెందిన మదన్‌కుమార్ (37) హైదరాబాద్‌లోని సిరామిక్స్ కంపెనీలో ఏరియా మేనేజర్‌గా పని చేస్తున్నారు. అతను శుక్రవారం కారులో ఇచ్ఛాపురం బయలుదేరారు. శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం పెద్దలవునిపల్లి సమీపంలో జాతీయరహదారిపై గల కల్వర్టును కారు బలంగా ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నుజ్జునుజ్జయిపోగా కారులో ఇరుక్కున్న మదన్‌కుమార్ మృతదేహాన్ని హైవే అంబులెన్స్, స్థానిక పోలీసులు శ్రమించి బయటకు తీశారు. సంఘటనా స్థలాన్ని కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్ వివేకానంద, నందిగాం ఎస్ఐ వి.సత్యనారాయణ సందర్శించారు. అనంతరం రహదారిపై ఉన్న వాహనాన్ని తప్పించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనా స్థలంలో మృతదేహం



మదన్‌కుమార్ (ఫైల్)



కల్వర్టుకు ఢీకొని నుజ్జయిన కారు

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఐదేళ్ల జరిమానా

విశాఖపట్నం-లీగల్ : ముక్కుపచ్చలారని పసికందు పై సభ్య సమాజం సిగ్గు పడేలా లైంగిక దాడికి యత్నించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ శుక్రవారం మహిళా కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. గోపాలపట్నంలోని లక్ష్మినగర్‌కు చెందిన కె.రాధాకృష్ణ (25) ఓ బస్సు డ్రైవర్‌గా పని చేసేవాడు. అతడి ప్రవర్తన సరిగా లేకపోవడంతో సదరు యజమాని ఉద్యోగం నుంచి తప్పించారు. అయినప్పటికీ అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో 2011, ఆగష్టు 30న పాఠశాల నుంచి ఇంటికి బస్సులో వెళుతుండగా అదే బస్సులో ప్రయాణం చేస్తున్న రాధాకృష్ణ బాలిక పక్కనే కూర్చున్నాడు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో చిన్నారి తీవ్రంగా కలతకు గురై ఇంటికి చేరింది. ఇంటికి చేరేసరికి బాలిక మానసికంగా ఆందోళనగా ఉండడంతో పాటు అస్వస్థతకు గురవడంతో అనుమానం వచ్చిన తల్లి ఆరా తీయగా విషయం తెలిసింది.

దీంతో నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయస్థానం విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడిపై పై విధంగా న్యాయమూర్తి శిక్ష విధించారు.

చెత్తకుండీలో పసికందు మృతదేహం



మహారాణిపేట : అంగటి దిబ్బలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న చెత్త కుండీలో మూడు, నాలుగు రోజుల పసికందు మృతదేహం కనిపించింది. శుక్రవారం తెల్లవారు జామున స్థానికులు గమనించి మహారాణిపేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి చిన్నారి ప్రాణాలు ఉందనే ఉద్దేశంతో 108 వాహనాన్ని రప్పించారు. ఆ సిబ్బంది వచ్చి పరిశీలించి పసికందు మృతి చెందినట్టు నిర్ధా రించారు. దీంతో పోలీసులు పసికందును తరలించారు.

కాగా, సమీపంలోని ఏదైనా ఆస్పత్రిలో మృతి చెందిందే ఇలా నిర్లక్ష్యంలా పడేశారా? లేదా ఎవరైనా పసికందు పుట్టిన విషయాన్ని గుప్తంగా ఉంచే యత్నంలో ఇలా పడేశారా? అని పలువురు చర్చించుకుంటున్నారు.

జీఎస్టీ అమలుపై కేంద్రం ఆరా

ప్రతి డివిజన్‌కు పరిశీలకుడిగా సీనియర్ అధికారి

వాహనాల తనిఖీలకు రంగంలోకి పన్నుల విభాగం

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

జీఎస్టీ అమలులోకి వచ్చి నెల రోజులైంది. కొత్త చట్టం అమలు తీరు తెన్నులపై కేంద్రం ఆరా తీస్తున్నది. చట్టం అమలులో ఆచితూచి వ్యవహరించాలని రాష్ట్రాలకు స్పష్టం చేసిన కేంద్రం, వ్యాపారుల నుంచి వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడుతున్నది. జీఎస్టీ అమలు తరువాత వ్యాపారులు, ప్రజలు నుంచి స్పందన తెలుసుకునే యత్నిస్తున్నది. చట్టం అమలు తరువాత ధరలు తగ్గాయా? తగ్గితే ఏయే వస్తువులపై ప్రభావం వుంది? పాత ధరలకే అమ్ముతున్నారా? జీఎస్టీ పేరిట అదనంగా పన్నులు విధిస్తున్నారా? అనే కోణంలో వివరాలు సేకరణపై దృష్టి సారించింది.

ఇప్పటి వరకు కేంద్రం, రాష్ట్రం వేర్వేరుగా పన్నులు వసూలు చేసే విధానం నుంచి ఒకే పన్ను విధానం అమలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర అధికారులు సమన్వయం వ్యవహరిస్తే తప్ప జీఎస్టీ అమలు సాధ్యంకాదని కేంద్రం గుర్తించింది. చట్టం అమలులోకి వచ్చి నెల రోజులు పూర్తియిన నేపథ్యంలో జిల్లాల్లో జీఎస్టీ అమలుపై డివిజన్‌ల వారీగా సీనియర్ అధికారుల్ని పరిశీలకులగా నియమించింది. ఎన్నికల సమయంలో కేంద్ర పరిశీలకులు మాదిరిగానే ప్రస్తుత పరిశీలకులు పూర్తిగా కేంద్రం పరిధిలో పని చేస్తున్నారు. తమకు కేటాయించిన డివిజన్‌లో సెంట్రల్ ఎక్సైజ్, రాష్ట్ర పన్నుల విభాగం అధికారులు, వ్యాపారుల నుంచి అన్ని రకాల సమాచారం తీసుకునే బాధ్యత పరిశీలకులదే. సెంట్రల్ ఎక్సైజ్, రాష్ట్ర పన్నుల విభాగం నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్న పరిశీలకులు మరింత



సమాచారం కోసం నగరంలో వ్యాపార వర్గాలను కలుస్తారు.

రాష్ట్ర పన్నుల విభాగం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విశాఖ డివిజన్ అధికారులు బుధవారం నుంచి వాహనాల తనిఖీలకు శ్రీకారంచుట్టారు. చెక్‌పోస్టులు ఎత్తివేత నేపథ్యంలో బిల్లులతో సరుకు రవాణా చేస్తున్నారా? లేదా? అనేది తెలియడం లేదు. ఒకే పన్నుతో ప్రస్తుతం దేశంలో ఒక చోట నుంచి మరో చోటకు సరుకు తీసుకెళ్లే వెసులుబాటు కలిగింది. అయితే పన్నులు చెల్లింపులకు సంబంధించి వే బిల్లులు, ఇన్ వాయిస్‌లతో సరుకు రవాణా చేస్తున్నారా? అనేది తనిఖీలు చేయాలని ఆదేశాలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో విశాఖ డివిజన్‌లో ఎనిమిది సర్కిళ్ల నుంచి అధికారులకు తనిఖీల బాధ్యతలు అప్పగించారు. బుధవారం నుంచి తనిఖీ బాధ్యత గాజువాక సీటీవో (అసిస్టెంట్ కమిషన్‌గా హోదా మారింది) తీసుకున్నారు. తనిఖీలకు అధికారులు నేతృత్వం వహించాలే తప్ప కిందిస్థాయి సిబ్బందికి బాధ్యతలు అప్పగించవద్దని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సిబ్బందితో కలిసి నగరంలో పలు చోట్ల వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లోసరుకు రవాణా వాహనంతో పాటు ఇన్‌వాయిస్‌లు ఉన్నట్టు గుర్తించారు. అయితే ఎవరి వద్ద వే బిల్లులు లేవు. జీఎస్టీ అమలు తరువాత నెల రోజుల నుంచి నిలిపి వేసిన వే బిల్లులు మంగళవారం నుంచి పునరుద్ధరించారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అయితే సర్వర్ డౌన్ కావడంతో వే బిల్లులు జనరేట్ కాలేదు. ఇదే విషయం కొందరు వాహన డ్రైవర్లు తనిఖీ అధికారులకు నివేదించారు. ఈ నెల నాలుగు నుంచి వే బిల్లులు జనరేట్ అవుతాయని ఉన్నతాధికారులు తాజాగా సమాచారం అందించారు. అయితే దీనికి ఇంకా మరింత సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇదిలావుండగా నగరంలో వ్యాపార వర్గాలను జీఎస్టీపై ఇంకా అవగాహన పెంచడానికి రాష్ట్ర పన్నుల విభాగం సదస్సులు నిర్వహిస్తోంది. వారానికి కనీసం రెండు మూడు సదస్సులు నిర్వహించడం ద్వారా వ్యాపారుల్లో సందేహాలు నివృత్తి చేసే ప్రయత్నం చేస్తున్నది. జీఎస్టీ అమలులో ప్రధానంగా రిటర్న్‌ దాఖలు ప్రధాన సమస్యగా వ్యాపారులు చెబుతున్నారు. రిటర్న్‌ దాఖలుకు వచ్చేనెల వరకు సమయంవున్నందున ఇబ్బందులు తమ దృష్టికి తీసుకురావాలని పన్నుల విభాగం అధికారులు సూచిస్తున్నారు.

... మొదటి పేజీ తరువాయి

స్థాయిలో ఒత్తిళ్లు వచ్చినా నిబంధనలు అంగీకరించకపోతే మొహమాటం లేకుండా 'నో' చెప్పేస్తున్నారు. 'కుదరదండి...అలా చేయలేము' అని వచ్చిన వారి ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నారు. ఇలా తిప్పి పంపిన కేసుల్లో మాజీ ఐఏఎస్ అధికారులు, అధికార పార్టీకి చెందిన నాయకులు కూడా వుండడం గమనార్హం.

కుదరదండి.. అలా చేయలేం

పూర్వ ఐఏఎస్‌కు ఝలక్

ఏకే పరీడా సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆయన సర్వీసులో వున్నప్పుడు వుడా సాగర్‌నగర్ లేఅవుట్‌లో హెచ్ఐజీ-1-51 నంబరు గల ఇంటిని 1989లో కొనుగోలు చేశారు. అయితే పూర్తి మొత్తం చెల్లించకపోవడంతో వుడా దాన్ని ఆయన పేరున రిజిష్టర్ చేయలేదు. అందరిలాగే ఆయనకు కూడా బకాయిలు చెల్లించాలని నోటీసులు పంపింది. ఇటీవల ఆయన వుడా నుంచి తన బకాయి వివరాలు తీసుకున్నారు. సుమారు రూ.3 లక్షలు బకాయి వుండగా, దానిపై వడ్డీ, దానిపై మళ్లీ చక్రవడ్డీ కలిపి 28 ఏళ్లకు రూ.17 లక్షలు అయింది. అంటే అసలు రూ.3 లక్షలు, వడ్డీ రూ.17 లక్షలు కలిపి బకాయి రూ.20 లక్షలకు చేరింది. ఆ మొత్తం చెల్లిస్తే ఇంటిని రిజిష్టర్ చేస్తామని వుడా ఆయనకు స్పష్టంచేసింది. అంత వడ్డీ తాను చెల్లించలేనని, మాఫీ చేయాలని ఆయన వుడాకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన వుడా బోర్డు సమావేశంలో చర్చకు పెట్టారు. ఎవరైనా వుడాకు బకాయి వుంటే దానిపై వడ్డీ, దీర్ఘకాలం చెల్లించకుండా వుంటే చక్రవడ్డీని నిబంధనల ప్రకారమే వసూలు చేస్తున్నామని, పరీడా కేసులో ప్రత్యేకంగా ఆ వడ్డీని రద్దు చేస్తే...మిగిలిన వారికీ చేయాల్సి వుంటుందని, అందుకని ఆయన అభ్యర్థనను తిరస్కరించాలని బోర్డు తీర్మానించింది. దాంతో ఆయన మొత్తం చెలిస్తే గానీ ఇల్లు ఆయన పేరుతో రిజిష్టర్ అయ్యే అవకాశం లేకుండా పోయింది. రామ్‌కో సిమెంట్స్ కూడా ఇలాగే తన బకాయిపై వడ్డీ మాఫీ చేయాలని దరఖాస్తు చేసుకుంటే ఆ ప్రతిపాదనను కూడా తిరస్కరించారు.

పెట్రో యూనివర్సిటీకి

సబ్బవరం మండలంలో ఏర్పాటుచేసిన పెట్రో యూనివర్సిటీకి ప్రభుత్వం డీ పట్టా భూములు సేకరించింది. వారికి నష్టపరిహారంగా రూ.61.43 కోట్లు చెల్లించాలని నిర్ణయించారు. ఈ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణ బాధ్యతను వుడాకు అప్పగించారు. దానికి రూ.5 కోట్ల వరకు ఖర్చయింది. ప్రభుత్వం ఆ మొత్తం ఇవ్వకుండానే రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం కూడా వుడా నిధుల నుంచి ఇవ్వాలని సూచించింది. దీనిపై కూడా బోర్డు సమావేశంలో చర్చించారు. ఎన్ఏడీ ఫ్లై ఓవర్, సాంస్కృతిక కళా మందిరం, ముడసర్లోవ పార్కు అభివృద్ధి వంటి పనులకు నిధులు అవసరమని, ఇప్పుడున్న మొత్తం వాటికే సరిపోదని, ఇటువంటి నేపథ్యంలో పెట్రో యూనివర్సిటీకి నిధులు ఇవ్వలేమని, వాటిని ప్రభుత్వమే సర్దుబాటు చేయాలని బోర్డు స్పష్టంచేసింది.

అప్పుడు రండి..

సిరిపురంలో వుడా కార్యాలయానికి ఎదురుగా గురజాడ కళాక్షేత్రాన్ని ఆనుకొని ఫ్యూజన్ ఫుడ్స్ పేరుతో తెలుగుదేశం నాయకుడు హర్షవర్దన్ ఒక రెస్టారెంట్ నడిపారు. ఆ స్థలం అంతా వుడాది. ఏరియా 10,842 అడుగులు. లీజు కాలం పూర్తయిపోగా ఇటీవలె దాన్ని 2024వ సంవత్సరం వరకు పొడిగిస్తూ తొమ్మిదేళ్లకు మళ్లీ లీజుకు ఇచ్చారు. ఆయన దాన్ని మరొకరికి సబ్ లీజుకు ఇచ్చేసుకున్నారు. దాంతో '7 డేస్ రెస్టారెంట్'గా పేరు మారింది. తాజాగా హర్షవర్దన్ వుడా కార్యాలయానికి వచ్చి తన లీజు కాలాన్ని తొమ్మిదేళ్ల నుంచి 33 ఏళ్లకు పెంచాలని దరఖాస్తు చేసుకున్నారు. ఇది బోర్డులో చర్చకు వచ్చింది. 2024 వరకు లీజు గడువు వున్నందున...2023లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని, అంతవరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టంచేసేశారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సైతం

వుడా పచ్చగా కళకళలాడాలంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా జరగాలి. అందుకని ఆ రంగానికి చెందినవారు ఏమి కోరినా కాసింత దయార్ద్ర హృదయంతో పరిశీలిస్తారు. ఈ విషయం తెలుసు కాబట్టి వారు కూడా అప్పుడప్పుడు గొంతెమ్మ కోరికలు కోరుతుంటారు. తాజాగా వారి సంఘం తరఫున రెండు విన్నపాలు సమర్పించారు. వాటికీ చుక్కెదురైంది. లేఅవుట్ వేస్తే అందులో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఆ కంపెనీదే. అంటే రోడ్లు వేసి, కాలువలు తవ్వి, విద్యుత్ సదుపాయం కల్పించాలి. ఇప్పుడు లేఅవుట్లన్నీ విశాఖ జిల్లా పరిధి దాటి విజయనగరం సరిహద్దుల వరకు వెళ్లిపోయాయి. పెట్టుబడి కోసం అంతా వాటిల్లో స్థలాలు కొంటున్నారు. ఇంకో రెండు దశాబ్దాలు గడిస్తే గానీ అక్కడ నిర్మాణలు మొదలు కావు. ఇప్పుడే అక్కడ విద్యుత్ సదుపాయం కల్పిస్తే తీగలు, పరికరాలు దొంగల పాలవుతున్నాయి. అందుకని ఆ విద్యుత్ సదుపాయానికి అయ్యే వ్యయం తాము ఇప్పుడు కట్టేస్తామని, అక్కడ నిర్మాణాలు వచ్చినప్పుడు వుడా ఆ మొత్తంతో విద్యుత్ దీపాలు వేయించాలని అప్రెడా కోరింది. దీనిపై వుడా లోతుగా ఆలోచించింది. ఇపుడున్న వ్యయం ప్రకారం అప్రెడా నిధులు ఇస్తే...20 ఏళ్ల తరువాత అప్పటి ధరల ప్రకారం వుడా సౌకర్యం కల్పించాల్సి వుంటుంది. అది వుడాకు నష్టం కాబట్టి అలా చేయలేమని ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఇక రెండో ప్రతిపాదన ఏమిటంటే...గ్రామాల్లో లేఅవుట్లు వేస్తే స్థానిక పంచాయతీకి తగిన ఫీజు చెల్లించి అక్కడి నుంచి దరఖాస్తును వుడాకు పంపాలి. అప్పుడు పరిశీలిస్తారు. పంచాయతీ ఫీజును కూడా ఇక్కడే కట్టేస్తామని వుడానే ఆ ప్రాసెస్ అంతా చేయాలని అప్రెడా కోరింది. దీన్ని కూడా వుడా బోర్డు తిరస్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాలతో పాటు లేఅవుట్లకు కూడా ఆన్‌లైన్ అనుమతులు ఇవ్వాలని నిర్ణయించినందున...ఇప్పుడు పంచాయతీ, వుడా అంటూ ఏమీ వుండదని నేరుగా వెబ్‌సైట్ ద్వారా అంతా జరుగుతుందని స్పష్టంచేస్తూ దాన్ని కూడా తిరస్కరించింది.

వైద్య కళాశాలకు వడ్డింపు

శ్రీకాకుళం జిల్లా రాగోలులో గ్రేట్ ఈస్టర్న్ మెడికల్ స్కూల్ (గెమ్స్) పేరుతో వైద్య కళాశాల వుంది. వుడా అనుమతి లేకుండా భవనాలు నిర్మించేశారు. ఆ ఫీజులను వడ్డీతో సహా చెల్లించాలని వుడా నోటీసులు ఇచ్చింది. అలాగే కొత్తగా చేపట్టిన నిర్మాణాలకు కూడా ఫీజులు కట్టాల్సి వుంటుందని పేర్కొంది. తమకు రాయితీ ఇవ్వాలని, విద్యా సంస్థ అని వారు కోరగా, పాత భవనాలకు 2008 మార్కెట్ ధరల ప్రకారం వడ్డీతోను, కొత్త భవనాలకు 2016 చట్టం ప్రకారం రుసుములన్నీ కట్టాల్సిందేనని బోర్డులో తీర్మానం చేశారు.

6 నెలల సెక్యూరిటీ డిపాజిట్

వుడా నుంచి షాపులు, కల్యాణ మండపాలు, ఆఫీసుల కోసం స్థలాలు, భవనాలు అద్దెకు తీసుకుంటున్నారు. వారిలో కొందరు అడ్వాన్స్ కడుతుంటే..ఇంకొందరు పైరవీలు చేసి పైసా కూడా ఇవ్వడం లేదు. దీనిపై కొత్తగా ఒక నిబంధన పెట్టారు. వేలంలో పైవాటిని దక్కించుకున్నవారు ఆరు నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్‌గా కట్టాలని తీర్మానం చేశారు. ఇది అత్యధికంగా రూ.10 లక్షలకు మించకుండా చూడాలనే నిబంధన పెట్టారు.

వాల్తేరు డివిజన్‌లో టికెట్ తనిఖీలు

జరిమానా రూపంలో రూ.7,94,145 వసూలు

విశాఖపట్నం : తూర్పు కోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ కమర్షియల్ శాఖ అధికారులు, జోనల్ ప్రధాన కార్యాలయం అధికారులు సంయుక్తంగా వరుసగా ఆరు రోజుల పాటు విస్తృత టికెట్ తనిఖీలు చేపట్టారు. డివిజన్‌లోని అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లతో పాటు 200కు పైగా రైళ్లలో నిరంతర తనిఖీలు చేసి టికెట్ లేకుండా ప్రయాణించేవారు, అనధికారం లగేజీతో రవాణా చేస్తున్నవారు, నిబంధనలకు విరుద్ధంగా రిజర్వేషన్ కోచ్‌లో ప్రయాణించిన 2908 మంది ప్రయాణికులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,94,145 జరిమానా వసూలు చేశారు. టికెట్ లేకుండా ప్రయాణించడం నేరమని నిరంతరం చేపట్టే ఆకస్మిక టికెట్ తనిఖీల్లో పట్టుబడిన వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందని ప్రయాణికులు గుర్తించి రైల్వే నిబంధనలు పాటించాలని వాల్తేరు డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి.రామ్మోహనరావు తెలిపారు.

మాతృశాఖకు జిల్లా పర్యాటకాధికారి

ఇన్‌-చార్జిగా దాసు

విశాఖపట్నం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పర్యాటకాధికారి కె.జ్ఞానవేణిని మాతృశాఖ రెవెన్యూకు అప్పగిస్తూ పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హిమాంశు శుక్లా ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖలో తహసీల్దారు హోదా కలిగిన జ్ఞానవేణి గల ఏడాది ఆగస్టు ఒకటిన డెప్యూటేషన్‌పై పర్యాటకశాఖ అధికారిగా చేరారు. డెప్యూటేషన్ గడువు ఏడాది ముగియడంతో ఆమెను ప్రస్తుత విధుల నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పర్యాటకశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ పర్యాటకాధికారి జి.దాసుకు జిల్లా పర్యాటక శాఖ బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు అందే వరకు దాసు ఇన్‌చార్జి జిల్లా పర్యాటకశాఖాధికారి బాధ్యతలు నిర్వహిస్తారని హిమాంశు శుక్లా ఆదేశించారు.

సింహాద్రి ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడి మృతి



తోట నర్సింగరావు (ఫైల్‌ఫొటో)

పరవాడ : సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి.

ప్లాంట్ లోపల బీహెచ్ఇఎల్‌కు చెందిన షెడ్లను శ్రీదుర్గా వెంకటసాయి వినయ్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఏర్పాటు చేస్తున్నది. వీటి నిర్మాణ పనుల్లో ఫ్యాబ్రికేషన్ పనులు చేపడుతున్న తోట నర్సింగరావు (49) ప్రమాదవశాత్తు 30 అడుగుల ఎత్తు నుంచి పడిపోయాడు. తీవ్ర గాయాలైన అతడిని తోటి కార్మికులు పరవాడలో గల ప్రైవేటు క్లీనిక్ వైద్యునికి చూపించారు. పరిస్థితి విషయంగా ఉందని సదరు వైద్యుడు చెప్పడంతో గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి ఏడు గంటల సమయంలో నర్సింగరావు మృతి చెందాడు. మృతుడి స్వస్థలం రావాడ. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, కుమారులు హేమంత్‌కుమార్, కిరణ్ ఉన్నారు. నర్సింగరావు మృతితో అతడి కుటుంబం వీధిన పడింది. పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తుంది.

పినపాడులో మృత్యు ఘోష

గ్రామంలో విజృంభించిన జ్వరాలు

మూడు రోజుల వ్యవధిలో వరుసగా ముగ్గురి మృతి

చింతపల్లి, ఆగస్టు 4: విశాఖ ఏజెన్సీలోని చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ పినపాడు గ్రామంలో మృత్యు ఘోష వినిపిస్తున్నది. గ్రామంలో మూడు రోజుల వ్యవధిలో ముగ్గురు మరణించారు. అలాగే మరో పది మంది పరిస్థితి ఆందోళనకరంగా వుంది. గ్రామస్థులు అందించిన వివరాల ప్రకారం పినపాడులో రెండు వారాలుగా జ్వరాలు విజృంభిస్తు న్నాయి. అధిక శాతం ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ నెల రెండవ తేదీన కిరసని సువర్ణ (45), మూడవ తేదీన ఆశ కార్యకర్తగా పనిచేస్తున్న జిన్ని విమల (35) మృతి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన మరో గిరిజనుడు జన్ని రామకృష్ణ (32) మృతిచెందాడు. మూడు రోజుల్లో వరుసగా ముగ్గురు గిరిజనులు మృతి చెందడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో మరో పది మంది అనారోగ్యంతో బాధపడుతున్నారని గ్రామస్థులు రామదాసు, మనోజ్‌కుమార్ తెలిపారు.

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు


17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. **ప్రకటనలు:** అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు


20. **ప్రకటనలు:** ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N

36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P


(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను

41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ
2) సి	8) సి	14) బి
3) బి	9) ఎ	15) సి
4) సి	10) బి	16) బి
5) ఎ	11) ఎ	17) ఎ
6) సి	12) బి	18) సి

19) ఎ	27) సి	35) బి
20) సి	28) ఎ	36) సి
21) బి	29) సి	37) బి
22) బి	30) ఎ	38) డి
23) డి	31) బి	39) సి
24) సి	32) బి	40) ఎ
25) బి	33) సి	41) బి
26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : **57**
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థొరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హోక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపోడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

... మొదటి పేజీ తరువాయి

కలెక్టర్‌కు సూచించింది.

రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం...గ్రామీణ మండలం మధురవాడ సర్వే నంబర్ 363/3లో 1.96 ఎకరాలు, 325/పి/లో 20 సెంట్లు ప్రభుత్వ భూమి వుంది. మొత్తం 2.16 ఎకరాలను పోతిన వెంకటరావు అనే వ్యక్తి స్వాధీనంలో వుంచుకున్నారు. ఈ భూమిని గతంలో కొందరు ఎస్సీ రైతులకు ఇచ్చినప్పటికీ తరువాత అందులో ఎలాంటి సేద్యం చేయకపోవడంతో పట్టాలను రద్దు చేశారు. అది అసైన్డ్ ల్యాండ్ కావడంతో లబ్ధిదారుల పేర్లు కూడా రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించారు. జాతీయ రహదారికి అత్యంత సమీపంలో (లా కళాశాల వద్ద) వున్న ఈ భూమిని పోతిన వెంకటరావు ఆక్రమించి ఒక షెడ్డు నిర్మించాడు. అందులో అరటి సాగు చేయడంతో పాటు ఒక నర్సరీ యజమానికి లీజుకు ఇచ్చాడు. అయితే ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్టు సిట్ అధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై వారం రోజుల కిందట డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేశారు. ఆ భూమి ప్రైవేటు వ్యక్తులది కాదని తేలింది. దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదిక మేరకు సిట్ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. దీనిపై కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం మండల అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో ఆక్రమిత స్థలానికి చేరుకున్నారు. అక్కడ నర్సరీ నిర్వహిస్తున్న యజమాని ప్రతాపరాజును భూమికి సంబంధించిన హక్కు పత్రాలను చూపించాల్సిందిగా తహశీల్దార్ భాస్కరరెడ్డి కోరారు. తన వద్ద ఎలాంటి పత్రాలు లేవని, పోతిన వెంకటరావు వద్ద నర్సరీ నిర్వహణకు లీజుకు తీసుకున్నానని తెలిపాడు. తాను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి మొక్కలు సరఫరా చేస్తున్నానని మూడు రోజులు గడువు ఇస్తే మొక్కలు తరలిస్తానని ప్రతాపరాజు అధికారులను

సిట్ కొరడా



ఆక్రమిత స్థలంలో నర్సరీ

అభ్యర్థించాడు. ఈ విషయంలో ఉన్నతాధికారులు ఆదేశాలను పాటించవలసి వున్నందున వెంటనే ఖాళీ చేయాలని భాస్కర్‌రెడ్డి ఆదేశించారు.

షెడ్డు కూల్చివేత

ఆక్రమిత స్థలంలో వున్న షెడ్డును ఎక్స్‌కవేటర్‌తో అధికారులు కూల్చివేశారు. అలాగే సిమెంటు పోల్స్‌తో వేసిన ఇనుప కంచెను తొలగించారు. అరటి తోటలను ధ్వంసం చేశారు. స్వాధీనం చేసుకున్న భూమిలో మూడుచోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు.

భారీ బందోబస్తు

భూమి స్వాధీనం చేసుకున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పీఎం పాలెం సీఐ లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఆక్రమణ తొలగింపులో జీవీఎంసీ జోన్ వన్ కమిషనర్ సత్యవేణి, రెవెన్యూ అధికారులు రాంబాబు, రవిశంకర్, యశశ్విని, వీఆర్‌ఓలు, వీఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్ చెల్లదు: తహసీల్దార్

ఈ సందర్భంగా తహశీల్దార్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ ఎసైన్ చేసిన భూమిని రద్దు చేసిన తరువాత వారసులు లేఅవుట్ వేసి ఇతరులకు అమ్మడం చట్టరీత్యా నేరమని, అలాగే సంబంధం లేని వ్యక్తి ఇతరలకు లీజు ఇవ్వడం చెల్లదని స్పష్టం చేశారు.

స్థానికుల హర్షం

కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం పట్ల స్థానికులు హర్షం వెలుబుచ్చుతున్నారు. ఇలాగే మిగతా ప్రభుత్వ భూములను కూడా స్వాధీనం చేసుకుని ప్రజోపయోగకర పనులకు వినియోగించాలని కోరుతున్నారు.

స్వాధీన స్థలంలో జీవీఎంసీ కార్యాలయం?

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న రెండెకరాల స్థలంలో జీవీఎంసీ జోన్ 1 కార్యాలయం ఏర్పాటుకు భవనాలు నిర్మించనున్నట్టు తెలిసింది. 1-6 వార్డులకు ముఖ్య కూడలిగా వున్న ఈ భూమిని ప్రభుత్వం త్వరలో జీవీఎంసీకి దఖలు పరచనున్నట్టు తెలిసింది. ప్రస్తుతం జీవీఎంసీ జోన్ 1 కార్యాలయం మధురవాడలో నిర్వహిస్తున్నారు. 1,2,3 వార్డుల ప్రజలకు ఈ కార్యాలయం దూరంగా వుందని ప్రజల నుంచి ఫిర్యాదులు అందడంతో అందరికీ అనువైన చోట కార్యాలయాన్ని నిర్మించడానికి అధికారులు ఈ స్థలాన్ని ప్రతిపాదించారు.

సిటీ డైరీ

- ఉదయం 10 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జగన్ వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ వినూత్న నిరసన
- ఉదయం 10 గంటలకు కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రియల్ ఎస్టేట్ చట్టాలపై వర్క్‌షాపు
- ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ మహిళా కళాశాలలో భేటి బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభం
- ఉదయం 11 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ధర్నా
- ఉదయం 11:30 గంటలకు కీస్ హోటల్‌లో ఫ్రెండ్‌షిప్ డే సంబరాలు
- సాయంత్రం 3 గంటలకు కమలానెహ్రూ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం
- సాయంత్రం 5:30 గంటలకు డీఎల్‌బీ కల్యాణ మండపంలో విశాఖ డాక్ లేబర్ బోర్డు ఆత్మీయ అభినందన సభ
- సాయంత్రం 5:30 గంటలకు ఏవీఎన్ కళాశాల వద్ద గల ప్రేమ సమాజంలో 63వ లెప్రసీ సర్వీస్ వార్షికోత్సవం

ఎన్‌ఓసీలపై శోధన

... మొదటి పేజీ తరువాయి

నేరుగా ప్రభుత్వమే అనుమతి ఇచ్చింది. ఇంకొన్నింటిని కలెక్టర్ సంతకం లేకుండా డీఆర్‌ఓ స్థాయి అధికారి ఇచ్చేశారు. వీటన్నింటిపైనా దర్యాప్తు చేస్తున్నారు. ముందుగా అసలు వారంతా మాజీ సైనికులు, రాజకీయ నాయకులేనా? అని రికార్డులు పరిశీలిస్తున్నారు. వారికి ప్రభుత్వం భూములను అసైన్ చేసిందా? లేదా? చేస్తే ఆ రికార్డులు ఎక్కడున్నాయో బయటకు తీయాలని సంబంధిత తహసీల్దార్లకు ఆశిస్తున్నారు. ఏ అధికారి, ఏ ఆధారాలతో వారికి ఎన్‌ఓసీలు ఇచ్చారో...ఫైలు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ఆ ఫైల్‌లో నోట్ చేసిన అంశాలన్నింటినీ ఒకటికి రెండు సార్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. రిమార్కులన్నీ నోట్ చేసి నివేదిక తయారు చేస్తున్నారు. మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చాలామందికి ఎన్‌ఓసీలు ఇవ్వాలని తానే సిఫారసు చేశారు. కలెక్టరేట్‌కు ఫైల్ పంపకుండా సీఎం పేషీకి పంపారు. అలాగే ప్రభుత్వం నుంచి నేరుగా కొందరికి అనుమతులు ఇప్పించారు. ఇవన్నీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్‌ఓసీలుగా చలామణిలో వున్నాయి. వీటిపై సిట్ అధికారులు రాజధాని స్థాయిలో విచారణ చేస్తున్నారు.

కేబినెట్ ఆమోదం వుంటేనే..!

ఏదైనా ఫైల్‌కు ప్రభుత్వం ఆమోదించింది అంటే అది తప్పనిసరిగా మంత్రివర్గంలో చర్చించి తీసుకున్న నిర్ణయమై వుండాలి. ప్రభుత్వ భూములు అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వాలంటే తప్పకుండా ఒక మంత్రో, ముఖ్యమంత్రో నిర్ణయం తీసుకుంటే అది ప్రభుత్వం నిర్ణయంగా పరిగణించరు. కేబినెట్‌లో చర్చించి ఆమోదించి వుండాల్సిందే. ఈ ఆధారాల కోసం సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆయా ఎన్‌ఓసీలపై సంతకాలు చేసిన సమయాల్లో జరిగిన కేబినెట్ వివరాలు, అందులో అజెండా, తీర్మానాల కాపీలు సేకరిస్తున్నారు. నిజంగా కేబినెట్‌లో చర్చించి, అనుకూలంగా నిర్ణయం తీసుకుని వుంటే..ఇక ఆ ఎన్‌ఓసీపై సిట్ ముందుకు వెళ్లదు. ప్రభుత్వ నిర్ణయాన్ని తిరగతోడే అధికారం సిట్‌కు లేదు. అయితే కేబినెట్‌లో పెట్టకుండా ఏ ఒక్క మంత్రో సంతకం చేసి ఇచ్చేస్తే మాత్రం అది ప్రభుత్వ నిర్ణయం కాదు కాబట్టి, దానిపై విచారణ కొనసాగించి, చేసిన తప్పులతో నివేదిక అందజేస్తారు. దాని ప్రకారం ఆ భూములను వెనక్కి తీసుకునే అవకాశం వుంది. ఇది కత్తి మీద సాములాంటి వ్యవహారం కాబట్టి సిట్ అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. అత్యుత్సాహం చూపకుండా వాస్తవాలు వెలికితీసే విధంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అక్రమాలు వెలుగుచూసే అవకాశం వుందని కొందరు అధికారులు బలంగా విశ్వసిస్తున్నారు.

పోతిన వెంకట్రావుపై రౌడీషీట్

2011లో ప్రారంభించిన పోలీసులు

విశాఖపట్నం: మధురవాడ సర్వే నంబర్ 363/325/పిలో వున్న ప్రభుత్వ భూమిని తన స్వాధీనంలో వుంచుకొని నర్సరీ యజమానికి లీజుకు ఇచ్చారనే అభియోగం ఎదుర్కొంటున్న పోతిన వెంకటరావుపై పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ వుంది. జీవీఎంసీ ఐదవ వార్డు పిల్లకోమటివానిపాలేనికి చెందిన వెంకటరావు ప్రస్తుతం పాతమధురవాడ మెట్టపై నివాసం వుంటున్నాడు. గతంలో ఒక ప్రభుత్వ సంస్థలో డ్రైవరుగా పనిచేసిన వెంకటరావు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వున్నాడు. భూముల తగాదాతో పాటు మరికొన్ని వివాదాల్లో ఇతను తలదూర్చడంతో 2011లో పీఎం పాలెం పోలీసులు రౌడీషీట్ తెరిచారు. ఇతడిపై 13 కేసులు వున్నట్టు తెలిసింది. దీనిపై పీఎం పాలెం సీఐ లక్ష్మణమూర్తిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా మధురవాడ సర్వేనంబర్లు 363/3,325/పి భూఆక్రమణపై ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. అయితే వెంకటరావుపై రౌడీషీట్ వున్నట్టు సీఐ నిర్ధారించారు.

9న సీఎం రాక

అరకులోయలో ఆదివాసీ దినోత్సవానికి హాజరు

విశాఖపట్నం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం వుంది. ఆ రోజున ఆదివాసీ దినోత్సవాన్ని అరకులోయ భారీ స్థాయిలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ మండలంలోని పెదలబుడు గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గత నెలలోనే ఆ గ్రామానికి సీఎం రావలసి వుంది. వర్షాల కారణంగా రాలేకపోయారు. దాంతో పర్యటన రద్దయింది. ఇప్పుడు ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వచ్చే అవకాశం వుందని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సముద్ర కెరటాల్లో కొట్టుకుపోయి వృద్ధుడి మృతి

భీమునిపట్నం: సముద్రకెరటాల్లో కొట్టుకుపోయి ఏనుగుతల ఆదినారాయణ(80) మృతిచెందాడు. కన్యకాపరమేశ్వరి వీధిలో నివసిస్తున్న ఆదినారాయణ గురువారం రాత్రి బహిర్భూమికి గాలిమేడ తీరంలోనికి వెళ్లాడు. పెద్దకెరటం రావడంతో గల్లంతయ్యాడు. అదే రోజు రాత్రి మృతదేహం సమీపంలోనే తీరానికి కొట్టుకువచ్చిందని పోలీసులు తెలిపారు. ఏఎస్ఐ జోగిరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభ ప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.


మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబరు 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబరు 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబరు 3 వరకు ఉన్నాయి.



రూ.300 దర్శనం: ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబరు 5,19 తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబరు 4వ తేదీ ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	36.4	28.8
విమానాశ్రయం	36.6	28.0

శనివారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శుక్రవారం ఉదయం 7.30 గంటలకు 67, ఎయిర్ పోర్టులో 69, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 72, ఎయిర్‌పోర్టులో 62 శాతంగా నమోదైంది.

వరలక్ష్మి నమస్తుభ్యం



కనకమహాలక్ష్మికి పూజలు చేస్తున్న దృశ్యం

స్వర్ణాభరణాలతో కనకమహాలక్ష్మి..

శ్రావణమాస రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని కనక మహాలక్ష్మి అమ్మవారు స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు కిరీటం, కవచంతోపాటు వివిధ స్వర్ణాభరణాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఇందులో భాగంగా ఆలయ మండపంలో శ్రావణ లక్ష్మీ హోమాన్ని నిర్వహించారు. శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమపూజలు జరిపారు. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకాలు, పంచామృతాభిషేకాలు జరిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ డబ్ల్యు.భాస్కర రావుతోపాటు ధర్మకర్తలు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నగరంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు. వరలక్ష్మి కలశం, కాసుతో పాటు వివిధ రకాల పండ్లు, పిండి వంటలు అమ్మవారి ఎదుట ఉంచి పూజలు చేశారు. అలాగే పలు ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాలు, ప్రత్యేక కుంకుమ పూజలు, లక్ష్మీహోమాలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.
వన్‌టౌన్

ఘనంగా వరలక్ష్మి పూజలు

అమ్మవార్ల ఆలయాల్లో వ్రతాలు, కుంకుమ పూజలు

స్వర్ణాభరణాలతో కనకమహాలక్ష్మి, కన్యకాపరమేశ్వరి దర్శనం

ఆదిలక్ష్మి నాగదేవి ఆలయంలో..



రజత చీరతో శోభాయమానంగా ఆదిలక్ష్మి నాగదేవి

వన్‌టౌన్ ఉడ్‌యార్డ్ స్ట్రీట్‌లో ఉన్న ఆదిశక్తి నాగదేవి ఆలయంలో శ్రావణ మాసం రెండ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు, స్వర్ణపుష్పార్చనను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని రజత(వెండి)కవచ మహాలక్ష్మిగా అలంకరించారు. సాయంత్రం ఆలయంలో లక్షకుంకుమార్చన, నక్షత్ర హారతి కార్యక్రమాలు జరిగాయి.



కనకమహాలక్ష్మి ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న దృశ్యం


సింహగిరిపై..



వెంకన్న సన్నిధిలో అమ్మవారికి పూజలు

సింహాచలం: శ్రావణమాస రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచి సింహగిరిపై సింహవల్లీ తాయార్, గోదాదేవి, క్షేత్రపాలకుడు బాలత్రిపుర సుందరి, కొండదిగువ వెంకన్న సన్నిధిలోని అలివేలుమంగమ్మ, విజినిగిరిపాలెంలోని చంద్రమౌళేశ్వరస్వామి దేవాలయంలోని ఉమాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. సింహగిరిపై అప్పన్నస్వామి దేవేరి సింహవల్లీ తాయార్ సన్నిధిలో ప్రభాత ఆరాధనల అనంతరం నిర్వహించిన ఆర్జిత లక్ష కుంకుమార్చనల్లో దేవస్థానం నిర్ణయించిన రూ.2500లు చెల్లించి 13 మంది పాల్గొన్నారు. సాయంత్రం కొండదిగువ పూదోటలోని వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జరిగిన అలివేలుమంగమ్మ కుంకుమార్చనల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



కన్యకాపరమేశ్వరి ఆలయంలో వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

వన్‌టౌన్‌లోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి మేలుకొలుపు అనంతరం విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం అమ్మవారిని బంగారు చీర, బంగారు ఆభరణాలు, స్వర్ణ పుష్పాలతో అలంకరించారు. అనంతరం మండపంలో శ్రీచక్ర సహిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

మాస్టర్ ప్లాన్ రహదారులపై వుడా దృష్టి

• 7 రహదారులకు అడ్డంకులపై చర్చ • ముందుకు సాగాలని నిర్ణయం



జీవీఎంసీ అధికారులతో సమావేశమైన వుడా వీసీ బసంత్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ(వుడా) మాస్టర్ ప్లాన్ రహదారులపై దృష్టి సారించింది. పనులు చేపట్టి చాలా కాలం అయినప్పటికీ చిన్న చిన్న అవాంతరాల వల్ల అవి పూర్తికాకుండా వుండిపోయిన విషయం గుర్తించి, వాటికి పరిష్కారం కోసం జీవీఎంసీ కమిషనర్ హరినా రాయణన్‌తో వుడా వీసీ బసంత్ కుమార్ శుక్రవారం భేటీ నిర్వహించారు. ఇరు సంస్థల ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు కూర్చొని ఒక్కో రహదారి ఎందుకు? ఎక్కడ ఆగిపోయింది? కారణాలు ఏమిటి? పరిష్కారం ఎలా? అనే దానిపై చర్చించారు. కొన్ని కోర్టు కేసులతోను, మరికొన్ని నష్టపరిహారం సరిపోలేదని, ఇంకొన్ని టీడీఆర్‌లు ఇవ్వలేదని ఇలా పలు కారణాలతో ఆగినట్టు గుర్తించారు. భూమి కోల్పోయిన వారికి భూములు ఇచ్చేందుకు తాము బాధ్యత వహిస్తామని వుడా వీసీ స్పష్టంచేశారు. టీడీఆర్‌ల విషయం ప్రభుత్వం చూసుకు ంటుందని పురపాలక శాఖ మంత్రి నుంచి స్పష్టమైన హామీ లభించింది. ఇక మిగిలిన కేసులను కూడా వ్యక్తిగతంగా వారిని పిలిచి మాట్లాడాలని నిర్ణయించారు. మొత్తం ఏడు మాస్టర్ ప్లాన్ రహదారులపై ఈ సమావేశంలో చర్చించారు. కొమ్మాది లో నవోదయ స్కూల్ మార్గం 2.25 కి.మీ., నగరపాలెం 900 మీటర్లు, కొమ్మాదిలో రీచ్- 2లో 500 మీటర్లు, బక్కన్నపాలెం 1.7 కి.మీ., ఎండాడ- రుషికొండ 2.8 కి.మీ., సింహాచలం గోశాల నుంచి గోపాలపట్నం వరకు 3 కి.మీ., అనకాపల్లిలో నూకాలమ్మ గుడి నుంచి 60 అడుగుల రహదారి నిర్మాణంపై చర్చించారు. జీవీఎంసీ కమిషనర్ హరినా రాయణన్, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, వుడా సీఈ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సింహాచల వైభవం గ్రంథావిష్కరణ రేపు

సింహాచలం, ఆగస్టు 4: ఆంధ్రా యూనివర్సిటీ విశ్రాంత తెలుగు ఆచార్యులు కోలవెన్ను మలయవాసి రచించిన సింహాచల వైభవం అనే గ్రంథాన్ని ఆదివారం ఉదయం 9.30 గంటలకు కేంద్ర విమానయాన శాఖ మంత్రి, సింహాచల దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆవిష్కరిస్తారని విశాఖ సాహితి సంస్థ కార్యదర్శి ఘండికోట విశ్వనాథం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో గ్రంథావిష్కరణ విజయనగరంలోని ఓరుగంటివారి వీధిలో గల సింహాచల దేవస్థానం బోర్డింగ్ హౌస్‌లో జరుగుతుందని, దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ వైవీ అనురాధ, సింహాచల దేవస్థానం ఈవో కోడూరి రామచంద్రమోహన్ పాల్గొంటారన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

- **కాలువల్లో మురుగు నిలిచి సమస్య**

జీవీఎంసీ ఆరోవార్డు పరిధి విశాలాక్షినగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం రోడ్డు పక్కన ఉన్న కాలువల్లో మురుగు నిలిచిపోయింది. పూడిక ఎక్కువగా చేరడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు దిగువకు పోయేందుకు వీలులేక పోవడంతో ఎక్కడి మురుగు అక్కడే ఉండిపోతోంది. జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేశాం. వారి చర్యల కోసం ఎదురు చూస్తున్నాం. మురుగు నుంచి వస్తున్న దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. దోమల స్వైరవిహారం పెరుగుతోంది. సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- నిర్మల, విశాలాక్షినగర్

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు



వాహన చోదకుల ధ్రువపత్రాలు పరిశీలిస్నునన సీఐ

ఆరిలోవ: పుణ్యదినం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలకు చోటివ్వకుండా పోలీసులు హనుమంతవాక సిగ్నల్ పాయింట్ వద్ద ఆకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సిటీ పోలీస్ కమిషనర్ యోగానంద్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు (నాకాబందీ) నిర్వహిస్తున్నట్లు ఆరిలోవ సీఐ షణ్ముఖరావు తెలిపారు. అనుమానితులు, కొత్తగా వచ్చిన వారు, అపరిచితులు, ట్రాఫిక్ రూల్స్ అధిగమించిన వారి ధ్రువపత్రాలు తనిఖీ చేశారు. నిబంధనలు అధిగమించిన వారికి జరిమానా విదించారు. అనుమానితుల వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ విజయకుమార్, ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్తేరు డిపోలో సమస్యలు తక్షణం పరిష్కరించాలి

ఆశీల్‌మెట్ట: వాల్తేరు ఆర్టీసీ డిపోలో ఉన్న సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షుడు ఎం.సిహెచ్.అప్పడు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం డిపో ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గడచిన మూడు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నిన పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీవ్యక్తికీ నెలకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని, ఈపీకే, కెంఎపీఎల్ వేధింపులు ఆపాలని, మహిళా కార్మికుల విశ్రాంతి గదులకు మరమ్మతులు జరిపించాలని కోరారు. తక్షణం సమస్యలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

వైభవంగా దేవమాత తేరు ఊరేగింపు

విశాఖపట్నం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి భక్తులు రావులపల్లి, వడిచెర్ల వీధుల్లో తేరు ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిగీతాలు ఆలపించారు. తొలుత చర్చిలో జపమాల చేశారు. అనంతరం ఈ ఊరేగింపు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

పలు ఆలయల్లో
ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు
భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు



ఎంవీపీ ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ/వెంకోజిపాలెం: 'సర్వ మంగళ మాంగళ్యే విష్ణువక్షస్థలాలయే... ఆవాహయామి దేవీత్వామ్ సుప్రీతా భవసర్వదా... శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః, ఆవాహయామి'... మంత్రోచ్ఛరణ మారుమోగుతుండగా తూర్పు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో వరలక్ష్మీవ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ముత్తయిదువులు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. తెల్లవారు జామునే నిదురలేచిన మహిళలు పూజాధికాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పిండి వంటలు తయారు చేశారు. అనంతరం కలశస్థాపన చేసి అమ్మవారిని 'ఆవాహయామి' అంటూ ఆహ్వానించి భక్తిశ్రద్ధలతో ఆమెను కొలిచారు. పుష్పాలు, వస్త్రాలు, ఆభరణాలతో అమ్మవారిని అలంకరించారు. ముత్తయిదువులకు వాయినాలు అందజేశారు. ఇళ్లవద్ద పూజలు ముగించుకున్న అనంతరం ఆలయాల్లో జరిగే సామూహిక వ్రతాల్లో పాల్గొన్నారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు జరిగాయి. ఎంవీపీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వర శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. చినగదిలి నేతాజీ నగర్‌లోని పోలమాంబ ఆలయంలో లక్ష్మీదేవి వ్రతాలు నిర్వహించారు. నార్త్‌షిర్డీసాయి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.

ఆదర్శనగర్ షిర్డీసాయిబాబ ఆలయంలో, పాత డెయిరీఫారం పైడిమాంబ ఆలయం లోనూ, హనుమంతవాకం జంక్షన్ సమీపంలోని విజయదుర్గాకాలనీ దుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని గులాబీలతో అలంకరించారు. వెటర్నరీ కాలనీలోని లక్ష్మీనారాయణ ఆలయంలో దేవేరులను పట్టుచీరలతో, తులసి మాలలతో అలం కరించారు. ఇందిరానగర్‌లోని దశరథ రామాలయంలో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాల్లో జరిగిన పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. కొత్తవెంకోజిపాలెం గౌరీ జ్ఞానలింగేశ్వరాలయంలోని రాజరాజేశ్వరి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలంతా పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. హెచ్‌బీ కాలనీలోని బహుముఖ గాయత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



జ్ఞానానంద ఆశ్రమం పూజల్లో పాల్గొన్న మహిళలు





పైడిమాంబ, లక్ష్మీనారాయణుల ఆలయాల్లో పూజల్లో పాల్గొన్న భక్తులు

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం : విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రస్తుతం అందుబాటులో వున్న వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వీల్‌చైర్‌ను వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాల్సి వుంటుంది. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది ఒక సహాయకుని (పోర్టర్) ఏర్పాటు చేస్తారు. అతని సేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు అధికారంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహన రావు తెలిపారు. వీల్‌చైర్ సౌకర్యం కోసం ముందస్తుగా తెలియజేయాలనుకునే వారు ఫోన్:0891-2883555లో సంప్రదించాల్సి ఉంటుంది.

పిళ్లా సన్యాసిరావుకు బళ్లారి రాఘవ అవార్డు

విశాఖపట్నం : సుజాతనగర్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు పిళ్లా సన్యాసిరావుకు నాటకర రంగ పితామహుడు బళ్లారి రాఘవ అవార్డు లభించింది. ఈ మేరకు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్ణాటకలోని బళ్లారిలో గురువారం జరిగిన కార్యక్రమంలో సన్యాసిరావు ఈ అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తొలుత పిళ్లాను ఘనంగా సత్కరించారు. పిళ్లా నాలుగు దశాబ్ధాలుగా నాటకరంగానికి విశేష సేవలందించారు ఇప్పటివరకు రెండు వేల ప్రదర్శనలు ఇచ్చారు. నాటక రంగ కళాకారుడు, ప్రయోక్త, దర్శకుడుగా అనేక అవార్డులు, బిరుదులు, సత్కారాలు పొందారు. బీహెచ్‌పీవీలో పనిచేసి పదవీవిరమణ పొందిన పిళ్లా ఏడుపదుల వయస్సులోను నాటకాల్లో నటిస్తున్నారు.

'ధారపాలెం కేసు కొలిక్కి రాలేదు'

ఆరిలోవ: గత నెల పైనాపిల్ కాలనీ సమీపంలోని ధారపాలెంలో నివాసముంటున్న సత్యనారాయణ మాస్టారు ఇంట్లో జరిగిన చోరీ కేసుపై ఇంకా దర్యాప్తు జరుగుతోందని, పలువురు అనుమానితులను గుర్తించామని సీఐ షన్ముఖరావు తెలిపారు. అనుమానితులపై నిఘా కొనసాగుతోందని, పక్కా ఆధారాలు లభిస్తే అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతానికి నిందితుల గుర్తింపు వరకు దర్యాప్తు సాగిందని తెలిపారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్టు

ఎంవీపీ కాలనీ: ఆనందపురం మండలం పైలపేట గ్రామం రాజుగారి లేఅవుట్ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో పేకాడుతున్న సమాచారం అందుకున్న సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఘటనా స్థలిలో లభించిన 1,20,270 నగదును, బైక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సొత్తుతో సహా ఆనందపురం పోలీసులకు అప్పగించారు.

ఆక్రమణలపై కమిషనర్ కన్నెర్ర

అల్లిపురం మార్కెట్, నేరెళ్ల కోనేరులో పర్యటన

విశాఖపట్నం: జీవీఎంసీ 30వ వార్డుకు చెందిన అల్లిపురం నేరెళ్ల కోనేరు, చలువతోట తదితర ప్రాంతాల్లోని ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ఈ వార్డుకు చెందిన వివిధ ప్రాంతాల్లో వివిధ విభాగాధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా అల్లిపురం రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఉండడాన్ని గమనించారు. అలాగే నేరెళ్లకోనేరులో ఆక్రమణలను పరిశీలించారు. వీటిని వెంటనే తొలగించాలని ఏసీపీని ఆదేశించారు. తొలుత ప్రజారోగ్య శాఖ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జోనల్ కమిషనర్ చక్రధరరావు, ఏసీపీ అమ్మాజీరావు, 30వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.



అల్లిపురం మార్కెట్‌ను పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఆంధ్రజ్యోతి

విశాఖ దక్షిణం

4

విశాఖ సిటీ । శనివారం 5 ఆగస్టు 2017

వన్‌టౌన్ । జగదాంబ సెంటర్ । జ్ఞానాపురం । డాబాగార్డెన్స్
। అల్లిపురం । పూర్ణామార్కెట్ । మహారాణిపేట

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725





● బస్టాపులో ప్రమాదకరంగా బెంచీ

కలెక్టరేట్ జంక్షన్ బస్ షెల్టర్‌లోని ఇనుప బెంచీ తుప్పుపట్టి పెద్ద పెద్ద రంధ్రాలు పడింది. సీటింగ్ రేకు పైకి లేచి మొనలు తేలింది. దీని మీద కూర్చొనేందుకు ఏమాత్రం అవకాశం లేదు. దీనికి తగిలితే చాలు వస్త్రాలు చిరిగిపోయే ప్రమాదం ఉంది. బస్టాపులోకి వచ్చిన ప్రయాణికులు దీని మీద కూర్చునేందుకు వీలు లేకపోవడం వల్ల తామెక్కాల్సిన బస్సు వచ్చినంత వరకు నిలిచే ఉంటున్నారు. దీనివల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ బస్‌షెల్టర్‌లోని బెంచీల పరిస్థితిని జీవీఎంసీ వారికి, ఆర్టీసీ అధికారులకు తెలియజేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని పాడైన బెంచీలు తొలగించి వీటి స్థానంలో స్టీల్ బెంచీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- మండ హనుమంతరావు, ఎంవీపీ కాలనీ

దశ తిరిగిన దండుబజార్

- రూ.30 లక్షలతో పునర్నిర్మాణం
- 36 దుకాణాలు ఏర్పాటు
- అత్యాధునిక వసతుల కల్పన
- శరవేగంగా పనులు

మహారాణిపేట: అత్యంత పురాతనమైన దండుబజార్ అత్యాధునిక వసతులతో పునర్నిర్మితమవుతోంది. సుమారు రూ.30 లక్షల వ్యయంతో 36 దుకాణాలను ఇందులో నిర్మిస్తున్నారు. చేపల విక్రయాలకు 21, మాంసం విక్రయాలకు 3, కూరగాయల విక్రయాలకు 12, పండ్ల అమ్మకాలకు 3 దుకాణాలను కేటాయించారు. బజార్‌లో డ్రైనేజీ వ్యవస్థ, కుళాయిలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ బజార్ శిథిలస్థితికి చేరిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చొరవతో ఈ బజార్‌కు మహర్దశ పట్టింది. బజార్ నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇన్ని వసతులతో సిద్ధమవుతున్న బజార్ నగరం లో ఇదేనని స్థానికులు చెబుతున్నారు. బజార్ వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న బజార్

అన్ని వసతులతో మార్కెట్



నగరంలో ఇన్ని వసతులు ఉన్న ఫిష్ మార్కెట్ ఇదే కావడం ఆనందంగా ఉంది. వ్యాపారులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇది వ్యాపారులు, వినియోగదారులకు అనుకూలంగా ఉంటుంది.

- బొట్టా పరదేశీ యాదవ్

అన్ని ఒకే చోట లభ్యం



గతంలో ఈ బజార్ చాలా దారుణంగా ఉంది. ఎమ్మెల్యే వాసుపల్లి చొరవతో దీనికి మహర్దశ పట్టింది. బజార్ ప్రారంభమైతే చేపలు, మాంసం, కూరగాయలు, పండ్లు ఒకేచోట లభ్యమవుతాయి.

- జి.వినయ్

ముస్లింల సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే వాసుపల్లి

పూర్ణామార్కెట్: ముస్లింల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముస్లిం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. 23వ వార్డు చెంగల్రావుపేట మసీదు వద్ద శుక్రవారం ఆ యన ముస్లిం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్‌కు వచ్చిన ముస్లింల నుంచి ఎమ్మెల్యే వినతులను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆ దేశించారు. 23వ వార్డుకు చెందిన ముబియా అనే ముస్లిం దివ్యాంగురాలికి ఐదు వేల రూపాయలు సొంత నిధుల నుంచి అందజేశారు. ఆమెకు వెంటనే వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



29వ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

29వ వార్డులో..

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డు అచ్చియ్యమ్మపేట ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 150 మంది పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఇకపై ప్రతి శుక్రవారం ఈ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బర్రి కోదండం, దాసన సత్యనారాయణ, సీహెచ్‌ఎస్ సత్యనారాయణ, పాడి కృష్ణ, రాజేశ్వరరావు, జోనల్ కమిషనర్ చక్రధరరావు, నీటి సరఫరా విభాగం ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు

'విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి'

వన్‌టౌన్: విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ డైరెక్టర్ గోడి నర్సింహాచారి ఆధ్వర్యంలో పలువురు డైరెక్టర్లు అమరావతిలో మంత్రిని కలిసి వినతిప్రతం అందజేశారు. విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తుల గడువు పెంచినందుకు నర్సింహాచారి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్లకు సంబంధించిన సమావేశాలకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు హాజరు కావడంలేదని మంత్రికి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రభుత్వం నియమించిన ఫెడరేషన్లు మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశానికి బీసీ సంక్షేమ శాఖాధికారులు కచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు. ఫెడరేషన్ల ఛైర్మన్లకు రెండు లక్షల రూపాయల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ఇస్తున్నదని, డైరెక్టర్లు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో డైరెక్టర్లకు కూడా గౌరవ వేతనం ప్రభుత్వం నుంచి అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ డైరెక్టర్లు దశరథాచారి, ఎం.కోటేశ్వరరావు, బి.వేంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం : విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రస్తుతం అందుబాటులో వున్న వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వీల్‌చైర్‌ను వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాల్సి వుంటుంది. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది ఒక సహాయకుని (పోర్టర్) ఏర్పాటు చేస్తారు. అతని సేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు అధికారంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనరావు తెలిపారు. వీల్‌చైర్ సౌకర్యం కోసం ముందస్తుగా తెలియజేయాలనుకునే వారు ఫోన్:0891-2883555లో సంప్రదించాల్సి ఉంటుంది.

45వ రోజుకు చేరిన మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానిక మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలంటూ స్థానికులు చేపట్టిన మద్యం ఉద్యమం శుక్రవారం 45వ రోజుకు చేరింది. అధిక సంఖ్యలో మహిళలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు విశేష పూజలు

జగదాంబ సెంటర్: జగదాంబ సెంటర్ పరిధిలో కొలువుదీరిన ఎల్లమ్మ అమ్మవారికి శ్రావణ మాస రెండవ శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.

'మహిళా ఉద్యోగిని విధుల్లోకి తీసుకోవాలి'

జగదాంబ సెంటర్: ఆరేళ్లుగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని కులవివక్షతో తొలగించడం దారుణమని, వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో అవుట్‌సోర్సింగ్ విధానంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్న బి.కామేశ్వరిని అక్కడి సూపరింటెండెంట్ ఇంజనీర్ కుల వివక్షతో విధుల నుంచి తొలగించారని ఆరోపించారు. ఆమెపై ఆధారపడ్డ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. వెంటనే తక్షణమే ఆమెను విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం చిట్టిబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఇ.కుమారి, జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటరావు, పి.వీర్రాజు, పి.శివ, ఎం.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూడో జోన్‌కు 11,242 పింఛన్లు మంజూరు

జ్ఞానాపురం: జీవీఎంసీ మూడో జోన్‌కు ఆగస్టు నెలలో 11,242 మందికి పింఛన్లు మంజూరు చేసినట్టు ఏపీడీ నాగమణి తెలిపారు. వీటిలో 29వ వార్డుకు 1209 మందికి 13,38,500 రూపాయలు మంజూరు చేశామన్నారు. ఈ నెల 8వ తేదీలోగా అర్హులకు పింఛన్లు అందజేసే ఏర్పాట్లు చేశామన్నారు. శుక్రవారం 19 నుంచి 30 వార్డుల్లో పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. 29వ వార్డు పింఛన్ల పంపిణీని ఈ వార్డు టీడీపీ నేత బర్రి కోదండం పర్యవేక్షించారు.

పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా



అక్కయ్యపాలెం నుంచి అబిద్‌నగర్ వెళ్లే రోడ్డులో శ్రీసాయి బృందావనం విద్యానికేతన్ వద్ద పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతున్నది. రెండు రోజులుగా ఇదే పరిస్థితి. ప్రధాన పైపులైన్ నుంచి అక్కయ్యపాలెం ప్రాంతానికి కొళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ లీకై ఎక్కువ నీరు రోడ్డుమీదకు వచ్చేస్తున్నది. దీంతో రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహనచోదకులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ నీరు లీకవడంతో పైపులైన్‌లో నీటి ప్రవాహ సామర్థ్యం తగ్గి కొన్ని ప్రాంతాలకు నీరు సరఫరా తగ్గిపోయింది. ఫలితంగా.. ఆయా ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ నీటిసరఫరా విభాగం అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పైపులైన్ లీకేజీలను అరికట్టాలని కోరుతున్నాం.

- జగదీష్ బసరమాని, అక్కయ్యపాలెం

అనుమతి లేని ఔషధ వ్యాపారిపై ఫిర్యాదు

సీతంపేట : లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తున్న ఒక దుకాణంపై మత్తుమందుల నియంత్రణ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడి చేసి మందులను స్వాదీనం చేసుకొని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. సీతంపేటలో జీకే సెంట్రల్‌లో మిసెస్ రిచార్డ్స్ లైఫ్ సైన్స్ పేరిట సీహెచ్ గణపతి రెడ్డి లైసెన్స్ తీసుకొని మందులు ఏజెన్సీని నడుపుతున్నాడు. ఈ క్రమంలో అదే లైసెన్స్‌పై దొండపర్తి పులివారి వీధిలో మందుల దుకాణం తెరిచి అనుమతి లేని పలు రకాల సిరప్‌లను అమ్ముతున్నాడు. ఈ సమాచారం అందుకున్న మత్తుమందుల నియంత్రణ అధికారులు అకస్మిక దాడులు చేశారు. దాడులో లైసెన్స్ లేకుండా అమ్ముతున్న మందులను స్వాధీనం చేసుకున్నారు. మత్తుమందుల నియంత్రణ అధికారిణి ఇన్‌స్పెక్టర్ కె.ఇందిరాభారతి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ ఆర్.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'తూర్పుకాపులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలి'

విశాఖపట్నం : తూర్పుకాపులకు ధ్రువపత్రాల మంజూరులో తహసీల్దార్లు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్‌ను సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో సంఘం ప్రధాన కార్యదర్శి కొరుకొండ సాంబశివరావు, కె.రామనాయుడు, ఎన్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెం, శ్రీనివాసనగర్‌లో గజిబిజిగా ఉన్న తీగలతో స్తంభాలు



శ్రీనివాసనగర్‌లో దీపాలు వేసేందుకు ఏర్పాటు చేసిన వైర్లు

అపరిమిత కనెక్షన్లతో అవస్థలు

- విద్యుత్తు స్తంభాలకు లెక్కకు మించి సర్వీసులు
- తరచూ సరఫరాకు అంతరాయం

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 33వ వార్డు తాటిచెట్లపాలెంలో ఇళ్లకు విద్యుత్తు సరఫరా చేసే స్తంభాలకు లెక్కకు మించి కనెక్షన్లు ఉండడంతో తీగలు గజిబిజిగా ఉన్నాయి. ఈ స్తంభాల పైకి చూడగానే అంతా గందరగోళంగా కనిపిస్తుంటుంది. విద్యుత్తు తీగలకు తోడు టీవీ ప్రసారాలు చేసే కేబుల్ వైర్లు కూడా స్తంభాలకు వేలాడదీయడంతో మరింత అయోమయ పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో ఏ ఇంటి సర్వీసు తీగకు స్తంభంపై సమస్య ఏర్పడినా సరిచేయడం విద్యుత్తు సిబ్బందికి తలకు మించిన పని అవుతున్నది. ఈ కారణంగా ఇళ్లకు సరఫరా ఆగిపోయినా స్తంభంపై తీగను సరి చేసేందుకు సిబ్బంది సకాలంలో రావడం లేదని, దీనివల్ల రోజుల తరబడి ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని స్థానికులు వాపోతున్నారు. వర్షం వస్తే కొన్నిసార్లు వైర్ల నుంచి నిప్పులు పడుతుంటాయని, ఆ సమయంలో పెద్ద శబ్ధం రావడంతో భయం వేస్తుంటుందని అంటున్నారు. స్తంభంపై నిప్పులు రాజుకున్నపుడు కొన్ని సర్వీసు వైర్ల కనెక్షన్లు పోతుంటుందని, దీంతో సిబ్బంది వద్దకు పరుగులు తీయాల్సి వస్తున్నదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తరచూ ఎదురవుతుంటుందని, ఇందుకు ఒక స్తంభానికి అపరిమిత కనెక్షన్లు ఉండడమే కారణమని సిబ్బంది చెబుతున్నారని అంటున్నారు. అయితే, సమస్య శాశ్వత పరిష్కారానికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు.

అలాగే శ్రీనివాసనగర్‌లో ఓ స్తంభం వద్ద స్విచ్ బోర్డుతో పని లేకుండా రెండు తీగలు కలపడం ద్వారా రాత్రి పూట విద్యుత్తు దీపాలు వెలిగిస్తున్నారు. ఆ వైర్లకు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా స్తంభానికి కట్టి ఉంచుతున్నారు. దీనివల్ల ఎప్పుడు ఎవరు అజాగ్రత్తతో వైర్లను తాకి ప్రమాదానికి గురవుతారోనని భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

సీతమ్మధార కూడలిలో వాహనాల తనిఖీలు



సీతమ్మధార : వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు

సీతమ్మధార : సీతమ్మధార కూడలి అల్లూరి సీతరామారాజు విగ్రహం సమీపంలోని ద్వారకా అవుట్ పోస్టు వద్ద శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. సీఐ ఎం.రాంబాబు, ఎస్ఐ అడపా సత్యారావు, ట్రాఫిక్ ఎస్ఐ భరత్‌కుమార్ తమ సిబ్బందితో రోడ్డుపై పహారా కాసి వాహనాలన్నింటిని తనీఖి చేశారు. దీంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది. అటుగా వెళ్లే ప్రతి వాహనం ఆపి రికార్డులు తనిఖీ చేశారు. అనుమానం ఉన్న వాహనాలను ఆపి క్షుణంగా పరిశీలించారు. వాహనాలు రికార్డులు లేని వారికి, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఉన్న వారిపై కేసులు నమోదు చేసి వారికి జరిమానా విధించారు. కార్లు, పెద్ద వాహనాలు ఇలా అన్ని వాహనాల డిక్కీలను తెరిచి క్షుణ్ణంగా పరిశీలించా. పోలీసులు ఉన్నపళంగా పెద్ద ఎత్తున వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండడంతో ఏం జరిగిందో తెలియని అయోమయం నెలకొంది. పలువురు తనిఖీలు చేస్తున్న పోలీసులు చుట్టూ చేరి చూడసాగారు. పోలీసులు నాకా బందీలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్నట్టు తెలుసుకుని వెనుదిరిగారు. పోలీసులు సుమారు 150 పైగా వాహనాలు తనిఖీ చేశారు. ఆరు వాహనాదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు మరికొద్ది మందికి ఈ చలానాలు, కొన్ని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్, అధిక స్థాయిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పీఎస్‌ల పరిధిలో..

తాటిచెట్లపాలెం : కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు శుక్రవారం మధ్యాహ్నం పలు వాహనాల తనిఖీ నిర్వహించారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో నాకా బందీ నిర్వహించాలని సంబంధింత పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందడంతో సీఐలు, ఎస్ఐలు కలిసి వేర్వేరు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇటీవల నగరంలో పలు వాహనాలతో నేరాలు జరుగుతున్నాయని పార్కింగ్‌లో వుంచిన వాహనాలు చోరీ జరుగుతున్నాయని పోలీసులకు ఫిర్యాదు అందడంతో నాకాబందీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తనిఖీల్లో అనుమానం కలిగిన వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. పూర్తి ఆధారాలు చూపిస్తే సీజ్ చేసిన వాహనాలను వాహనదారులకు అందజేస్తామని పోలీసులు తెలిపారు. కంచరపాలెం, తాటిచెట్లపాలెం, ఊర్వశి జంక్షన్, బిర్లా జంక్షన్‌లో తమ సిబ్బంది కలిసి వాహనాల తనిఖీ నిర్వహించినట్టు కంచరపాలెం, ఎయిర్‌పోర్టు సీఐలు చంద్రశేఖర్, ప్రభాకర్ తెలిపారు.

సీఎంపై జగన్ వ్యాఖ్యలు అనుచితం

- టీడీపీ నేతల అభ్యంతరం, నిరసన



జగన్ చిత్రపటాలు దహనం చేస్తున్న టీడీపీ నేతలు

మురళీనగర్ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రతిపక్షనేత జగన్ చేసిన వ్యాఖ్యలు అనుచితమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టీడీపీ నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగరావు ఆధ్వర్యంలో బిర్లా కూడలిలో జగన్ చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఇలాంటి దురుద్దేశ, హింసాపూరిత వ్యాఖ్యలు చేయడం ఎవరికైనా తగదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఏ1 నిందితుడుగా ఉన్న జగన్ వంటి వారి ప్రవర్తన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశాయురర. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి మాటలు తగవని, తక్షణమే సర్వత్త్రోర న్యాయస్టానం ఆయన మాటాలను సుమోటోగా స్వీకరించి జగన్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ 39వ వార్డు నాయకులు మూలరాము, ఎన్.ఉదంతరావు, ఎం.నాగేశ్వరరావు, పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం : విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రస్తుతం అందుబాటులో వున్న వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వీల్‌చైర్‌ను వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాల్సి వుంటుంది. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది ఒక సహాయకుని (పోర్టర్) ఏర్పాటు చేస్తారు. అతని సేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు అధికారంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనరావు తెలిపారు. వీల్‌చైర్ సౌకర్యం కోసం ముందస్తుగా తెలియజేయాలనుకునే వారు ఫోన్ : 0891-2883555లో సంప్రదించాల్సి ఉంటుంది.

రైవాడ పైపులైన్ లీకేజీ

తాటిచెట్లపాలెం : తాటిచెట్లపాలెం సంతోషిమాత కాలనీలో రైవాడ నీటి సరఫరా లైన్‌కు సంబంధించిన పైపులైను లీకు కావడంతో కాలువలోని తాగునీరు వృథాగా పోతున్నది. కాలువకు వున్న ఈ పైపులైను కొద్ది రోజులుగా రంధ్రాలు ఏర్పడడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. ఫిర్యాదు చేసినా ఇంతవరకు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.





● లంకెలపాలెంలో రైతుబజారు ఏర్పాటు చేయాలి

లంకెలపాలెంలో రైతు బజారు ఏర్పాటు చేయాలి. పరిసరాల గ్రామాల్లో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటివాటిని పండించే రైతులు ఉన్నారు. పారిశ్రామిక ప్రాంతానికి కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో కొనుగోలుదారులు కూడా ఎక్కువ మంది ఉన్నారు. అందువల్ల ఇక్కడ రైతు బజారు ఏర్పాటు చేయడం అవసరం. ఇక్కడ రైతుబజారు లేకపోవడం వల్ల రైతులు పండించిన పంటలు గాజువాక లేక అనకాపల్లి రైతుబజార్లకు తీసుకెళ్లి అమ్ముతున్నారు. పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కొనుగోలు దారులు కూడా ఆయా ప్రాంతాలకు వెళ్లి తమకు కావలసిన కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ పండించిన పంటలు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళి అమ్మడం, ఇక్కడి వారు అక్కడికి వెళ్లి కొనుగోలు చేయడం వల్ల ఇరువురికి సమయం, డబ్బు వృథా అవుతున్నది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- కె. ప్రకాశరావు, లంకెలపాలెం జంక్షన్

పిల్లా సన్యాసిరావుకు బళ్లారి రాఘవ అవార్డు

పెందుర్తి : సుజాతనగర్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు పిల్లా సన్యాసిరావుకు నాటకర రంగ పితామహుడు బళ్లారి రాఘవ అవార్డు లభించింది. ఈ మేరకు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్ణాటకలోని బళ్లారిలో గురువారం జరిగిన కార్యక్రమంలో సన్యాసిరావు ఈ అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తొలుత పిల్లాను ఘనంగా సత్కరించారు. పిల్లా నాలుగు దశాబ్ధాలుగా నాటకరంగానికి విశేష సేవలందించారు ఇప్పటివరకు రెండు వేల ప్రదర్శనలు ఇచ్చారు. నాటక రంగ కళాకారుడు, ప్రయోక్త, దర్శకుడుగా అనేక అవార్డులు, బిరుదులు, సత్కారాలు పొందారు. బీహెచ్‌పీవీలో పనిచేసి పదవీవిరమణ పొందిన పిల్లా ఏడుపదుల వయస్సులోను నాటకాల్లో నటిస్తున్నారు. బళ్లారి,రాఘవ అవార్డు పొందిన తొలి తెలుగువాడు తానేనని పిల్లా సన్యాసిరావు చెప్పారు.


పిల్లా సన్యాసిరావు

విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ముప్పు

వేపగుంట : ప్రహ్లాదపురం దరి సింహాద్రి ఆసుపత్రి ఆనుకొని ఉన్న ఓ విద్యుత్ స్తంభం ప్రమాదపు అంచున ఉంది. ఈ స్తంభం ఎప్పుడు కూలిపోతుందో చెప్పలేని పరిస్థితి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో దీనికి అనుబంధంగా మరో సిమెంట్ స్తంభం వేశారు. ఇనుప స్తంభం పూర్తిగా బీటలు వారింది. ఒక పక్కన ఆసుపత్రి మరోవైపు భరత్‌నగర్ రోడ్డు ఉండడంతో స్తంభం కూలితే పెనుప్రమాదం సంభవిస్తుందని స్థానికులు అంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎటువంటి ప్రమాదం జరగకముందే విరిగిన స్తంభాన్ని తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


ప్రమాదకరంగా మారిన స్తంభం ఇదే, ఇన్‌సెట్‌లో బీటలు వారిన స్తంభం

మురుగుతోనే సహవాసం

- ● ఇళ్ల మధ్య మురుగునీటి నిల్వ
- ● సాయినగర్ వాసుల పాట్లు
- ● రోగాల బారిన పడుతున్న ప్రజలు
- ● మంచినీటి వనరులు కలుషితం


ఇంటిని ఆనుకొని నిల్వ ఉన్న మురుగునీరు

పరవాడ: జీవీఎంసీ పరిధి దేశపాత్రునిపాలెం శివారు సాయినగర్ వాసులు మురుగునీటితో ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ వారిని పట్టించుకునే నాథుడే లేకపోయాడు.

జీవీఎంసీ పరిధి 56వ వార్డులో సాయినగర్‌కాలనీ ఆనుకొని పవర్‌గ్రిడ్ ప్రహారీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కాలనీ వైపు వున్న గెడ్డను పవర్‌గ్రిడ్ అధికారులు పూడ్చివేశారు. అప్పటి నుంచి కాలనీ వాసులకు కష్టాలు వెుుదలయ్యాంుు. ఇళ్లల్లోని వాడుకనీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో నీరంతా ఆవాసాల మధ్యే నిల్వ వుండిపోతుంది. ఏళ్ల తరబడి నీరు నిల్వ ఉండిపోయి ఆ ప్రాంతం మురుగునీటి చెరువులా మారింది. మురుగు నిల్వ వల్ల పరిసరాలు దుర్వాసనతో నిండిపోయాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుంది. కాలనీ మురుగునీటి ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. అంతేకాక ఈ ప్రాంతంలో నివాసముంటున్న వారు తరచూ రోగాల బారిన పడుతున్నారు. ఇళ్లు విడిచి వెళ్లలేక అక్కడే ఉండలేక స్థానికులు నరకం అనుభవిస్తున్నారు. అంతేకాక తాగునీటి వనరులు కూడా నాశనమవుతున్నాయి. ఇప్పటికే రెండు బావుల్లో మురుగునీరు చేరింది. విశాఖను స్మార్ట్ సిటీగా మారుస్తామంటున్న అధికారులకు, నేతలకు నగర నడిబొడ్డున ఉన్న ఈ కాలనీ కనిపించకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి సాయినగర్‌కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


ఇంటిని ఆనుకొని ఉన్న కాలువ


మురుగు మధ్యలో బోరు

మురుగు మధ్యే జీవనం



మురుగునీటి మధ్యే జీవిస్తున్నాం. మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏళ్ల తరబడి సమస్య అలాగే ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎప్పుడూ ఇటు వైపు రారు. ఏ జన్మలోనో పాపం చేశాం. ఇప్పుడు అనుభవిస్తున్నాం.

- వో.రమాదేవి

పట్టించుకోవడం లేదు



మాబాధలను అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దుర్గంధం మధ్యే బతుకు వెల్లదీస్తున్నాం. తరచూ రోగాల బారిన పడుతున్నాం. అయినప్పటికీ ఏ ఒక్కరూ స్పందించడం లేదు. ఇది చాలా అన్యాయం.

- వై.నాగేశ్వరరావు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెందుర్తి : మండల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న సుజాతనగర్ 33-11 కేవీ సబ్‌స్టేషన్ 11కేవీ వుడా ఫీడర్ ప్రాంతంలోశనివారం మరమ్మతులు నిర్వహిస్తున్నామని విద్యుత్ ఏడీఈ బీకే నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా శనివారం ఉదయం తొమ్మిది గంటలు నుంచి మధ్యాహ్నం రెండు గంటలు వరకు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు. సుజాతనగర్ ఏ జోన్, బీ జోన్, సప్తగిరినగర్, గణేష్‌నగర్, అండేడ్కర్ నగర్, క్రాంతినగర్, ప్రశాంతినగర్, సత్యానగర్, వుడా కాలనీ, గాంధీనగర్, విద్యుత్ పంప్ హౌస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదాలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నిప్పులు చెరుగుతున్న సూరీడు - అల్లాడుతున్న జనం

పరవాడ: ఐదు రోజులుగా కాస్తున్న ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవిని తలపించే విధంగా సూర్యుడు నిప్పులు చెరగడంతో ఉదయం 11 గంటలకే రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఆగస్టు నెలలో ఇలాంటి ఎండలను తామెన్నడూ చూడలేదని వృద్ధులు చెబుతున్నారు. ఎండ వేడిమిని తట్టుకోలేక రోజు కూలీలు చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు. శుక్రవారం విపరీతంగా కాసిన ఎండ వేడిమిని తట్టుకోలేక జాజులవానిపాలెం సమీపంలో గల నీటి కుంటలలో పాడి గేదెలు సేద తీరడం కనిపించింది.


జాజులవానిపాలెం సమీపంలో సేదతీరుతున్న గేదెలు

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం : విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రస్తుతం వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వీల్‌చైర్‌ను వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాల్సి వుంటుంది. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది ఒక సహాయకుని (పోర్టర్) ఏర్పాటు చేస్తారు. అతని సేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు అధికారంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనరావు తెలిపారు. వీల్‌చైర్ సౌకర్యం కోసం ముందస్తుగా తెలియజేయాలనుకునే వారు ఫోన్:0891-2883555లో సంప్రదించాల్సి ఉంటుంది.

మంచినీటి బోరుతో అవస్థ


రహదారిలో మధ్యలో వున్న మంచినీటి బోరు

లంకెలపాలెం : కన్నూరు పంచాయతీ పరిధి లంకెలపాలెం - సబ్బవరం ప్రధాన రహదారి నుంచి కొండపైన వున్న కాలనీకి వెళ్ళే మార్గంలో ఏర్పాటుచేసిన మంచినీటి బోరు ప్రాణసంకటంగా మారింది. అధికారులు నిర్లక్ష్యంగా రహదారి మధ్యలో బోరును ఏర్పాటు చేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కాలనీవాసులు రాకపోకలు సాగించే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రిళ్లు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కాలనీకి కొత్తగా వచ్చేవారు ఎక్కువగా ఈ బోరును ఢీకొంటున్నారని స్థానికులు అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బోరును ఇక్కడ నుంచి తొలగించాలని, లేకుంటే రహదారిని వెడల్పు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



చీరలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు పోతలనాయుడు, లక్ష్మి దంపతులు

మహిళలకు చీరలు పంపిణీ

ఆర్పీపేట: జీవిఎంసీ 41వ వార్డు పరిధి తుమ్మడిపాలెంలో వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు పోతలనాయుడు ఆడపడుచులు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా వార్డు పరిధిలో గల మహిళలకు చీరలను పంపిణీ చేసినట్టు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 250 మంది మహిళలకు చీర, పసుపు, కుంకుమలను అందజేశారు. ఈ సందర్భంగా పోతలనాయుడు మాట్లాడుతూ మహిళలు ఆదరణతోనే రాష్ట్రంలో చంద్రబాబు పాలన సస్యశ్యామలంగా ఉందని కొనియాడారు. తెలుగు మహిళలను సత్కరించడం టీడీపీకి ఆనవాయితీ అన్నారు. అందులో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేశామన్నారు.



మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు

'విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి'

విశాఖపట్నం: విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కార్పొరేషన్ డైరెక్టర్ గోడి నర్సింహాచారి ఆధ్వర్యంలో పలువురు డైరెక్టర్లు అమరావతిలో మంత్రిని కలిసి వినతిప్రతం అందజేశారు. విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తుల గడువు పెంచినందుకు నర్సింహాచారి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్లకు సంబంధించిన సమావేశాలకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు హాజరు కావడంలేదని మంత్రికి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రభుత్వం నియమించిన ఫెడరేషన్లు మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశానికి బీసీ సంక్షేమ శాఖాధికారులు కచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు. ఫెడరేషన్ల ఛైర్మన్లకు రెండు లక్షల రూపాయల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ఇస్తున్నదని, డైరెక్టర్లు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో డైరెక్టర్లకు కూడా గౌరవ వేతనం ప్రభుత్వం నుంచి అందించాలని విజ్ఞప్తి చేశారు.

జనావాసాల మధ్య సెప్టిక్ వ్యర్థాలు



నివాసాల మధ్య ఉన్న కాలువలో వదులుతున్న సెప్టిక్ వ్యర్థాలు

పట్టించుకోని అధికారులు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో వివిధ చోట్ల మరుగుదొడ్ల నుంచి తీస్తున్న వ్యర్థాలను దూర ప్రాంతాలలో వదలకుండా జనావాసాల మధ్య ఉన్న కాలువలలోనే వదిలేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా సెప్టిక్ ట్యాంక్‌ల వాహనాలపై జీవీఎంసీ అధికారులు దృష్టి సారించకపోవడం వలన వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రాత్రి సమయాలలో ఈ సెప్టిక్ ట్యాంక్‌లను క్లీన్ చేస్తుంటారు. అప్పుడు ఎవరి దృష్టి లేకపోవడం వలన వీధి కాలువల్లోనే వ్యర్థాలను వదిలేస్తున్నారు. అయితే తెల్లారి లేచి చూసేసరికి ఆ ప్రాంతంలో భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నది. దీనివలన వ్యాధులు ప్రబలే అవకాశాలు కూడా ఉన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కసారి సెప్టిక్ ట్యాంక్‌లో నుంచి తీసిన వ్యర్థాలను కాలువలోనే పడవేస్తున్న సమయంలో స్థానిక యువకులు గమనించి ఆ ట్యాంక్ సిబ్బందిని పట్టుకొని జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు అప్పట్లో ఆ వాహనం యజమానిపై చర్య తీసుకున్నారు. అందువలన ఏ ఒక్కరు ఇటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మనకెందుకేలే అని వదిలేయకుండా జీవీఎంసీ అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.





సింధియా కూడలిలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

పారిశ్రామిక ప్రాంతంలో తనిఖీలు

సింధియా: రహదారి ప్రమాదాలు, దొంగతనాల సమస్యలను అరికట్టే చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాపురం పోలీసులు శుక్రవారం 'నాకాబందీ కార్యక్రమాన్ని సింధియా కూడలిలో చేపట్టారు. ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహనాలను ఆపి వాహనఛోదకుల పత్రాలను తనిఖీలు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని పట్టుకుని అపరాధ రుసుములు రశీదులిచ్చారు. మరికొందరికి, ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేపట్టారు.

సమగ్ర పత్రాలు లేని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో సీఐలు కోటేశ్వరరావు, ఎల్.భాస్కర్‌రావు, ఎస్ఐలు దాలిబాబు, లాఆండ్ఆర్డర్ ఎస్ఐ రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ ఎంఎన్ త్రినాథ్, ఏఎస్ఐ చిట్టిబాబు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణలో భజనలు కీలకం

అప్పన్న దేవస్థానం ఈవో రామచంద్రమోహన్

సింహాచలం: హైందవ ధర్మ పరిరక్షణలో భజనలు ప్రధాన భూమిక వహిస్తాయని సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ అన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ నేతృత్వంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్, సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింహగిరి నృసింహ మండపంలో పదిహేను రోజులపాటు జరిగిన భజన గురువుల శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. శిక్షణ పొందిన గురువులు తమ గ్రామా ల్లో 25మంది సభ్యులతో కూడిన భజన బృందాలను తయారు చేసి వివరాలను అందజేయాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారందరికి ధ్రువపత్రాలను, పారితోషికాలను ఈవో అందజేశారు. శిక్షణా కాలంలో భజన గురువులకు భోజనం, వసతి సౌకర్యాలను అప్పన్న ఆలయ ఏఈవో ఆర్వీవీఎస్ ప్రసాద్ సమకూర్చారు.



ధ్రువపత్రాలు అందజేస్తున్న ఈవో రామచంద్రమోహన్

'తూర్పుకాపులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలి'

విశాఖపట్నం: తూర్పుకాపులకు ధ్రువపత్రాల మంజూరులో తహసీల్దార్లు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ వినియోగదారులకు నిరంతర సేవలు అందించాలి

శ్రీహరిపురం: విద్యుత్ వినియోగదారులకు నిరంతరం ఏవిధంగా విద్యుత్‌ను సరఫరా చేయాలి అనే దానిపై శ్రీహరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో ఆ శాఖ అధికారులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. మల్కాపురం విద్యుత్ ఉపకేంద్రం నేతృత్వంలో పెదగంట్యాడ టౌన్, పెదగంట్యాడ రూరల్ విద్యుత్ ఉపకేంద్రాల సిబ్బందితో జరిగిన అవగాహన కార్యక్రమానికి డివిజనల్ ఇంజనీర్ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగం పట్ల అవగాహన కల్పించడం ద్వారా విద్యుత్ ఎంతో ఆదా అవుతుందని తెలిపారు. అంతేకాకుండా మీ సేవలో విద్యుత్ వినియోగదారులు ఏవిధంగా సేవాలు పొందవచ్చుననే దానిపై సిబ్బందికి వివరించారు. ఫిర్యాదు అందిన వెంటనే తక్షణమే హాజరై ఆ సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఇలా సేవలు అందించడం వలన విద్యుత్ శాఖపై ప్రజలకు మంచి అభిప్రాయం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం విద్యుత్ ఉపకేంద్రం ఏడీఈ ఎన్.అప్పలనాయుడు, శ్రీహరిపురం ఏఈ సత్యారావు, మల్కాపురం ఏఈ బి.కృష్ణ, పెదగంట్యాడ టౌన్ ఏటీ కె.సన్నిరాంబాబు, పెదగంట్యాడ రూరల్ ఏఈ జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు విమాన్‌నగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు పరిధి విమాన్‌నగర్ ప్రాంతంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. విమాన్‌నగర్ రహదారి విస్తరణ పనుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.



దేవమాత తేరు ఊరేగింపు

వైభవంగా దేవమాత తేరు ఊరేగింపు

విశాఖపట్నం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి భక్తులు రావులపల్లి, వడిచెర్ల వీధుల్లో తేరు ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిగీతాలు ఆలపించారు. తొలుత చర్చిలో జపమాల చేశారు. అనంతరం ఈ ఊ రేగింపు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని శాఖలు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహించాలి. పెట్టుబడులు, రుణాలు, ముడిసరకులు ఈ కార్పొరేషన్ ద్వారా సమకూర్చాలి. చేనేత ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలి. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న చేనేత కార్మిక రంగాన్ని తిరిగి అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో దీనికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలి. ఈ మేరకు జిల్లా మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తగిన చొరవ చూపాలి.

పప్పు రాజారావు, శ్రీనగర్

నాలుగు వీధిలైట్లు వెలగడం లేదు

జీవీఎంసీ 50వ వార్డు పరిధి అశోక్‌నగర్‌లో నాలుగు వీధిలైట్లు వెలగడంలేదు. నెల రోజుల క్రితం ఇవి మరమ్మతులకు వచ్చాయి. కాలనీలో నాలుగు లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఆయా ప్రాంతాలు చీకటిగా తయారవుతున్నాయి. వీధిరోడ్ల నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో వీధిలోకి వచ్చేందుకు మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి.

రేగులవలస గౌరీశంకర్, అశోక్‌నగర్

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

పగలూ వెలుగుతున్న వీధి లైట్లు



గంగవరం, పల్లిపాలెం, జాలరి పల్లిపాలెం ప్రాంతాల్లోని వీధిలైట్లు, హైమాస్ట్ లైట్లు పగలు కూడా వెలుగుతున్నాయి. నాలుగు ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలోని సుమారు 30 లైట్లు ఇలా పగలూ వెలుగుతున్నాయి. వీటిలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల పదిరోజులుగా ఇదే పరిస్థితిలో ఉన్నాయి. విద్యుత్‌ను పొదుపుగా వాడాలని ఏపీఈపీడీసీఎల్, జీవీఎంసీ అధికారులు ప్రకటిస్తున్నారు. కాని మూడు కాలనీల్లోని వీధిలైట్లు, హైమాస్ట్ లైట్లు పగలు వెలుగుతుండడం వల్ల అధిక మొత్తంలో విద్యుత్ దుర్వినియోగం జరుగుతోంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఐడి సురేష్ బాబు, గంగవరం

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం

పెదగంట్యాడ: జీవీఎంసీ 55వ వార్డు మరడ దాసరిపేటలో కొలువైయున్న శ్రీవరసిద్ధి వినాయక ఆలయం ఐదో వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయంలో పూజలు, హోమాలు నిర్వహించారు. వైసీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, దేవాడ మాజీ సర్పంచ్ బట్టు సన్యాసిరావు, ఎంపీ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

6న తెలిక కుల సంక్షేమ సంఘం సమావేశం

పెదగంట్యాడ: ఈనెల ఆరో తేదీన తెలిక కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించనున్నట్టు సంఘం చైర్మన్ జీవీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఏడీ జంక్షన్‌లో ఉన్న శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరుగుతుందని తెలిక కులస్థులంతా తప్పకుండా హాజరవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

నిరుపయోగంగా జీవీఎంసీ వ్యాపార సముదాయాలు

జీవీఎంసీ స్థలాల్లో అనధికార దుకాణాలు!

గ్రేటర్ ఆదాయానికి గండి



గాజువాక టౌన్: జోన్ పరిధిలోని పలుచోట్ల జీవీఎంసీ వ్యాపార సముదాయాలు నిరుపయోగంగా ఉండగా, వ్యాపారసముదాయాల ప్రాంతంలోనే కొంతమంది అనధికారికంగా షాపులు నిర్వహిస్తున్నారు. దీంతో జీవీఎంసీ నిధులకు గండిపడుతోంది. గాజువాక సుధా హోటల్ ప్రాంతంలో, వడ్లపూడి తదితర ప్రాంతాల్లో జీవీఎంసీ నిధులతో వ్యాపార సముదాయాలు నిర్మించింది. షాపులకు అద్దె ఎక్కువ నిర్ణయించడంతో పాటు వేలంపాటకు వ్యాపారులు పెద్దగా హాజరు కాకపోవడంతో ఏళ్ల తరబడి షాపులు ఖాళీగానే ఉన్నాయి. మరోవైపు.. వ్యాపారులు మాత్రం అనధికారికంగా షాపులు నిర్వహించుకుంటున్నారు. దీంతో జీవీఎంసీ ఆదాయానికి గండి పడుతోంది. అద్దెలు ఆమోదయోగ్యంగా ఉంటే షాపులు తీసుకునేందుకు ముందుకొస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అద్దె వసూలు చేస్తున్నాం
సోమన్నారాయణ, జోనల్ కమిషనర్



మునిసిపల్ స్థలాల్లో అనధికారికంగా వ్యాపారులు చేస్తున్న వారి నుంచి అద్దె వసూలు చేస్తున్నాం. సుధా హోటల్ పక్కనున్న షాపులకు వేలం పాట నిర్వహించి వినియోగంలోకి తీసుకువస్తాం. వడ్లపూడిలో కూడా షాపులను వ్యాపారులకు కేటాయించి వారి నుంచి అద్దె వసూలు చేస్తాం.

కాలుష్య నిర్మూలనకు చర్యలు తీసుకోండి

కూర్మన్నపాలెం: కాలుష్య నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతూ తిరుమల నగర్ వాసులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తిరుమల నగర్ కాలనీకి ఆనుకుని ఉన్న పలు కర్మాగారాల వల్ల ధ్వని, జల, వాయు కాలుష్యం ఎక్కువగా జరుగుతోందన్నారు. కాలుష్యం వల్ల వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ ప్రతినిధులు నాగభూషణరావు, సోము సతీశ్, రంజిత్, ఆనంద్ గణేష్ తదితరులు ఉన్నారు.



పల్లాకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అగనంపూడి: అగనంపూడి సీడబ్ల్యూసీ కమిటీ ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలపై శుక్రవారం స్థానిక మరిడిమాంబ కూడలి వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై రూపొందించిన ప్లకార్డులను ప్రదర్శించి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. కార్లు, ద్విచక్ర వాహన చోదకులను నిలిపివేసి రహదారి భద్రతా నిబంధనలు వివరించారు. వాహన చోదకులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రతినిధులు దువ్వాడ రాంప్రసాద్, శిరంశెట్టి గోవిందరావు, గుదె సుశీలగజేంద్రరావు, మడగల నర్సింగరావు, కొలిపాక అప్పారావు, పెదిరెడ్ల హరినాథ్, గెద్దాడ సత్యనారాయణ పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సీడబ్ల్యూసీ ప్రతినిధులు

పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

అగనంపూడి: తడి, పొడి చెత్తను వేర్వేరుగా తమ సిబ్బందికి అందజేయాలని వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు సూచించారు. డొంకాడ, పినమడక, కొత్తూరు, పూడివానిపాలెం గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణపై శుక్రవారం ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఏఎంహెచ్‌వో జయరామ్ ఆదేశాలమేరకు నిత్యం తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డ్ తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పైడిరాజు, నాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



చెత్తను సేకరించి వ్యాన్‌లోకి ఎక్కిస్తున్న దృశ్యం

వెంకునాయుడుకు పల్లా పరామర్శ

కూర్మన్నపాలెం: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ కార్పొరేటర్ గొర్లె వెంకునాయుడును ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధికి వార్డు పరిధిలో పలు ప్రణాళికలు చేపట్టి పార్టీ పటిష్టానికి గొర్లె వెంకునాయుడు ఎనలేని సేవలు చేశారని అన్నారు. గొర్లె వెంకునాయుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట బొండా జగన్, రాజాన రాజు, మాటూరి లక్ష్మణరావు, దుప్పాడ సన్యాసి రావు, కళ్లెపల్లి శ్రీనివాస వర్మ, సూరిశెట్టి పెంటారావు ఉన్నారు.

లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

పెదగంట్యాడ: లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బాబుజగ్జీవన్‌రామ్ కాలనీవాసులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. లోవోల్టేజ్ సమస్యతో గతకొద్దిరోజులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఈ సమస్య ఇటీవల అధికమవ్వడంతో కాలనీలో పలువురు ఇళ్లల్లో టీవీలు, ఫ్రిడ్జ్, లైట్లు కాలిపోయి ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాత్రి అయ్యేసరికి ఈ సమస్య మరింత ఇబ్బందిగా మారుతోందని, లైట్లు కూడా వెలగని పరిస్థితి ఏర్పడుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వరలక్ష్మి, నూకరత్నం, జ్యోతి, సుజాత, పూజామణి, జ్ఞానేశ్వరి, లావణ్య తదితరులు వున్నారు.

బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

కూర్మన్నపాలెం: రాజులపాలెంలో కె.శ్రీనివాసరాజును కుక్క కరవడంతో గాయలు అయ్యాయి. వెంటనే ఆయన కణితి ఆస్పత్రికి వెళ్లి వ్యాక్సిన్ వేయించుకున్నారు. గత పదిరోజుల్లో ఈ కాలనీలో మరో నలుగురు కుక్క కాటుకు గురయ్యారు. పలుమార్లు జీవీఎంసీ అధికారులకు కుక్కల బెడదపై ఫిర్యాదు చేసినా తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారే తప్ప కుక్కల సమస్యలను పరిష్కరించడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. జోనల్ కమిషనర్ సోమన్నారాయణ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని శ్రీనివాసరాజు తెలిపారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా;
స్క్రీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్క్రీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; లక్ష్మీకాంత్: గౌతమ్ నందా
మోహిని(70ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నందా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నందా
ఎస్ఏఎస్ లలిత (శ్రీహరిపురం): గౌతమ్ నందా
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: గౌతమ్ నందా (ఫస్ట్ షో, సెకెండ్ షో); స్క్రీన్2: ఫిదా; స్క్రీన్3: గౌతమ్ నందా(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

అటు పనులు... ఇటు ఉల్లంఘనులు



విద్యుత్ లైనుకోసం తవ్విన కాలువ

హనుమంతవాక జంక్షన్‌లో మళ్లీ ట్రాఫిక్ కష్టాలు

విస్తరణ పనులతోపాటు విద్యుత్‌లైను పనులు ప్రారంభించడంతో సమస్యలు

రోడ్డు కుదించుకుపోయి, వాహన చోదకుల తీరుతో మిగిలిన వారికి తప్పని పాట్లు

ఆరిలోవ: హనుమంతవాక జంక్షన్ మీదుగా రాకపోకలు జరిపే వాహన చోదకులు ఇప్పుడు ఈ జంక్షన్ పేరుచెబితే హడలిపోతున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ నేపథ్యంలో తరచూ ఈ జంక్షన్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జీవీఎంసీ అధికారులు విస్తరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా జంక్షన్ మీదుగా వెళ్తున్న గెడ్డపై ఉన్న వంతెనను వెడల్పు చేస్తున్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా అధికారులు 'కొండనాలుకకు మందు వేస్తున్నారు...' కానీ ఉన్న నాలుక ఊడకుండా చూడడానికి మాత్రం ఆపసోపాలు పడుతున్నారు. ఓ వైపు పనులు, మరో వైపు వాహన చోదకులు ఇష్టానుసారం వెళ్లిపోతుండడంతో ట్రాఫిక్ పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా జంక్షన్‌లో బీఆర్‌టీఎస్ రోడ్డువైపు కాలువ తవ్వకం పనులు జరుగుతుండడంతో ప్రస్తుతం సమస్య తీవ్రస్థాయికి చేరింది. అన్ని పనులు ఒకేసారి చేపట్టేసి పూర్తి చేసేద్దామన్న అధికారులతీరు సమస్యకు మరింత ఆజ్యం పోసి నట్టవుతోంది. ప్రస్తుతం వంతెన విస్తరణ పనులు, కొండవాలు రక్షణ గోడ నిర్మాణం పనుల వల్లే రోడ్డు బాగా కుదించుకుపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాక మరో పని చేపట్టాల్సిన అధికారులు 132కేవీ భూగర్భ విద్యుత్ లైను నిర్మాణం పనులు కూడా ప్రారంభించేశారు. ఇందుకోసం ఆరడుగులలోతు, ఆరడుగుల వెడల్పున కాలువ తవ్వారు. వంతెన విస్తరణ కోసం గెడ్డవైపు ఇప్పటికే కొంత తవ్వేశారు. దీంతో బీఆర్‌టీఎస్ మలుపువైపు తిరిగే రోడ్డు పదడుగుల కంటే తక్కువకు కుదించుకుపోయింది. ఈ ప్రాంతంలోనే ట్రాఫిక్ ఔట్‌పోస్టు, ఇతర నిర్మాణాలు ఉండడం కొంత అడ్డంకిగా మారింది. వంతెన విస్తరణ, కొండవాలు రక్షణ గోడ నిర్మాణంవల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను కొలిక్కి తెచ్చేందుకు ట్రాఫిక్ పోలీసులు ఏదోలా తంటాలు పడ్డారు. సిగ్నల్ జంక్షన్‌లోను, రక్షణ గోడ మలుపువద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి పరిస్థితి తీవ్రంకాకుండా చేయగలిగారు. పనులు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ సమస్య మరీ ఇబ్బంది లేకుండా సజావుగా సాగుతోందన్న సమయంలో కొండను ఆనుకుని భూగర్భ లైను వేసేందుకు కాలువ తవ్వేశారు. దీంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది. సిగ్నల్ జంక్షన్ వద్ద ఇబ్బంది లేకున్నా కొండవాలు వద్ద తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. కొందరు వాహన చోదకులు తమగోల తమదే అన్నట్లు ఏదోలా వెళ్లిపోవాలనుకోవడమే తప్ప నిబంధనలు పాటించక పోవడంతో ఇతరులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఎప్పటికి పూర్తయ్యేనో?

జంక్షన్‌లో చేపట్టిన పనులన్నీ ఎప్పటికి పూర్తవుతాయన్న విషయం ఎవరూ చెప్పలేకపోతున్నారు. కొండవాలు రక్షణ గోడ నిర్మాణం ప్రారంభించిన వరకు పూర్తిచేశారు. అయితే ఇంకా అటూ, ఇటూ కొండవాలు ఉంది. ఆ ప్రాంతంలో గోడ నిర్మాణం చేపడతారా? లేదా? అన్నది తెలియదు. వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు ఇంకా చాలాకాలం పడుతుందంటున్నారు. ఈ పరిస్థితుల్లో వేగంగా పూర్తిచేయగలిగే భూగర్భ విద్యుత్ లైను పనులైనా పూర్తిచేస్తే కొంతలో కొంత సమస్య పరిష్కారమవుతుందని పరిశీలకులు సూచిస్తున్నారు.



కుదించుకుపోయిన బీఆర్‌టీఎస్‌వైపు రహదారి



హైవేపై నగరంవైపు నిలిచిన ట్రాఫిక్

విమర్శల జడివాడ

ప్రస్తుతం ఈ జంక్షన్‌లో జరుగుతున్న పనులు చూసి వాహన చోదకులు విమర్శల జడివాడ కురిపిస్తున్నారు. ప్రధానమైన జంక్షన్‌లో పనులు చేపట్టేటప్పుడు వాహన రద్దీని దృష్టిలో పెట్టుకోకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అన్ని పనులు ఒకేసారి చేపట్టి పూర్తిచేయాలను కోవడం ఏం ముందు చూపని అడుగుతున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 4 నుంచి రాత్రి ఎనిమిది గంటల మధ్య ఈ జంక్షన్‌లో ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులతో ఉద్యోగులు, విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృత్తి ఉద్యోగాలపై వెళ్లేవారు సకాలంలో చేరలేక అక్రోసం వెల్లగక్కుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాఖపట్నం: పీఅండ్‌టీ కాలనీ 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ జోన్-1 డివిజినల్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరులు తెలిపారు. ఈ కారణంగా ఎమ్మార్వో కార్యాలయం, పీఅండ్ టీ కాలనీ, గాంధీనగర్, పోస్టాఫీస్, టీపీటీ కాలనీలోని కొన్ని ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తామన్నారు. అలాగే ఎన్‌ఈ లేఅవుట్ 11 కేవీ ఫీడర్ నిర్వహణ కారణగా ఎన్‌ఈ లే అవుట్, సీతమ్మధారలోని కొన్ని ప్రాంతాలు, ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రి, రాధాకృష్ణనగర్, మారుతీనగర్ ప్రాంతాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఏపీఎస్‌ఈబీ కాలనీ 11 కేవీ విద్యుత్ ఫీడర్ నిర్వహణ కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దాని పరిధిలోని ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.

హెచ్‌బీ కాలనీ ఫీడర్‌కు మరమ్మతులు

వెంకోజిపాలెం: ఈపీడీసీఎల్ హెచ్‌బీ కాలనీ ఫీడర్‌కు మరమ్మతుల కారణంగా శనివారం దీని పరిధిలోని పలు ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పట్నాయక్ తెలిపారు. ఈ కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేఆర్‌ఎం కాలనీ, క్రాంతినగర్, నక్కవానిపాలెం, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

విద్యుత్ స్తంభాల మార్పు

ఆరిలోవ: ఆరిలోవలోని 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ స్తంభాలు మార్చుతున్న కారణంగా పలు ప్రాంతాలకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈపీడీసీఎల్ డీఈ మూర్తి తెలిపారు. ఈ కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు హెల్త్ సిటీ, పైనాపిల్ కాలనీ, శ్రీకృష్ణాపురం, చినగదిలి, టీఐసీ పాయింట్ తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదని తెలిపారు.

ప్రథమ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవలు



ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

వెంకోజిపాలెం: వెంకోజిపాలెంలోని ప్రథమ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య సేవలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా మెరుగైన ఉచిత వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ వైద్య సేవలను పేదలంతా సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. నగర శివారు ప్రాంతవాసులందరికీ ఆసుపత్రికి చేరుకోవడం సులభమేనని, పైగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున మేలుజరుగుతుందని చెప్పారు. తెల్ల రేషన్‌కార్డు, పసుపు కార్డు ఉన్నవారంతా ఈ సేవలను వినియోగించు కోవచ్చని సూచించారు. ఎండీ డాక్టర్ విశ్వేశ్వరరావు,ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌లో తనిఖీలు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీలోని ఓ సూపర్ మార్కెట్‌లో నాణ్యతలేని, కల్తీ సరుకులు అమ్ముతున్నారని అందిన ఫిర్యాదుల మేరకు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ శుక్రవారం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ జాతీయ చైర్మన్ ఆర్.సాయిరమేష్ మాట్లాడుతూ ఎక్స్‌పెయిరీ అయిన సరుకులు, కల్తీనూనెలు, ఎంఆర్‌పీలేకుండా సరుకులు విక్రయిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. డివిజనల్ వైస్ చైర్మన్ వ్యాస్ గౌడ్ మాట్లాడుతూ మినరల్‌వాటర్ క్యాన్‌లో వ్యర్థాలు ఉన్నట్లు వాటర్ శాంపిలింగ్ టెస్ట్‌లో వెల్లడైందన్నారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకుండా అనేక అనధికార తినుబండారాలను విక్రయిస్తున్నట్లుగా గుర్తించామని తెలియజేశారు. తాము గుర్తించిన అంశాలను తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో సభ్యులు వై.నాయుడు, ఉదయగౌరి, రవిశంకర్, కుమార్, శంకర్ పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలతోనే ఆర్టీసీ ఆదాయ వృద్ధి

ఆర్ఎం సుధేష్‌కుమార్



కార్మికులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్ఎం

విశాఖపట్నం: ప్రయాణికులకు అందించే నాణ్యమైన సేవల వల్లే ఆర్టీసీ ఆదాయం పెరుగుతుందని రీజనల్ మేనేజర్ జి.సుధేష్‌కుమార్ అన్నారు. మద్దిలపాలెం డిపోలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రయాణికులకు ఆర్టీసీ మీద నమ్మకం, సంస్థ కార్మికుల మీద గౌరవం కలగాలని, ఇందుకు ప్రతి కార్మికుడు చిత్తశుద్ధితో సేవలందించడంతోపాటు గౌరవంగా మెలగాలని సూచించారు. ప్రత్యామ్నాయ రవాణా సాధనాలు ఎన్నో ఉన్నా ఇప్పటికీ అధిక శాతం మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులనే ఆదరిస్తున్నారంటే అది సంస్థ పట్ల ఉన్న గౌరవమని గుర్తించాలని సూచించారు. నగర పరిథిలోని అన్ని రూట్లలోను కనీస చార్జీని ఐదు రూపాయలకు తగ్గించినందున దీనిపై ఉద్యోగులు, కార్మికులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. బస్టాపుల్లో ఉండే కంట్రోలర్స్, పరిరక్షణ సిబ్బంది ఈ విషయాన్ని బస్టాపుల్లోనికి వచ్చిన ప్రయాణికులకు వివరించాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణికులను ఆకట్టుకుంటే ఆక్యుపెన్సీ రేషియో పెరిగి తద్వారా ఆదాయం పెరుగుతుందని, అప్పుడు సంస్థ పరిస్థితి ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్‌ట్రాఫిక్ మేనేజర్ (అర్బన్) సుధాబిందు, ఇతర అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.


కనకమహాలక్ష్మి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


హోమంలో పాల్గొన్న ఈవో జ్యోతిమాధవి

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలో శ్రావణ మాస రెండవ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. పూజ అనంతరం వన్‌టౌన్‌లోని కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, దుర్గాలమ్మ ఆలయం తదితర ఆలయాలకు వెళ్లి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. దీంతో పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పూర్ణామార్కెట్ వద్ద ఉన్న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా లక్ష్మీపూజ చేశారు. అధిక సంఖ్యలో మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోర్టు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో...

పోర్టు వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు జరిపించుకున్నారు.


కన్యకాపరమేశ్వరిని దర్శించుకునేందుకు బారులుతీరిన భక్తులు

మహాలక్ష్మి ఆలయంలో..

లక్ష్మీటాకీస్ జంక్షన్ వద్ద ఉన్న మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కుంకుమ పూజలు జరిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

అల్లిపురంలో..

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న డీబీకే కాలనీ శ్రీవరసిద్ధి భవానీ శంకర ఆలయంలో కొలువుతీరిన అమ్మవారికి శుక్రవారం లక్ష కుంకుమార్చనలు చేశారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. నీలమ్మ వేప చెట్టు అమ్మవారు, రైల్వే రిజర్వేషన్ సమీపాన ఉన్న కనకదుర్గ అమ్మవారు, కాన్వెంట్ వద్దనున్న ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఆక్రమణలపై కమిషనర్ కన్నెర్ర

అల్లిపురం మార్కెట్, నేరెళ్ల కోనేరులో పర్యటన

అల్లిపురం: జీవీఎంసీ 30వ వార్డుకు చెందిన అల్లిపురం నేరెళ్ల కోనేరు, చలువతోట తదితర ప్రాంతాల్లోని ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ఈ వార్డుకు చెందిన వివిధ ప్రాంతాల్లో వివిధ విభాగాధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా అల్లిపురం రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఉండడాన్ని గమనించారు. అలాగే నేరెళ్లకోనేరులో ఆక్రమణలను పరిశీలించారు. వీటిని వెంటనే తొలగించాలని ఏసీపీని ఆదేశించారు. తొలుత ప్రజారోగ్యశాఖ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జోనల్ కమిషనర్ చక్రధరరావు, ఏసీపీ అమ్మాజీరావు, 30వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.


అల్లిపురం మార్కెట్‌ను పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఇష్టానుసారంగా పాఠశాల ఎదుట వాహనాల పార్కింగ్



విశాఖపట్నం, ఆగస్టు 4: జీవీఎంసీ 15వ వార్డు నెహ్రూ బజారు ఎదుట ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గేటు ముందు వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తుండడంతో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలోకి వెళ్లడానికి వీలులేకుండా వాహనాలను గేటుకు అడ్డంగా నిలిపివేస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. పాఠశాల విడిచిపెట్టిన సమయంలో విద్యార్థులు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. పాఠశాల ఎదుట అడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయవద్దని వాహనదారులకు పలుమార్లు చెప్పినా వారి తీరు మారకపోగా వాగ్వాదానికి దిగుతున్నారని సిబ్బంది వాపోతున్నారు. పాఠశాల ఎదుట పార్కింగ్ చేస్తున్న వాహనాలను తొలగించేలా చర్యలు చేపట్టి, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసులను కోరుతున్నారు.


సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డులో తన హయాంలో 4 కోట్ల 40లక్షల 68 వేల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్టు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఈ వార్డు జెండాచెట్టు వీధిలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సామాజిక భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో మున్ముందు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. జోనల్ కమిషనర్ చక్రధరరావు, టీడీపీ నేతలు బర్రి కోదండం, సీహెచ్‌ఎస్ సత్యానారాయణ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

నేడు దోమలపై దండయాత్ర ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 4: దోమలపై దండయాత్ర పేరిట శనివారం ఉదయం పది గంటలకు రైల్వేన్యూకాలనీలోని కమలా నెహ్రూ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించనున్నట్టు జీవీఎంసీ 31వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్టీఆర్ పట్నాయక్ తెలిపారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభిస్తారని చెప్పారు. దోమలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఇంటి ముందు, పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకూడదని, డంపర్‌బిన్‌లలో వేస్తే ఎటువంటి వ్యాధులు దరి చేరవన్నారు. దోమల వలన వివిధ వ్యాధులు సంభవిస్తుండడంతో అందరూ ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. అందుకోసం దోమలపై దండయాత్ర ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు.

వైభవంగా దేవమాత తేరు ఊరేగింపు



జ్ఞానాపురం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి భక్తులు రావులపల్లి, వడిచెర్ల వీధుల్లో తేరు ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిగీతాలు ఆలపించారు. తొలుత చర్చిలో జపమాల చేశారు. అనంతరం ఈ ఊరేగింపు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం ప్రతినిధులు

'తూర్పుకాపులకు ధ్రువపత్రాలు మంజూరు చేయాలి'

మహారాణిపేట: తూర్పుకాపులకు ధ్రువపత్రాల మంజూరులో తహసీల్దార్లు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్‌ను సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో సంఘం ప్రధాన కార్యదర్శి కొరుకొండ సాంబశివరావు, కె.రామనాయుడు, ఎన్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- అమ్మవార్లకు పుష్పాలతో అలంకరణలు
- ఇళ్లలో కొలువుదీరిన శ్రావణలక్ష్మి

శ్రావణ మాసం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పలు ఆలయాలకు భక్తులు క్యూ కట్టారు. ఆలయాలను సుందరంగా తీర్చిదిద్ది అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


లలితాపీఠం ఎదుట క్యూ కట్టిన భక్తులు


సంఘం ఆఫీసు సమీపంలోని ఓ ఇంట్లో అమ్మవారు


వివిధ జాతుల పుష్పాలతో అలంకృతమైన వరలక్ష్మి అమ్మవారు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

అక్కయ్యపాలెం : స్థానికంగా గల వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితానగర్‌లోని లలితాపీఠంలో వేంచేసిన లలితాదేవికి ఉదయం నుంచి కుంకుమ పూజలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి లలితాదేవిని దర్శించుకొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పీఠం నిర్వాహక కార్యదర్శి డాక్టర్ వెంపరాల నరసింహమూర్తి, విస్తరణాధికారి మన్నవ కృష్ణశర్మ ఏర్పాట్లు చేశారు. అబీద్‌నగర్, శ్రీనివాసనగర్, రామచంద్రనగర్ తదితర ప్రాంతాల్లో గల ఆలయాల్లో కూడా పూజలు చేశారు. మహిళలు ఇళ్లల్లో వరలక్ష్మి వ్రతాలు చేశారు.

సీతమ్మధారలో..

సీతమ్మధార : స్థానిక షిరిడి మార్గ్‌లో గల షిరిడి సాయిబాబా ఆలయం, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజస్వామి దుర్గాదేవి, పార్వతిదేవి అమ్మవార్లకు పూలదండలతో, పట్టు వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. వేద మంత్రలతో అర్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఎదుట సమూహిక లక్ష్మి, లలిత సహస్రనామ పారాయణం చేశారు. వరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించి అమ్మవారికి తాంబులం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


సాయిబాబా ఆలయంలో పూజలందుకుంటున్న దుర్గాదేవి


సామూహిక లక్ష్మి, లలిత సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

సీతమ్మధార వరసిద్ధి వినాయక, మాతా భువనేశ్వరీ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగాధర్ స్వామి అమ్మవారిని వెండి, బంగారు అభరణాలతో సుందరంగా అలంకరించారు. మాత భవనేశ్వరీకి పూజలు నిర్వహించి ప్రత్యేకంగా కుంకుమార్చన చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, శ్రీ చక్రానికి కుంకుమ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి పూజలు చేశారు.

మిహర సంస్థ ఆధ్వర్యంలో సీతమ్మధార నార్త్ ఎక్‌టెన్సన్‌లో గల శ్రీకృష్ణ మందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం సంస్థ అధినేత ఎంఆర్‌ఎల్‌ఎన్ రావు పర్యవేక్షణలో పూజలు చేసి సాహితీ సప్తాహం నిర్వహించారు.

మురళీనగర్‌లో..

మురళీనగర్ : శ్రావణపౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం భక్తులు వరలక్ష్మీ వత్రపూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఇంట్లో శ్రావణలక్ష్మి కొలవుదీరింది. నగర పరిధి 38వ వార్డు పరిధిలోని మురళీనగర్, పట్టాభిరెడ్డి గార్డెన్స్ ప్రాంతాల్లోని ఆలయయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రామాలయంలో ఉన్న లలితాదేవి కి కుంకుమపూజలు, సహస్ర నామర్చనలు చేశారు. మురళీనగర్‌లోని భగవతి సత్యనారాయణ సీతారత్నం ఇంట్లో నెలకొల్పిన వరలక్ష్మీ మండపం విశేషంగా ఆకట్టుకుంది. బంతి, చామంతి, లిల్లీ, మల్లి, జాజి, సంపంగి తదితర 32రకాల పుష్పాలతో మండపాన్ని సుందరంగా అలంకరించారు. సమారు 20 ఏళ్లుగా ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పూజాది కార్యక్రమాలనంతరం వెయ్యి మంది ముత్తైదువులకు వాయినాలు ఇచ్చారు. అలాగే ఎన్జీజీవోస్ కాలనీ కప్పరాడ శ్రీవైభవవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయలయంలో కొలవుదీరిన పద్మావతి, గోదాదేవి అమ్మవార్లకు సంపెంగ పూలతో అర్చన, సహస్రకుంకుమార్చన, పంచామృతాభిషేకాలు నిర్వహించారు జీవీఎంసీ 38వ వార్డు పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లో వెలసిన గణపతియుక్తదాసాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు సీతారామాచారి ఆధ్వర్యంలో సాయంత్రం వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ కారక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఒమ్మి నారాయణరావు, అచ్యుతరామరాజు పాల్గొన్నారు.


రామాలయంలో కుంకుమపూజలు నిర్వహిస్తున్న భక్తులు


చీరలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు పోతలనాయుడు, లక్ష్మి దంపతులు

కంచరపాలెంలో..

కంచరపాలెం : స్థానిక తిక్కవానిపాలెంలోని కాశీఅన్నపూర్ణ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి అమ్మవారి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు దొంతకుర్తి సత్యగంగాధర దీక్షితులు నేతృత్వంలో అమ్మవారి వ్రతం జరిగింది. అమ్మవారికి విశిష్ట కుంకుమ పూజలు, అర్చనలు మహిళలు చేపట్టారు. కంచరపాలెం, తిక్కవానిపాలెం, కప్పరాడ, ధర్మానగర్ తదితర ప్రాంతాల్లో నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి విశిష్ట దీపాలంకరణ,హారతి అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విశ్వనాథశర్మ, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు. జీవిఎంసీ 41వార్డు పరిధి తుమ్మడిపాలెంలో వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు పోతలనాయుడు సుమారు 250 మంది మహిళలకు చీర, పసుపుకుంకుమలను అందజేశారు.

వెలమ కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

కృషి చేస్తా : జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని


జెడ్‌పీ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాంబాబు, వెలమ సంఘం ఇతర ప్రతినిధులు

సీతంపేట : ఆర్థికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా వెనుకబడిన వెలమలకు ఆదుకునేలా ప్రత్యేకంగా వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయలని కోరుతూ శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీని కలిసి ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సం ఘం అద్యక్షుడు నరవ రాంబాబు అధ్యక్షతన సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో లాలం భాస్కర్‌రావు, కృష్ణమోహన్, గొర్ల చందు, నరవ విజయ్‌కుమార్, నాయుడు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

భర్తపై వేడి నీరుతో భార్య దాడి

సీతంపేట: తనపై వేడి నీరు వేసి తన భార్య దాడి చేసిందని ఓ వ్యక్తి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పీఅండ్‌టీ కాలనీలో నివాసం ఉంటున్న ఎన్.జగదీష్, పద్మలు దంపతులు. వీరు ఆరు నెలల క్రితం బతుకుదేరువు నిమిత్తం హైదరబాద్ నుంచి నగరానికి వచ్చారు. జగదీష్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ దంపతులిద్దరు మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథంలో గురువారం రాత్రి తనపై వేడి నీళ్ల పోసి తన భార్య దాడి చేసిందంటూ జగదీశ్ ఫిర్యాదు చేశాడు. కేసును ఎస్‌ఐ అడపా సత్యారావు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

విశాఖపట్నం: పీ అండ్ టీ కాలనీ 11 కేవీ ఫీడర్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తు న్నట్టు ఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. తహ సీల్దార్ కార్యాలయం, పీ అండ్ టీ కాలనీ, గాంధీనగర్, ఫోస్టాఫీస్, టీపీటీ కాలనీ పార్టు ప్రాంతా ల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నారు.

ఎన్ఈ లే అవుట్ 11 కేవీ ఫీడర్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ ఎన్ఈ లే అవుట్, సీతమ్మధార్ట, ఎన్‌ఆర్ఐ ఆస్పత్రి, రాధాకృష్ణానగర్, మారుతీనగర్ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. వినియోగదారులు సహకరించాలని జోన్-1 డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి. వేంకటేశ్వర్లు కోరారు.

మాధవధారలో..

మాధవధార : మాధవధార విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి మురళీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు గల కొత్త 33 కేవీ విద్యుత్ కొత్త లైన్ ఏర్పాటు నిమిత్తం శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం ఆరు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఈపీడీసీఎల్ జోన్-2 డీఈ పి.సీతారాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మాధవస్వామి దేవాలయం రోడ్డు, మాన్యం, 48ఎ బస్టాప్ ఏరియా, అబ్బాస్ రెసిడెన్సీ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ



సబ్బవరం మండలం దేవీపురం ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



పెందుర్తిలోని కామేశ్వరిపీఠంలో పూజలు చేస్తున్న అయ్యన్నపంతులు

పెందుర్తి : మండల వ్యాప్తంగా మహిళలు శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా చేసుకున్నారు. చిన ముషిడివాడ సప్తగిరినగర్‌లోని అలివేలు మంగాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా జరిగాయి. అమ్మవారికి క్షీరాభిషేకం చేయడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేసి అఖండ హారతులిచ్చారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు లలితాదేవి, విష్ణుసహస్రనామాలు పఠించారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.

కామేశ్వరీపీఠంలో..

పెందుర్తిలోని సాధుమఠం సమీపంలో ఉన్న మహాకామేశ్వరీ పీఠంలో పీఠాధిపతి యుద్ధనపూడి అయ్యన్నపంతులు స్వీయ పర్యవేక్షణలో శుక్రవారం సామూహిక శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈసందర్భంగా గుమ్మిడికాయను పసుపు-కుంకుమలతో అలంకరించి సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీని స్వాగతించారు. పీఠం ఆస్థాన పండితులు రాయుడు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అలివేలుమంగాదేవి

సబ్బవరంలో...

సబ్బవరం : సబ్బవరంలోని వివిధ ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. సీతారామ ఆలయం, శివాలయం, దుర్గాలమ్మ అమ్మవారి ఆలయాల్లో మహిళలు శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. దేవీపురంలోని శీచక్రాఆలయంలో మేరుమాతా ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించారు.

వేపగుంటలో..

వేపగుంట : శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో సందడి నెలకొంది. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని నాయుడుతోట సంతోషిమాత ఆలయంలో కుంకుమ పూజలు, ప్రత్యేక అర్చనలు చేశారు. అదేవిధంగా కృష్ణానగర్, దుర్గానగర్‌లో ఉన్న దుర్గాదేవి ఆలయాల్లో కూడా భక్తులు కుంకుమ పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఆయా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

నీటి సంరక్షణతోనే మానవాళి మనుగడ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సబ్బవరం,రూరల్ : నీటి సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ అన్నారు. ఈ మేరకు నీటి ప్రాధాన్యత, భవిష్యత్తు అవసరాలు, సంరక్షణ అంశంపై స్థానిక గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. నీటిని సంరక్షిస్తామని విద్యార్థులతో ప్రిన్సిపాల్ సురేష్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతదేశంలో నదులును కాపాడుకుంటూ నీటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్రత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పైడివాడఅగ్రహారంలో ఎల్ఈడీ బల్బుల పంపిణీ



బల్బులు పంపిణీ చేస్తున్న దృశ్యం

సబ్బవరం,రూరల్ : మండలంలోని పైడివాడఅగ్రహారం గ్రామంలో శుక్రవారం ఎల్ఈడీ బల్బుల పంపిణీ జరిగింది. అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహాకారం సంస్థ సమకూర్చిన ఎల్ఈడీ బల్బులను ఎంపీటీసీ సభ్యురాలు అక్కిరెడ్డి.రామలక్ష్మీ, మాజీ సర్పంచ్ బొబ్బరి కన్నారావు వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఎల్ఈడీ బల్బులు వినియోగించాలని, వాటి ద్వారా విద్యుత్ ఆదా అవుతుందని, బిల్లు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత అక్కిరెడ్డి దుర్గినాయుడు, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన



చెత్తను తరలిస్తున్న సిబ్బంది

లంకెలపాలెం : ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా తమ సిబ్బందికి అందజేయాలని వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ. రామారావు సూచించారు. జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం, శ్రీరంగనగర్ ప్రాంతాల్లో తడి, పొడి చెత్త సేకరణపై శుక్రవారం ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈసందర్భగా ఆయన స్థానికులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏఎంహెచ్‌వో జయరామ్ ఆదేశాల మేరకు నిత్యం తడి, పొడి చెత్తలను సేకరించి డపింగ్‌యార్డ్ తరలిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ నుంచి నిత్యం 1000 కేజీలు తడి, చెత్తను సేకరిస్తున్నట్లు వెల్లడించారు. స్వచ్ఛవిశాఖ నగర అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు పైడిరాజు, నాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు ఆందోళన చేస్తాం

- ప్రహ్లాదపురం మహిళలు

వేపగుంట : పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కనిపించడం లేదంటూ ప్రహ్లాదపురం మహిళలు చేపట్టిన నిరసన మూడో రోజు శుక్రవారం కూడా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే బండారు విఫలమయ్యారని ఆరోపించారు. అందరికీ ఇళ్ల పథకానికి సంబంధించి తమ కాలనీలో ఒక్కరికి ఇల్లు మంజూరు కాలేదన్నారు. తమ సమస్యలు తెలుసుకునేందుకు ఒక్క నేత కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందని, న్యాయం చేసే వరకు ఆందోళన చేస్తామని చెప్పారు.


నేడు పరవాడలో మన గ్రామం - మన విశాఖ

పరవాడ: మండల కేంద్రం పరవాడలో శనివారం మన గ్రామం - మన విశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎల్.కామేశ్వరరావు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమంలో తొలుత గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహిస్తామని తెలిపారు. మండల అధికారులంతా కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

లా వర్సిటీ విద్యార్థులను సస్పెండ్ చేయాలి

- లేదంటే ఆందోళన చేస్తాం
- వైసీపీ నేత అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం : స్థానికులపై దౌర్జన్యానికి పాల్పడిన దామోదర సంజీవయ్య నేషనల్ లా వర్సిటీ విద్యార్థులను వర్సిటీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని పెందుర్తి నియోజకవర్గ వైసీసీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం మద్యం మత్తులో వాహనం నడుపుతూ వేరే వాహనాన్ని ఢీకొట్టిన వర్సిటీ విద్యార్థులు ఇదేమని అడిగితే స్థానికులపై దాడి చేశారు. న్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తప్పుదోవపడుతుంటే వర్సిటీ పాలకులు చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. వీసీ స్పందించి కారకులైన విద్యార్థులను వెంటనే సస్పెండ్ చేయాలని, లేదంటే స్థానికులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా వర్సిటీ విద్యార్థుల ప్రవర్తనపై స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, వర్సిటీ ప్రాంగణంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేయాలని అన్నారు. సబ్బవరాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామంటున్న రూలింగ్ పార్టీ నేతలు దుశ్చర్యకు పాల్పడిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణాలను వివరించాలని ఆ పార్టీ నేత కొటాన రాము అన్నారు. సమావేశంలో తుంపాల అప్పారావు, విరోధి అప్పలనాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో అదీప్‌రాజ్

రహదారులపై చికెన్ దుకాణ వ్యర్థాలతో అవస్థ

పరవాడ: మండలంలోని పలు ప్రధాన రహదారులు చికెన్ దుకాణాల వ్యర్థాలతో అధ్వానంగా మారాయి. చికెన్ దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను రహదారుల పక్కనే పడేసి వెళ్లిపోతున్నారు. వీధి కుక్కలు ఆ వ్యర్థాలను చిందరవందరగా తయారు చేస్తున్నాయి. ఈ వ్యర్థాల నుంచి వస్తున్న దుర్వాసనతలో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. పరవాడ నుంచి అనకాపల్లి వెళ్లే రహదారిలో ఈ సమస్య అధికంగా ఉంది. అలాగే దేశపాత్రునిపాలెం, వాడచీపురపల్లి, పరవాడ పైడిమాంబ ఆలయం సమీపంలో ఎక్కువగా కోళ్ల వ్యర్థాలు కనిపిస్తున్నాయి. వీటి కారణంగా ఆ ప్రాంతమంతా అధ్వానంగా మారుతుంది. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు స్పందించి ప్రధాన రహదారుల పక్కన ఇలా వ్యర్థాలు పడవేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పరవాడ-అనకాపల్లి రహదారిలో పడి ఉన్న వ్యర్థాలు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

చురుగ్గా రైల్వే ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం

- సింహాచలం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు వసతులు మెరుగు
- నాలుగు నెలల్లో అందుబాటులోకి..

గోపాలపట్నం: సింహాచలం రైల్వే స్టేషన్‌లో రూ.కోటితో చేపట్టనున్న అదనపు ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం పనులు పనులు ప్రారంభమయ్యాయి. సింహాచలం రైల్వే స్టేషన్‌లో దశాబ్దాల క్రితం నిర్మించిన ఫుట్ఓవర్ వంతెన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా లేకపోవడంతో చాలా కాలంగా ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. జిల్లాలోని ఎంతో ప్రాధాన్యం గల రైల్వే స్టేషన్లలో ఒకటైన సింహాచలం రైల్వే సేషన్‌లో దశాబ్దాల క్రితం ఫుట్ఓవర్ నిర్మాణం చేపట్టారు. రైల్వే స్టేషన్‌లోకి వెళ్లడానికి ఫుట్ఓవర్ వంతెనే ప్రధాన మార్గం కావడంతో సింహాచలం రైల్వే స్టేషన్‌కు వచ్చే వేలాది మంది ప్రయాణికులు వినియోగిస్తున్నారు. ఇదిలావుండగా స్టేషన్‌కు దిగువ ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల పాదచారులు కూడా గోపాలపట్నం చేరడానికి రైల్వే స్టేషన్‌లోని ఫుట్ఓవర్‌పైనే ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో స్టేషన్‌లోని ఫుట్ఓవర్ వంతెన ప్రయణికులతో రద్దీగా ఉండటంతో ప్రయాణికులు స్టేషన్ నుంచి బయటకు రావాలంటే సుమారు అరగంట సమయం పడుతుంది. ఈ క్రమంలో స్టేషన్‌లో అదనపు ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం చేపట్టాలని చాలా కాలంగా ప్రయాణికులు కోరుతున్నారు. ఈ క్రమంలో స్టేషన్‌లో రూ.కోటితో అదనపు ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం పనులు ప్రారంభించారు.


సింహాచలం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న వంతెన నిర్మాణం పనులు

స్టేషన్‌లో ప్రస్తుతం గల ఫుట్ఓవర్ వంతెనకు సమాంతరంగా రెండవ ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీనికి కనెక్టింగ్ ఏర్పాటు చేస్తూ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం మీదుగా స్టేషన్ బయటకు వీల్ చైర్ వెళ్లే విధంగా ఫుట్ఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం ఫుట్ఓవర్ వంతెనకు సంబంధించి దాదాపుగా 40 శాతం పనులు పూర్తయ్యాయి. ఫ్యాబ్రికేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరొక మూడు, నాలుగు నెలల్లో ఫుట్ఓవర్ వంతెన ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.


రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న రమేష్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం: స్థానిక యల్లపువానిపాలెం గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న రహదారి పనులకు వార్డు టీడీపీ నేతలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాడి వెంకటరమేష్ మాట్లాడుతూ వార్డులో ఇప్పటికే కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పెండింగ్ సమస్యలను దశలవారీగా పూర్తి చేయడానికి పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నగేష్, అర్బన్ జిల్లా కార్యదర్శి పెతకంశెట్టి శ్యామ్‌సుధాకర్, మరడ ప్రదీప్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అధికారిక విద్యుత్ కోతలు లేవు

జోన్-3 డీఈ పీఎస్ఎస్‌వీ రమామూర్తి

గోపాలటప్నం: ప్రభుత్వ ఆదేశాల మేరకు నిరంతర విద్యుత్ పథకం ద్వారా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని జోన్-3 డీఈ పీఎస్ఎస్‌వీ రామ్మూర్తి తెలిపారు. ఎటువంటి అధికారిక విద్యుత్ కోతలు జరపడం లేదని కేవలం సబ్‌స్టేషన్ నిర్వహణ, మరమ్మతులు, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు, ఈదురు గాలులు వీచే సమయంలో మాత్రమే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే సమయంలో వార్తాపత్రికలలో ముందస్తు ప్రకటనల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నట్టు తెలిపారు. గోపాలపట్నం సెక్షన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే జోన్-3 డీఈ 9490606924, ఏడీఈ గోపాలపట్నం 9440812503, ఏఈ ఆపరేషన్స్ గోపాలపట్నం 9440812531, ఏఈ రూరల్ సెక్షన్ గోపాలపట్నం 9440812532 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఘనంగా శ్రావణమాస పూజలు


కొత్తపాలెంలో కొలువైన విజయదుర్గాదేవి


అమ్మవారి ఆలయంలో సామూహిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

గోపాలపట్నం: శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొత్తపాలెం గ్రామంలోని విజయదుర్గాదేవి ఆలయం, నాగేంద్రకాలనీలోని సంతోషిమాత ఆలయంతో పాటు పలు అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక పూజాకార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


పాఠశాలలో విద్యార్థులకు సేవలు అందిస్తున్న జాతీయ సేవా పథక వలంటీర్లు

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు శ్లాఘనీయం

మల్కాపురం: ఎంఆర్ వాక్సినేషన్(మీజెల్స్, రుబెల్లా) టీకా కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళశాల జాతీయ సేవా పథకం వలంటీర్లు అందించిన సేవలు శ్లాఘనీయమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రొగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వలంటీర్ల అభినందన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత మూడు రోజులలో 45, 46, 47, 49 వార్డులలో గల 15 పాఠశాలలో 30 మంది జాతీయ సేవా పథక వాలంటీర్లు దాదాపుగా ఐదు వేల మంది బాలలకు టీకాలను వేయడంలో వైద్య సిబ్బందికి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తిని అన్ని సామాజిక అంశాలలో కార్యకర్తలు కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం సీనియర్ అధికారి వై.అనసూయ దేవి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎంఆర్ టీకా వలన మాతా, శిశు సంక్షేమం సాధ్యపడుతుందని తెలిపారు. సమావేశంలో యూనిట్ 3 ప్రొగ్రామ్ అధికారి డి.నాగమణి, యూనిసెఫ్ పీర్ లీడర్లు, జాతీయ పథకం వలంటీర్లు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో మెట్లమార్గం శిథిలం

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు పరిధి లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ ప్రాంతంలో మెట్లమార్గం శిథిలమైంది. దీంతో స్థానికుల రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులుపడుతున్నారు. ఈ ప్రాంతవాసులు రాకపోకలు సాగించేందుకు ఇదే మార్గం, మెట్ల నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడవటంతో అవి విరిగిపోయి శిథిలమయ్యాయి. పలువురు ప్రమాదాల బారిన పడి గాయాలపాలవుతున్నారు. ఇదే విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.


శిథిలమైన మెట్ల మార్గం

రైవాడ పైపులైన్ లీకేజీ

తాటిచెట్లపాలెం : తాటిచెట్లపాలెం సంతోషిమాత కాలనీలో రైవాడ నీటి సరఫరా లైన్‌కు సంబంధించిన పైపులైను లీకు కావడంతో కాలువలోని తాగునీరు వృథాగా పోతున్నది. కాలువకు వున్న ఈ పైపులైను కొద్ది రోజులుగా రంధ్రాలు ఏర్పడడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సహాయకుని సౌకర్యం

విశాఖపట్నం : విశాఖ రైల్వే స్టేషన్‌లో వీల్ చైర్ సహాయకుని సౌకర్యం కల్పించారు. వృద్ధులు, అనారోగ్యానికి గురైనవారు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రస్తుతం అందుబాటులో వున్న వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో వుందని పేర్కొన్నారు. సొంత సహాయకులతో వచ్చినవారు రూమ్ నంబరు పదిలోని లాబీ కార్యాలయంలోని వీల్‌చైర్‌ను ఉచితంగా వినియోగించవచ్చు. లాబీ సిబ్బంది వద్ద గుర్తింపు వివరాలు అందించి వీల్‌చైర్‌ను వినియోగించి తిరిగి అక్కడే అప్పగించాల్సి వుంటుంది. వీల్‌చైర్ వినియోగించేందుకు సొంత వ్యక్తులు లేనిపక్షంలో లాబీ కార్యాలయంలోని సిబ్బంది ఒక సహాయకుని (పోర్టర్) ఏర్పాటు చేస్తారు. అతని సేవలను వినియోగించుకున్న ప్రయాణికుడు అధికారంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుందని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనరావు తెలిపారు.


వినతిపత్రం అందజేస్తున్న రాంబాబు

వెలమ కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

విశాఖపట్నం : ఆర్థికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా వెనుకబడిన వెలమలకు ఆదుకునేలా ప్రత్యేకంగా వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేయలని కోరుతూ శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీని కలిసి ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు నరవ రాంబాబు అధ్యక్షతన సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ విషయంలో తన వంతు కృషి చేస్తానని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో లాలం భాస్కర్‌రావు, కృష్ణమోహన్, గొర్ల చందు, నరవ విజయ్‌కుమార్, నాయుడు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి పూజలు

కిటకిటలాడిన ఆలయాలు

స్వర్ణాభరణాలతో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ

కూర్మన్నపాలెం: వరలక్ష్మీ వ్రతం, శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పారిశ్రామిక ప్రాంతంలో వివిధ అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 53వార్డు కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, గ్రీన్ సిటీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయాలలో మహాలక్ష్మి అమ్మవార్ల వద్ద విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రీధర్‌స్వామి, వాసు స్వామి శిష్యబృందం ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. బంగారు, వెండి ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. మహిళలు లక్ష చామంతులు, అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మజ, రాజ్యలక్ష్మి, వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్లు బండి సురేష్‌కుమార్, వీవీ కృష్ణారావు, రమేష్, శ్రీను, ఎస్.వి.వి.ఎస్ కమిటీ ప్రతినిధులు శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, వెంకటరావు, సునీల్, గణేష్, నానాజీ పాల్గొన్నారు.


లక్ష చామంతుల పూజలో పాల్గొన్న మహిళలు


గ్రీన్ సిటీ మహాలక్ష్మి అమ్మవారు

కూర్మన్నపాలెంలోని కుంచమాంబ ఆలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజలలో మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వర రావు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

చట్టివానిపాలెంలో..

ఆటోనగర్: చట్టివానిపాలెంలోని బాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త మేడిశెట్టి వేంకటరమణ, ప్రధానార్చకులు భాస్కరశర్మల పర్యవేక్షణలో పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని బంగారు, వెండి ఆభరణాలు, పూలమాలలు, పట్టు వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. ఆటోనగర్ దుర్గా మల్లికార్జునస్వామి ఆలయంలో ఇప్పిలి పూర్ణానందపట్టుజోషి, ఆరవెల్లి కృష్ణశర్మల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. డ్రైవర్స్ కాలనీ దుర్గాదేవి ఆలయంలో ప్రధానార్చకులు సోమేశ్వరశర్మ అమ్మవారికి విశేష పూజలు, అలంకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేవీఎస్. శంకరరావు, గాదిరాజు కృష్ణంరాజు, మూర్తి, సన్యాసిరావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

బర్మాకాలనీలో..

పెదగంట్యాడ: బర్మాకాలనీలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు బారులు తీరారు.


విశేష అలంకరణలో అమ్మవారు



ప్రసన్నగిరిపై..

అక్కిరెడ్డిపాలెం: ప్రసన్నగిరిపై వెంకటేశ్వర వినాయక దేవస్థానంలో ప్రధానార్చకులు కె.వెంకట జగన్నాథాచార్యుల ఆధ్వర్యంలో మహలక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గణపతి రాజు రాజేష్, మేనేజర్ కె.పద్మావతి, ధర్మకర్తలు పాల్గొన్నారు. వేంకటేశ్వరకాలనీలోని లలితాంబిక ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

జీవో 279 రద్దు చేయాలి

పారిశుధ్య కార్మికుల డిమాండ్

గాజువాక టౌన్: పారిశుధ్య కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న జీవో 279ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జోనల్ కార్యాలయం ఎదుట నోటికి నల్ల రిబ్బన్ దరించి పలువురు పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు జి.సుబ్బారావు మాట్లాడుతూ జీవో రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికుల పొట్టకొట్టే విధంగా జీవో విడుదల చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే జీవో రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆనంద్, కె.వి.రమణ, గోలగాని అప్పారావు, అప్పయ్యమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జంధ్యాల రచనలు భేష్


జంధ్యాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: జంధ్యాల పాపయ్యశాస్త్రి 107వ జయంతి సభ రుషి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బర్మాకాలనీలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సాహిత్య సుధ వ్యవస్థాపకుడు అద్దంకి రాఘవాచార్యులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంధ్యాల రచించిన అంజలి, సౌంద్యశ్రీ, కవితా కుమారి రచనలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో సంస్థ అద్యక్షుడు చిక్కా సత్యనారాయణ, శ్రీనివాసు, శివలింగ, సునీత, అప్పారావు తదతరులు పాల్గొన్నారు.

'301 జీవోలోని షరతులు రద్దు చేయాలి'

గాజువాక టౌన్: రాష్ట్ర ప్రభుత్వం 301 జీవో ప్రకారం గాజువాక ప్రజలకిచ్చిన పట్టాలలో షరతులు రద్దు చేయాలని, కన్వీనియన్స్ డీడ్ ఇవ్వాలని కొరుతూ గాజువాక ఇనాం భూబాధితుల సంక్షేమ సంఘం సభ్యులు శుక్రవారం గాజువాక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఐదేళ్ల వరకు బదిలీ చేసుకునే హక్కు కల్పించకపోవడం, అవసరమైతే ఇళ్లు వెనక్కి తీసుకునే విధంగా షరతులు విధించి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. గతంలో ప్రభుత్వానికి డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటకీ మళ్లీ కొత్తగా షరతులతో కూడిన పట్టాలు తీసుకోవడం వల్ల ప్రజలకెంతమాత్రం ఉపయోగం లేదని వారు పేర్కొన్నారు. తహసీల్దార్‌ను కలిసినవారిలో ఎం.రాంబాబు, టి.శ్రీరామ్మూర్తి జి.సుబ్బారావు, కె.కిరీటం, లక్ష్మణస్వామి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

అక్కిరెడ్డిపాలెం: తుంగ్లాంలో ఇటీవల మృతిచెందిన జామి కృష్ణవేణి కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా నగదును శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి అందచేశారు. తుంగ్లాంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణవేణి భర్త గురునాథరావుకి బీమా నగదును అందచేశారు. మిగిలిన బీమా మొత్తాన్ని త్వరలోనే అందచేయనున్నామని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, సలాది అచ్చిబాబు, పెట్లి అర్జున, విరోతి వరహాలు, బి.నిర్మలకుమారి పాల్గొన్నారు.


బీమా సొమ్మును అందచేస్తున్న కాకి గోవిందరెడ్డి